సమావేశము – VIII
వాల్యూము – 2
నెం. 1

వెల : రూ. 33-00
03 నవంబరు, 2017
శుక్రవారం,
(శక సం. 1939,
కార్తీక – 14)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 15
   1. ప్రత్యేక ప్రస్తావనలు
   2. పిటిషన్స్

III. లఘు చర్చ : ... 18
   “రుణ మాఫీ, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్ధతు ధర (ఎం.ఎస్.పి.),
   రైతుల ఇతర సమస్యలు మరియు వారి సంక్షేమం కోసం
   ప్రభుత్వం తీసుకున్న చర్యలు”

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డిప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము – ఆరవ రోజు)

## శుక్రవారం, నవంబరు 03, 2017

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**మిస్టర్ ఛైర్మన్:–** సభకు నమస్కారం.

**SRI. MOHAMMED ALI SHABBIR (ASSEMBLY CONSTITUENCY):**

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): ایوان اور کونسل کی جانب سے مبارک باد چیر مین صاحب' آج آپ صدر جمہوریہ کی طرح جو شیروانی پہن کر آئے ہیں شہزادے سلیم کی طرح لگ رہے ہیں۔اس کے لئے ہم تمام ہاوز کی جانب سے آپ کو مبارک باد دیتے ہیں،اور اس کے ساتھ ساتھ یہ بھی چاہتے ہیں کی آپ کو نظر نہ لگے۔

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): ہمارے شبیر بھائی ابھی جو بات کہے میں اس کا welcome کرتا ہوں۔یہ عزت مآب سی ایم صاحب کی مہربانی ہے جو تلنگانہ حاصل کئے ہیں اور آج یہ تلنگانہ کی تہذیب پورے کونسل میں نظر آرہی ہے۔ہمارے یہ پہلے سی ایم ہیں جو رمضان میں باضابطہ شیروانی اور ٹوپی پہن کر حیدرآباد کی تہذیب کو زندہ کر رہے ہیں،اس لئے آج آپ نے جو شیروانی پہنی ہے،ہم اس کا welcome کرتے ہیں۔

جناب چیر مین (Janab Chairman): Thank you all. شہر حیدرآباد میں گنگا جمنی تہذیب کو maintain کرنا ضروری ہے۔ سب ہی بھائیوں سے ہندو،مسلم، سکھ، عیسائی ہم کو مل کر چانا ہے سنہرا تلنگانہ کے لئے۔ Thank you

## I. ప్రశ్నోత్తరాలు

**మిస్టర్ ఛైర్మన్:–** ఇప్పుడు క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెం. 2419.

### గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఉద్యోగాల మంజూరు

ప్రశ్న నెం.2419(51)

శ్రీ సభావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన షెడ్యూల్డు తెగల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయాలు తెలియజేస్తారా:

(అ) 2016–17 సంవత్సరానికి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల కోసం అదనంగా 1,191 ఉపాధ్యాయ పదవులను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) సాధారణ ప్రాంతాలలో ఉన్నట్టి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పార్ట్–టైం ఉపాధ్యాయులు/ విద్యాబోధకులను భర్తీచేయాలని ప్రతిపాదించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయితే, ఎప్పటిలోగా వారిని భర్తీ చేయడమవుతుంది?

షెడ్యూల్డు తెగల అభివృద్ధి శాఖ మంత్రి తరఫున ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ ఈటల రాజేందర్):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ&ఈ) ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

**శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్):–** అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ, "లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు, ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నా"యన్నారు. ఇది పెద్ద సమస్య సార్. అధికారులు మంత్రులకు ఏమి రాసిస్తారో, దాన్నే మంత్రులు చదువుతున్నారు. ఇది కరెక్టు కాదు. మొత్తం 302 ఆశ్రమ పాఠశాలలుండగా, వారిలో 153 బాలుర ఆశ్రమ పాఠశాలలు, 149 బాలికల ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. బాలుర ఆశ్రమ పాఠశాలల్లో 39,891 మంది విద్యార్థులు చదువుతుండగా, బాలికల ఆశ్రమ పాఠశాలల్లో 44,849 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఇది మొత్తం 84,740 మంది విద్యార్థులకు చెందిన సమస్య. టీచర్లు లేక విద్యార్థులు

సతమతమవుతున్నారు. "లేదండీ, అవునండీ, కాదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు" అంటేనే ఎలా?

అధ్యక్షా, ఎస్టీ హాస్టళ్ళలో 84,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 11,313 మంది విద్యార్థులు 2013-14 సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాస్తే, 8,553 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత 75.60 శాతంగా ఉంది. 2014-15 సంవత్సరంలో 12,044 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే, 7,749 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత 64.34 శాతంగా ఉంది. 2015-16 సంవత్సరంలో 13,211 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే, 10,832 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత 82 శాతంగా ఉంది. జీ.ఓ.ఎం.ఎస్.నెం.233, ఫైనాన్స్ (ఎస్.ఎం.పి.సి.-1) డిపార్ట్‌మెంట్, తేది.13.08.2013 ప్రకారం 2,825 టీచర్ పోస్టులను మంజూరు చేయడం జరిగింది. దానిలో 1,506 పోస్టులు తెలంగాణకు కేటాయించబడ్డాయి. కానీ, ఇప్పటి వరకు వాటిని భర్తీ చేయలేదు. ఇప్పటికి ఇంకా 1,092 టీచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేయవలసి ఉంది. గిరిజన విద్యార్థులకు అసలు టీచర్లే లేక సరిగ్గా చదవలేకపోతున్నారు. 1191 పోస్టులకు 1092 పోస్టులను కలిపితే మొత్తం 2283 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభించి 5 నెలలు గడిచిపోయాయి. టీచర్లు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. 1092 టీచర్ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? అదేవిధంగా 1191 పోస్టులకు మంజూరు ఇచ్చి, ఎప్పటిలోగా భర్తీ చేస్తారు. తాత్కాలిక ప్రతిపాదికన విద్యాబోధకులను నియమించవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ఇది ఎప్పటి వరకు చేస్తారో స్పష్టంగా చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):-** అధ్యక్షా, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయి. దానితోపాటు చాలా పాఠశాలల్లో విద్యార్థులున్నప్పటికీ, సబ్జెక్ట్ టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. టీచర్ల డెప్యుటేషన్లు వారి అవసరాల మేరకు తాత్కాలికంగా జరుగుతున్నాయి తప్ప, పాఠశాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డెప్యుటేషన్లు ఇవ్వడం లేదని తెలుపుతూ, పలు సందర్భాల్లో కమీషనర్‌గారికి, సెక్రటరీగారికి నా లెటర్‌హెడ్ మీద రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. టీచర్ల పోస్టులు మంజూరు కాలేదనేది వాస్తవం కాదు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే పోస్టులను మంజూరు చేశారు. ఇప్పటివరకు వాటిని భర్తీ చేయలేదు. కాంట్రాక్టు లెక్చరర్స్, పార్ట్‌టైమ్ లెక్చరర్స్, అవర్లీ బేసిస్ వంటి రకరకాల పేర్లతో అక్కడ టీచర్లను నియమించడం జరిగింది. ఆవిధంగా కాకుండా "కాంట్రాక్టు టీచర్స్"గా ఒకే పేరుతో వారిని ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, వారందరికీ సరైనటువంటి వేతనాలు అందజేసి, ఆ పాఠశాలలను సక్రమంగా జరిగేట్లు చూడాలని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**డా. పల్లా రాజేశ్వర రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):-** అధ్యక్షా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో దాదాపుగా 745 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారిలో దాదాపు 95 శాతం కేవలం మహిళలే ఉన్నారు. సరైన నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా ఇంటర్వ్యూస్ కండక్ట్ చేసి, మెరిట్ ఆధారంగా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి వాళ్ళందరినీ కూడా కాంట్రాక్టు లెక్చరర్స్‌గా తీసుకోవడం జరిగింది. వారందరినీ ఖచ్చితంగా రిక్రూట్ చేస్తామని ఇంతకు ముందే హామీ ఇచ్చారు. ఇప్పుడు కొత్త కాలేజీలు పెట్టిన తరువాత కూడా కాంట్రాక్టు లెక్చరర్స్ పోస్టులను అలాగే ఉంచి, మిగిలిన పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్‌ను ఇవ్వడం జరిగింది. ఈ 745 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయుల ఖాళీల్లోకి కూడా కొత్తగా రిక్రూట్ చేయబడిన వాళ్ళు వస్తారేమోనన్న అభద్రతా భావంలో కాంట్రాక్టు లెక్చరర్స్ ఉన్నారు. కాబట్టి, ఎప్పటిలోగా వాళ్ళ సమస్యను పరిష్కరిస్తారని అడుగుతూ, ఆ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్ :-** గౌరవ సభ్యులు రాములు నాయక్ గారు, పూల రవీందర్ గారు, డా.పల్లా రాజేశ్వర రెడ్డి గారు ఇంతకు ముందు మాట్లాడుతూ, ఆ(గిరిజన) జాతి పట్ల, ఆ వర్గం పట్ల, ఆ పిల్లల పట్ల కన్‌సర్న్ చూపించినందుకు వాళ్ళకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాములునాయక్ గారికి ఆ స్కూళ్ళు బాగుపడాలి, ఆ పిల్లల భవిష్యత్తు బాగుపడాలి, ఆ పిల్లలకు సౌకర్యాలు మెరుగుపడాలనే తపన ఏదైతే ఉందో, ఆ తపనకు అనుగుణంగానే తెలంగాణ ప్రభుత్వం స్పందించిందని, వాటిని అమలు చేస్తుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నాకు తెలిసి, గతంలో ఉన్న సమైక్య రాష్ట్రంలో ఆ పిల్లలకి కనీస వసతులు లేకుండా ఎట్టి జీవితాలు, ఎట్టి చదువులున్నటువంటి పరిస్థితి ఉంది. ప్రభుత్వం 5,710 టీచర్ పోస్టులను మంజూరు చేసింది. దానిలో 4,618 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. మిగిలిన 1,092 పోస్టులను భర్తీ చేయాల్సివుండగా, వాటిలో 601 పోస్టులు డైరెక్ట్

రిక్రూట్‌మెంట్ జరపాలి, 491 పోస్టులను ఇంటర్నల్ ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. తప్పకుండా వాళ్ళని త్వరలోనే భర్తీ చేస్తామని హామీ ఇస్తూ, కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల పేరిట వాళ్ళందరినీ కూడా భర్తీ చేసి ఎక్కడా టీచర్ల కొరత లేకుండా చూస్తున్నాం. ఈ మధ్యకాలంలో, రెసిడెన్షియల్ పాఠశాలల సంస్కరణలు చేపడుతున్న సందర్భంలో ఇంకా 1,191 కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లను కూడా నియమించడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఏ ఆశ్రమ పాఠశాలలో కూడా తాత్కాలికంగా టీచర్ల కొరత లేదని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, విద్యార్థుల డైట్ ఛార్జెస్ విషయంలో, 7వ తరగతిలోపు చదువుతున్న గిరిజన విద్యార్థులకు రూ.750/-లకు డైట్ ఛార్జెస్, 7వ తరగతి పైన చదువుతున్న గిరిజన విద్యార్థులకు రూ.950/-లకు డైట్ ఛార్జెస్‌ను పెంచడం జరిగింది.

అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లోని ఆశ్రమ పాఠశాలల్లో పాములు కరచి చనిపోయిన సందర్భాలు, హైజీనిక్‌గా లేని సందర్భాలు, లాట్రిన్, బాత్‌రూమ్‌లు లేని సందర్భాలు, కిందనే పడుకున్న సందర్భాలు, కనీసం వాళ్ళకు ఇవ్వాల్సిన కనీస సౌకర్యాలు కూడా ఇవ్వకుండా, నిర్లక్ష్యానికి గురైన ఆశ్రమ పాఠశాలల్లో, ఈరోజున వాళ్ళందరికీ కూడా రూ.91.00 కోట్లు ఖర్చు పెట్టి, మంచాలు ఇస్తున్నాం, డ్యుయల్ డెస్క్‌లిస్తున్నాం, తు.చ.తప్పకుండా సంవత్సరానికి వాళ్ళకి నాలుగు డ్రెస్సులిస్తున్నాం, ఒక బెడ్‌షీట్ గానీ, ఒక జంపకానా కానీ లేదా కప్పుకునే చద్దర్ గానీ ఇస్తున్నాం. ఒక్క మాటలో చెప్పాలంటే, గతానికి, ఇప్పటికీ పోలికే లేదు.

అంతేకాదు, ఆశ్రమ పాఠశాలలు తెలుగు మీడియంలో ఉన్నాయి, ఇంగ్లీషు మీడియానికి డిమాండ్ బాగా వస్తోందని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. స్వతంత్రం వచ్చినప్పటి నుండి తెలంగాణ వచ్చే వరకు 34 రెసిడెన్షియల్ పాఠశాలలుంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 51 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదు. అంతేకాదు, ఆశ్రమ పాఠశాలల్లో 80 శాతం, 82 శాతం రిజల్ట్ వస్తోంది, మళ్ళీ ఆ పిల్లలకి ఇంటర్మీడియట్‌లో చదువుకోవడం కష్టమవుతుందని భావించి, తెలంగాణ వచ్చిన తరువాత, ఈ మూడు సంవత్సరాల కాలంలోనే 52 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళను ప్రారంభించడం జరిగింది. పాత పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళు 111 ఉంటే, దానికి అదనంగా 52 హాస్టళ్ళను ప్రారంభించడం ద్వారా, మొత్తంగా 163 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళు నడుస్తున్నాయి.

అధ్యక్షా, ఎంత గొప్ప విప్లవాత్మక మార్పులు వచ్చాయంటే, తెలంగాణ రాకముందు, గతంలో ఎస్‌జీటీ టీచర్లకి రూ.4500/-లు మాత్రమే, స్కూల్ అసిస్టెంట్లకు రూ.5500/- మాత్రమే ఇచ్చి వెట్టిచాకిరీ చేయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత, 2015 అక్టోబరు నుంచి ఎస్‌జీటీ టీచర్లకి రూ.4500/-ల నుంచి రూ.10,900/-లకు, స్కూల్ అసిస్టెంట్లకు రూ.5500/- నుంచి రూ.14,850/-లకు వాళ్ళ వేతనాలను పెంచాం. అదికూడా సరిపోవట్లేదు, గొప్పగా చదువు చెప్పాలని భావిస్తే, మళ్ళీ కూడా మొన్ననే వాళ్ళ వేతనాలను పెంచడం జరిగింది. ఎస్‌జీటీ టీచర్లకి రూ.10,900/-ల నుంచి రూ.16,350/-లకు, స్కూల్ అసిస్టెంట్లకు రూ.14,850/-ల నుంచి రూ.20,290/-లకు వేతనాలను పెంచాం. నాకు తెలిసి, దేశంలో ఒక కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లకి ఇంత పెద్ద మొత్తంలో జీతాలిచ్చిన రాష్ట్రం వేరేది లేదు. అది కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే. 82 శాతంగా ఉన్న పిల్లల ఉత్తీర్ణతను 100 శాతానికి పెంచాలి, మరింత నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో పెంచాము. కాబట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా, ఎవరినీ నిర్లక్ష్యం చేయడంలేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారు ఎప్పుడు సమాధానమిచ్చినా పూర్తిగా అంకెల వివరాలతో సమాధానమిచ్చేవారు. కానీ, ఈసారి వారు "లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు, ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయంటూ" సమాధానమిచ్చారు. ఏది ఏమైనా, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మీరు చెప్పినట్లుగా 4,000మంది టీచర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ 4,000 మంది టీచర్ల నియామకాలు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (టీచర్స్) ద్వారా చేశారా? లేదా ఔట్‌సోర్సింగ్ ద్వారా చేశారా? లేదా కాంట్రాక్టు బేసిస్‌లో చేశారా? ఏ పద్ధతిలో చేశారు? మిగిలిన 1,191 టీచర్స్ పోస్టులను ఏ పద్ధతిలో రిక్రూట్ చేయబోతున్నారు? ఎప్పటి వరకు చేయబోతున్నారు?

రెండవ అంశం, గిరిజన ఆశ్రమ పాఠశాలలే కాకుండా, గిరిజన ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకి కూడా టీచర్స్ పోవడం లేదు. మేము పట్టణానికి దగ్గరలో ఉంటే బాగుంటుంది, బస్సుల సౌలభ్యం సరిగ్గా ఉండదు కాబట్టి, మేము గిరిజన ప్రాంతాలకు పోలేము అని ఎక్కువ మంది టీచర్స్ అనుకుంటున్నారు. రాత్రిళ్ళు అక్కడ ఉండలేము కాబట్టి, తిరిగి టౌన్స్‌కు వచ్చేద్దాం

అనుకుంటున్నారు. అందువల్ల, వాళ్ళను రిక్రూట్ చేసుకునేటప్పుడే కనీసం ఇన్ని సంవత్సరాలు గిరిజన ప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాల్లో మీరు పనిచేయాలి అని డాక్టర్లకు కండిషన్స్ పెట్టినట్లుగా టీచర్లకు కూడా కండిషన్స్ పెడితేనే వాళ్ళు అక్కడే ఉండి పాఠాలు చెప్పగలుగుతారు. లేకపోతే, అందరూ డెప్యుటేషన్ పెట్టుకోవడం ద్వారా మారుమూల, గిరిజన ప్రాంతాల నుండి వెళ్ళిపోతున్నారు. కాబట్టి, దయచేసి ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు, "రిమోట్ ఏరియా ఇంటీరియర్ డెవలప్‌మెంట్" కార్యక్రమం పెట్టి, ప్రతీ తండాకు ఒక రోడ్డు వేయడం జరిగింది. తండాలకు రోడ్లు వేసిన ఘనత గత ప్రభుత్వాలదే. కేవలం రోడ్లు మాత్రమే కాదు, అక్కడ కనీస సౌకర్యాలు కల్పించింది కూడా అప్పుడున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. కాబట్టి, "గత", "గత" అని చెప్పకుండా, ఇప్పుడు ఈ 4,000 మంది టీచర్ల విషయంలో, తండాలో ఇప్పుడున్న గిరిజన విద్యార్థుల కొరకు ఎలా అభివృద్ధి చేస్తారో, దాని గురించి చెప్పండి.

**శ్రీ సబావత్ రాములు నాయక్ :–** అధ్యక్షా, "Commissioner, Tribal Welfare Department - Establishment - Request to sanction 1191 additional teacher posts in the Tribal Welfare Ashram High School for the year 2016-17" అని ఒక లెటర్ రాశారు. జీ.ఓ.ఎం.ఎస్.నెం.233, ఫైనాన్స్ (ఎస్.ఎం.పి.సి.–1) డిపార్ట్‌మెంట్, తేది.13.08.2013 లో మంజూరు చేసిన టీచర్ పోస్టులకు ఇవి అదనం. పాఠశాలలు ప్రారంభమై ఇప్పటికే 5 నెలలయ్యింది. ఇప్పటి వరకు పోస్టుల భర్తీ పూర్తి కాలేదు. ఈ పోస్టులను ఎప్పటివరకు భర్తీ చేస్తారు? గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, 82 శాతం, 83 శాతంగా వస్తున్న రిజల్ట్స్‌ను 100 శాతం రిజల్ట్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నదని చెప్పారు.

10.20 ఉ. అధ్యక్షా, అలాగే ఎస్‌జిటిలకు రూ.10,900/–లు ఉంటే దానిని రూ.16,350/–లకి పెంచడం జరిగింది. ఎస్ఏలకు రూ.14,850/–లు ఉంటే, దానిని రూ.22,290/–లు చేయడం జరిగింది. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎక్కడైతే ఏజెన్సీ మారుమూల ప్రాంతాలున్నాయో, అక్కడికి ఉపాధ్యాయులు ఎక్కువగా వెళ్లడం లేదు. ఉపాధ్యాయులకు మంచి స్థానం ఉండి, రోడ్డుకి దగ్గరగా ఉండి, తొందరగా ఇంటికి చేరే ప్రాంతాలెక్కడ ఉంటాయో, అక్కడనే పని చేయడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. మారుమూల ప్రాంతాలకి వెళ్లరు.

ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేస్తూ, పాఠశాలలకి రెగ్యులర్‌గా వెళ్లనటువంటి ఉపాధ్యాయుల మీద తీసుకుంటున్న చర్యలేమిటో తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ పూల రవీందర్:–** అధ్యక్షా, గిరిజన ఆశ్రమ పాఠశాలలు దాదాపు 90శాతం గిరిజన ప్రాంతాల్లోనే ఉన్నాయి. మైదాన ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలు కేవలం 10శాతం ఉంటాయి. అందులో పని చేసే ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్ కూడా ప్రత్యేకంగా జరుగుతుంది. వారి ట్రాన్స్‌ఫర్స్ కూడా ఆయా గిరిజన ప్రాంతాల పాఠశాలల్లోనే జరుగుతుంది. అలాగే ప్రమోషన్లు ఇచ్చినా కూడా ఆయా పాఠశాలల్లోనే ఇస్తారు. ఆయా పాఠశాలల్లో పని చేసే వారు, అక్కడనే ఉండి పని చేస్తారు. వారు పట్టణాల్లోకి వచ్చి పోయే పరిస్థితులు ఉండవు. ఆ విషయాన్ని దయచేసి గౌరవ ఎల్ఓపి గారు దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

రాష్ట్రాలు విడిపోయినప్పుడు పాత ఖమ్మం జిల్లాకి సంబంధించిన ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లాయి. ఆ ఏడు మండలాల్లో పని చేసే ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడ్డారు. వారి కొరకు సూపర్ న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేసి వారిని అందులో అడ్జస్ట్ చేయాలి. ఆవిధంగా కాకుండా రిటైర్‌మెంట్ అవుతుంటే, సంవత్సరానికి ఒకటి, రెండు పోస్టులు మాత్రమే భర్తీ చేయడం జరుగుతుంది. దాంతో కూడా ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్ కొరకు కొంత ఇబ్బందిగా ఉంది. వాటిని దృష్టిలో పెట్టుకొని ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని మేము అడుగుతున్నాము తప్ప, ఏజెన్సీ ప్రాంతాలకి వెళ్లడం లేదనేది కరెక్ట్ కాదు.

అధ్యక్షా, గతంలో నాలుగు పాఠశాలలు పెట్టడానికి, నలభై సార్లు మంత్రుల వద్దకు తిరిగాము. కానీ డెబ్బై సంవత్సరాల్లో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు 525 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశారు. దానికి మనందరం గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందించాలి. అలాగే మేము ఖాళీలను మాత్రమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, గౌరవ ఎల్ఓపి గారు మాట్లాడుతూ, అంకెలు చెప్పడం లేదు, ఏదో అధికారులు వ్రాసి ఇచ్చిన దానిని మెకానికల్‌గా చదువుతున్నారని అంటున్నారు. వారు కూడా గతంలో మంత్రిగా పని చేశారు. అప్పుడు వారు కూడా లేదండి, కాదండి, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండి అని చదివే వారు. రేపు గౌరవ సభ్యులు సబావత్ రాములు నాయక్ మంత్రిగా అయినా కూడా గదే ఉంటుంది.

అధ్యక్షా, ముందుగా నేను చెప్పింది, వారు ఫాలో కానట్లున్నది. 5710 పోస్టులు మంజూరు చేయబడ్డాయని చెప్పాను. అందులో 4718పోస్టులను డిఎస్‌సి ద్వారా రిక్రూట్‌మెంట్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. అందులో రిక్రూట్ కాకుండా ఉన్నవి 1092 పోస్టులని చెప్పాను. 1092పోస్టులలో 601పోస్టులను డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా ఫిలప్ చేయాలి. 491పోస్టులను మాత్రం ప్రమోషన్ ద్వారా నింపేందుకు ఆస్కారం ఉంటుందని తెలియజేశాను. ఆ తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇంకా కొన్ని ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలనే ఆత్రుతలో, మంచి నాణ్యమైన విద్యను అందించాలనే కోణంలో ఆలోచించి రాష్ట్రం ఏర్పడకముందు ఇచ్చిన నోటిఫికేషన్స్ ప్రకారం కూడా కొంతమంది టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే ఆశ్రమ పాఠశాలలు 1970లోనే నెలకొల్పబడ్డాయి. ఆశ్రమ పాఠశాలలన్నీ కూడా గిరిజన ప్రాంతాల్లోనే ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లోని గిరిజన పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు గిరిజన బిడ్డలు మాత్రమే.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆశ్రమ పాఠశాలలు పెట్టలేదు. దానికంటే ఉన్నతంగా ఉన్నటువంటి రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థను బలోపేతం చేస్తున్నాము. మొత్తం 56 సంవత్సరాల చరిత్రలో ఆనాడు 34 రెసిడెన్షియల్ పాఠశాలలున్న చరిత్ర ఉంటే, 51 రెసిడెన్షియల్ పాఠశాలలు ఈ సంవత్సర కాలంలోనే పెట్టామని చెప్పాను. గతంలో కళాశాల విద్య చదువుకునే విద్యార్థులకు 111 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ఉంటే, ఈ మూడు సంవత్సరాల్లో 52 హాస్టళ్లు పెట్టి ఆ విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చేస్తున్నామని చెప్పాను. అన్నింటికంటే ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలల్లోని సిఆర్‌టి(క్లస్టర్ రిసోర్స్ టీచర్స్)లకు ఇచ్చిన జీతాలు కేవలం రూ.4,500/– మాత్రమే. అలాగే స్కూల్ అసిస్టెంట్లకు ఇచ్చింది రూ.5,500/– మాత్రమే. కాబట్టి, వారు వెట్టిచాకిరి చేస్తున్నారు, మంచి నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు, వారు ఏడుస్తున్నారు, వారు కన్నీళ్లతో చదువు చెప్పలేరని చెప్పి, రూ.4,500/– ఉన్న జీతాన్ని నాలుగు రెట్లు పెంచి రూ.16,350/– ఇవ్వడం జరిగింది. అలాగే రూ.5,500/– ఉన్న జీతాన్ని నాలుగు రెట్లు పెంచి రూ.22,290/– ఇవ్వడం జరిగింది. కాబట్టి, ఉపాధ్యాయుల పట్ల తెలంగాణ ప్రభుత్వం ఎంత కన్‌సర్న్‌తో ఉందో గుర్తించాలని కోరుతున్నాను.

గౌరవ సభ్యులు సబావత్ రాములు నాయక్‌కి తెలియజేసేదేమంటే, ఉపాధ్యాయులు లేరని చెప్పవద్దని తెలియజేస్తున్నాను. ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో నియామకం చేయబడ్డారు. సిఆర్‌టిలుగా నియమించే ఉపాధ్యాయులను కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారమే తీసుకుంటున్నాము. పర్మనెంట్ ఉపాధ్యాయులను తీసుకునే విధానంలో ఏ పద్ధతులనైతే పాటిస్తున్నామో ఆ పద్ధతి ద్వారానే వీరిని కూడా తీసుకుంటున్నాము. ఎక్కడా కూడా డీవియేట్ కావడం లేదని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకేమైనా ఖాళీలుంటే కూడా రాబోయే కాలంలో తప్పకుండా నింపుకుంటాం. ఆశ్రమ పాఠశాలలను బాగు చేసుకుంటామని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

**మిస్టర్ చైర్మన్:–** సభ్యుడి కోరిక మేరకు ప్రశ్న నెం.2211(52) వాయిదా వేయడం జరిగింది.

## బీడి కార్మికులకు కనీస వేతనాలు

ప్రశ్న నెం.2275(53)

శ్రీ ఎన్. రామచంద్ర రావు, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన హోం, కార్మిక & ఉపాధికల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని బీడి కార్మికులకు కనీస వేతనాలను చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి;

(ఇ) కనీసవేతనాలను అమలు చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన హోం, జైళ్లు, అగ్నిమాపక సర్వీసులు, సైనిక సంక్షేమ, కార్మిక ఉపాధికల్పన & శిక్షణ శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో అనేకమంది వారి జీవనాధారంగా బీడీలు చేస్తుంటారు. 2011లో జి.ఓ.ఎం.ఎస్. నెం.41 ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం మినిమమ్ బేసిక్ పెట్టడం జరిగింది. మళ్లీ తరువాత జి.ఓ.ఎం.ఎస్. నెం.81ను తీసుకువచ్చి జి.ఓ.ఎం.ఎస్. నెం.41ని అబేయన్స్‌లో పెట్టి వారికి వచ్చే మినిమమ్ బేసిక్‌తో వచ్చే వేతనాలు రాకుండా చేయడం జరిగింది.

2012లో ఉన్నటువంటి శ్రీమతి పూనం మాలకొండయ్య, శ్రీ సునీల్ శర్మ, శ్రీమతి స్వాతి లక్రా, శ్రీమతి సౌమ్యా మిశ్రా, లేబర్ కమీషనర్ శ్రీ అశోక్ గారు, అప్పటి కరీంనగర్ కలెక్టర్ శ్రీ నీతూ ప్రసాద్ లాంటి వారందరికీ కూడ కనీస వేతనాలు రావడం లేదని బీడీ కార్మికులు కంప్లేంట్ చేయడం జరిగింది. అలాగే ఇప్పుడు కూడా కనీస వేతనాలు కల్పించాలని చాలామంది కంప్లేంట్ చేస్తున్నారు. మ్యాన్యుఫాక్చర్స్‌కి లాభం జరుగుతుంది గానీ, బీడీ కార్మికుల బ్రతుకుల్లో మాత్రం ఇంకా మార్పు రావడం లేదు. కాబట్టి, వారికి సంబంధించిన బీమా గానీ, వైద్యానికి సంబంధించిన సంక్షేమ పథకాల్లో గానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, కనీస వేతన చట్టం 1948 షెడ్యూల్‌లోని పార్ట్-1లో ఉన్న టొబాకో, బీడీ తయారి రంగంతో సహా ఎంప్లాయ్‌మెంట్ యొక్క వేతనాలు జి.ఓ.ఎం.ఎస్. నెం.41 కార్మిక ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ తేది3.6.2011 ద్వారా నిర్ణయం జరిగింది. ఈ ఆర్డినెన్స్‌ను జి.ఓ.ఎం.ఎస్. నెం.81, తేది 17.9.2012 ద్వారా అప్పటి ప్రభుత్వం నిలుపుదల చేసింది. తరువాత బీడీ తయారీదారుల అసోసియేషన్ మరియు బీడీ పరిశ్రమలకు సంబంధించిన అన్ని ట్రేడ్ యూనియన్లు జాయింట్ యాక్షన్ కమిటీని కలసి బీడీ కార్మికుల వేతనాలకు సంబంధించి ఒక స్నేహపూర్వక ఒప్పందానికి వచ్చి దానికి అనుగుణంగా ఒక అవగాహన ఒప్పందమును తేది.1.12.2016 నాడు చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పందం తేది.31.05.2018 వరకు అమలులో ఉంటుంది. ఈ ఒప్పందాన్ని అనుసరించి మారే కరువు భత్యం(విడిఏ) సైతం కార్మికులకు చెల్లించడం జరుగుతోంది.

కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ బీడీ వర్కర్స్ వెల్ఫేర్ సెస్ ఫండ్స్ ద్వారా బీడీ కార్మికుల సామాజిక, ఆర్థికాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు మెడికల్ సదుపాయం, పింఛన్ మరియు హౌసింగ్ అలాగే వారి పిల్లలకు స్కాలర్‌షిప్ వంటి పథకాలు వెల్ఫేర్ కమీషనర్, కేంద్రం ద్వారా అమలు చేస్తుంది. బీడీ కార్మికులకు సంక్షేమ పథకాలు మరియు కనీస వేతనాలు వంటి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆసరా పథకం ద్వారా మొత్తం 4,07,757 మంది బీడీ కార్మికులు లబ్ధి పొందారు. వారు టి.బి. పేషంట్లు అవుతారని ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో బీడీ కార్మికులకు మనిషికి వేయి రూపాయల చొప్పున పింఛన్ ఇవ్వడం జరుగుతున్నది. ఈ పథకానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం దాదాపు రూ.4,490కోట్లు ఖర్చు చేస్తుంది. తెలంగాణలో బీడీ కార్మికులు అత్యధికంగా నిజామాబాద్‌లో 97,007మంది ఉన్నారు. తరువాత ఎక్కువగా జగిత్యాల జిల్లాలో 89,049మంది, నిర్మల్ జిల్లాలో 63,088మంది బీడీ కార్మికులున్నారు.

ముఖ్యంగా వీరికి అందించే హౌసింగ్ స్కీం కూడా సెంట్రల్ లేబర్ కమీషన్ ఇంప్లిమెంట్ చేస్తుంది. వారిచ్చే లక్షన్నర డబ్బులతో ఇండ్లు నిర్మాణం కావు కాబట్టి, మన ముఖ్యమంత్రి గారు మన ప్రభుత్వం తరపు నుండి కొన్ని నిధులు వేసుకొని మొత్తంగా ఐదు లక్షలతో బీడీ కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాగానే రాష్ట్ర ప్రభుత్వ నిధులు కూడా కలిపి బీడీ కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించడానికి ఆలోచిస్తున్నామని తెలియజేస్తున్నాను.

**శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్):-** అధ్యక్షా, బీడీ కార్మికుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నటువంటి పరిస్థితి. తెలంగాణలో దాదాపు ఏడు లక్షల మంది బీడీ కార్మికులున్నారు. ఈరోజు బీడీ కార్మికుల పరిశ్రమను బ్రతికించుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉన్నది. బీడిలపైన జి.ఎస్.టి. పన్ను 28శాతం వేయడం వల్ల ఈ పరిశ్రమ కుంటుపడే పరిస్థితి ఉంది. ఇది పూర్తిగా ఆడవాళ్లు ఇంట్లో కూర్చొని చేసుకునే పరిస్థితి. బీడీ కార్మికులకున్నంత ఎంప్లాయ్‌మెంట్ ఏ పరిశ్రమల్లో కూడా లేరు. విద్యుత్‌లో రాయితీలున్నాయి, పరిశ్రమలు స్థాపించుకోడానికి రాయితీలున్నాయి. కానీ, బీడీ పరిశ్రమలో మాత్రం ఎక్కడా

సబ్సిడీ లేదు. కాబట్టి, బీడీ తయారీని జి.ఎస్.టి. నుండి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, నాకున్న సమాచారం ప్రకారం ఉత్తర తెలంగాణలో సుమారు పది లక్షల బీడీ కార్మికులు ఉంటారు. వారికి కనీస వేతనాలు కల్పించాలి. అలాగే బీడీలకు సంబంధించి గుజరాత్, మహారాష్ట్రకు చెందిన కంపెనీలున్నాయి. అలాగే ఈ అధిక జి.ఎస్.టి. వల్ల పరిశ్రమలన్నీ మూసివేయబడుతున్నాయి. ఈ మధ్య మేము ఎక్కడికి పోయినా కూడా మా ఖార్కాన బంద్ అయింది, మా ఖార్కాన బంద్ అయిందని అంటున్నారు. దానివల్ల తెలంగాణలోని బీడీ కార్మికులు తమ ఉపాధిని కోల్పోతున్నారు.

కేంద్ర ప్రభుత్వం యొక్క తప్పుడు పాలసీ వల్ల గ్రామాల్లో ఉపాధి హామీ పథకం సరిగ్గా నడవడం లేదు. అధిక జి.ఎస్.టి. వల్ల ఈ ఉపాధి కూడా కోల్పోతున్నారు. జి.ఎస్.టి.ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతానని గౌరవ ఆర్థిక మంత్రి వర్యులు ఈ మధ్యనే జి.ఎస్.టి. సమావేశానికి హాజరయ్యారు. కేంద్రం వారికి ఏమి చెప్పిందో మాకు తెలియదు. కాబట్టి, బీడీ తయారీమీద వేస్తున్న జి.ఎస్.టి.ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని బీడి కార్మికులను కాపాడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:–** అధ్యక్షా, బీడీ కార్మికుల మీద జి.ఎస్.టి. పన్ను విధానాన్ని రద్దు చేయాలని ఆర్థిక శాఖ మాత్యులు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేస్తూనే ఉన్నారు. దానిని విత్‌డ్రా చేయించే వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. కేంద్ర కార్మిక శాఖ, ఉపాధి కోల్పోతున్న బీడి కార్మికులను దృష్టిలో ఉంచుకొని మాడ్యులర్ ఎంప్లాయ్‌మెంట్ స్కీం ద్వారా ఉత్పత్తి నైపుణ్యాలను పెంచి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించుటకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా టైలరింగ్, ఎంబ్రాయిడరీ, పచ్చళ్లతయారీ మొదలగు ఉపాధుల్లో శిక్షణను ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. హౌసింగ్ స్కీం క్రింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న లక్షన్నర రూపాయలు సరిపోవు కాబట్టి, వాటికి అదనంగా మేము కూడా కొన్ని నిధులు కలిపి మా దగ్గర డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మిస్తామని కేంద్రానికి రాష్ట్రం తరపున ఒక ప్రతిపాదన పంపాం. కేంద్రం ఆ ప్రతిపాదనకు ఒప్పుకుంటే బీడీ కార్మికులకు ఆ స్కీం కూడా ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది.

10.40 ఉ. ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో బీడీలు తయారు చేసేటటువంటి బీడీ కార్మికులకు కూలీ ధర ఎక్కువగా ఇవ్వాల్సి వస్తుందని, యజమానులు బీడీ కార్మికులను బెంగాల్ రాష్ట్రానికి తీసుకువెళ్లి తక్కువ కూలీ ఖర్చుతో పని చేయించుకుంటున్నారు. బీడీ కార్మికులను పిలిపించి బెంగాల్‌కి ఎందుకు వెళ్తున్నారని అడిగితే, యాజమాన్యం మాకు ఇక్కడ పని కల్పించడం లేదని చెప్పడం జరిగింది. తదుపరి యాజమాన్యాలను పిలిపించి అడిగితే బీడీ కార్మికులకు ఇక్కడ 50 శాతం మాత్రమే పని కల్పించగలుగుతున్నామని, 100 శాతం కల్పించలేక పోతున్నామని అన్నారు.

.ఎందుకంటే, బీడీ కార్మికులు చేసే బీడీలకు బెంగాల్‌లో ధర ఎక్కువగా వస్తుంది. అలాగే ఎక్కువ కూలీ కూడా ఇస్తున్నామని యాజమాన్యాలు అంటున్నాయి. అయినా వారి జీతాలు పెంచాలని ప్రభుత్వం చెబితే లేబర్ డిపార్టుమెంట్‌లో మేనేజ్‌మెంట్లు, యూనియన్లు కలిసి చర్చించుకొని ఒక ఒప్పందానికి వచ్చారు. ఇంప్రూవ్‌మెంట్ జరుగుతోంది. ఆ ఒప్పందం 2018 సంవత్సరం వరకు అమలులో ఉంటుంది. తర్వాత కొత్త వేతన ఒప్పందం చేయడం జరుగుతుంది. బీడీ కార్మికులకు ఏ రాష్ట్రం చేయనంత మేలు ఈ ప్రభుత్వం చేస్తోంది.

అంతకుముందు ప్రభుత్వం బీడీకార్మికుల కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే నెలకు రూ.1,000 ఇచ్చే విధంగా నిర్ణయించడం జరిగింది. తర్వాత వారు మా ఇంట్లో ఇద్దరు, ముగ్గురు పని చేస్తారు కాబట్టి రూ.1,000/–లతో ఇల్లు నడవదని విన్నవించుకోగా, గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి జి.ఓ.ను అమెండ్ చేసి, ప్రతి మనిషికి రూ.1,000/–ల చొప్పున ఇంట్లో ఎంతమంది ఉంటే, అంతమందికి ఇచ్చే విధంగా నిర్ణయించడం జరిగింది. ఇవ్వాళ బీడీ కార్మికులకు అది చాలా ఉపయోగపడుతుంది, సహాయకారిగా ఉంటుంది. కాబట్టి గౌరవ సభ్యులు రామచంద్రరావు గారు వెంటనే కేంద్రప్రభుత్వంతో మాట్లాడి తొందరగా ఆర్డర్ ఇప్పిస్తే, ప్రభుత్వం మిగతా అమౌంటు కలిపి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తుందని, బీడీ కార్మికుల జీవితాలలో వెలుగు నింపడానికి ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**మిస్టర్ ఛైర్మన్‌:-** గౌరవ సభ్యుల కోరిక మేరకు ప్రశ్న నెం.2431 ను వాయిదా వేయడమైనది.

## ILLEGAL CONTRACT MARRIAGES IN THE STATE

L.C.Q. No.2264(55)

Sri M.S. Prabhakar Rao, Dr. Palla Rajeshwar Reddy, M.L.Cs.:- Will the Chief Minister be pleased to state:

(a) whether it has come to the notice of the Government that illegal Contract Marriages are being performed by Quazis in the State;

(b) if so, the number of cases registered;

(c) the action taken against the Quazis concerned; District – wise and

(d) the measures taken/being taken to curb such marriages?

Minister for Minority Welfare (on behalf of Hon'ble Chief Minister) (Sri Mohd. Mahmood Ali):- (a) Yes, Sir.

(b) 9 cases were filed in twin cities; between 2011 to 2017.

(c) (4) Quazis have been suspended in Telangana State.

(d) Proposal under examination to bring in Legislation/Regulation to curb such illegal activities and discussion with all stakeholders is to be done.

SRI M.S. PRABHAKAR RAO (LOCAL BODIES - HYDERABAD):-

جناب ایم ایس ۔ پربھاکر راؤ (Janab M.S Prabhakar Rao): صاحب شکریہ! آج جمعہ کا دن ہے اور آپ شیروانی پہن کر آئے ہیں۔ سوال کا جواب بھی اردو کے ساتھ ہی شروع ہوا اور حقیقت یہ ہے کہ حیدرآباد کی جو شان ہے وہ اس کی گنگا جمنی تہذیب کی عکاس ہے۔ ہم سب مل کر اس کو بچانا چاہیئے۔ افسوس کی بات یہ ہے کہ ہمارے حیدرآباد خاص طور پر پرانے شہر میں جو غریب طبقے کے لوگ زندگی گزار رہے ہیں ان کے لڑکیوں کی زندگی تباہ ہوتی جارہی ہے۔ افسوس کے ساتھ یہ کہہ رہا ہوں کہ حالیہ دنوں میں سعودی و قطر کے ہوں یا عمان کے معمر شہری ہوں حیدرآباد میں آ کر پندرہ سے سولہ سال کی لڑکی کے ساتھ 90 سال کے نوشہ شادی کر لی۔ شرم کی بات ہے کہ بعض قاضی ان خاندانوں کی غربت کی آڑ میں معصوم لڑکیوں کی شادی کرواتے جارہے ہیں۔ حکومت کی طرف سے دیئے گئے Figure میں یہ بتایا گیا کہ 2011ء سے 2017ء تک 9 cases ہی درج کئے گئے مگر جہاں تک میرے علم کی بات ہے 2000 سے زائد شادیاں ہوئی ہیں لیکن آپ' صرف 9 cases book کئے ہیں۔ تو میں آپ کے توسط سے یہ گزارش کرونگا حکومت اس میں جلد سے جلد اس میں سدھار لائے۔ یہ مجھے معلوم نہیں کہ قاضیوں کے تقررات کون کرتے ہیں؟ قاضیوں کو آپ کچھ تنخواہ بھی دیتے ہیں یا نہیں اس کا مجھے کوئی علم نہیں۔ قاضی کس طریقہ سے نکاح کی تکمیل کررہے اور کتنا معاوضہ لے رہے اس کا بھی کچھ پتہ نہیں۔ ایک قاضی اگر نکاح کیلئے سات سو روپے لیتا ہے تو دوسرا دو ہزار اور کوئی تین ہزار روپے لیتا تا ہے۔ اس طریقہ سے نکاح فیس میں Uniformity اب تک نہیں کی گئی۔ یہ بہت افسوس کی بات ہے۔ سعودی اور دوسرے ممالک سے لوگ یہاں پر آرہے ہیں اور غریبی کا فائدہ اُٹھارہے ہیں۔ ان میں سب سے زیادہ دلالوں کا رول ہوتا ہے۔ جو معاشرہ کو خراب کررہے ہیں۔ میں اس موقع پر میں آپ سے یہ جاننا چاہتا ہوں کہ آپ کتنی بار ان کو Identify کئے یا ان کیخلاف Action لئے؟ بیرون ممالک کے شہریوں کیخلاف اسٹیٹ گورنمنٹ کو Act نہیں کرپارہی ہے۔ Internal Minister of Central Government کو خط لکھیں۔ اور اس میں Rules & Regulations بنائے اگر 80 سال عمر کا شخص شادی کرنا چاہتا ہے تو اس کو اسی کے ملک سے No Objection Certificate لانا ہوگا۔ اس کے بعد ہمارے ملک سے بھی Certificate حاصل کرے۔ اس طرح خاص کر ہمارے شہر حیدرآباد سے جب ہم ان لوگوں کو No Objection Certificate دینگے، تب جا کر یہ نکاح کرنے حق دار ہونگے۔ یہ کیا ناانصافی ہے صاحب کہ اسّی سال کا بزرگ آدمی وہ پندرہ سے سولہ سال کی لڑکی سے شادی کرکے انکی زندگیوں کو تباہ کررہے ہیں۔ آپ کے ذریعہ میں یہ گزارش کرتا ہوں کہ اسٹیٹ گورنمنٹ اس پر سخت ترین موقف اپنائے اور ساتھ ہی ساتھ اس کو Implement کریں۔ اگر ایسا ہوتا رہے گا تو ہمارا حیدرآباد بدنام ہوجائیگا۔ اس لیئے اس پر کوئی ٹھوس فیصلہ لیں۔ شکریہ

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir) چیرمین صاحب آپ کا بہت بہت شکریہ! یہ سوال بہت Important ہے کیوں کہ یہ لڑکیوں کی زندگیوں کا مسئلہ ہے، اور شادی ایک ہی بار ہوتی ہے اور Contract Marriage یہ غیر اسلامی طریقہ ہے۔ Marriage ہوجانے کے بعد وہ لڑکی کو پندرہ سے بیس دن تک enjoy کرکے پھر انہیں چھوڑ کر واپس جارہے ہیں۔ اس کے بعد اُس لڑکی کی زندگی کا کیا ہوگا؟ یہ سماج پر بہت بڑی ذمہ داری ہے نا کہ صرف گورنمنٹ پر، سماج کے سبھی بڑے لوگوں پر یہ ایک Social Responsibility ہے۔ ان معصوم لڑکیوں کو خبر ہی نہیں تھی کہ شیخ ان کی زندگیوں کو اس طرح خراب کرکے جائینگے۔ اس کے لئے میری آپ سے گزارش ہے کہ اس کو calling Attention میں لیں نہ کہ Supplementary میں، تمام ممبرس کی بھی یہی خواہش ہے کہ اس پر Debate ہو۔ اور میں یہ چاہتا ہوں کہ اگر آپ اجازت دیں تو Calling attention میں اس کو divert کریں۔ کیوں کہ Short discussion میں پہلے ہی سے اس کو رجسٹرڈ کیا جاچکا ہے۔ اس لیئے اس پر تھوڑا سا وقت دیں تو پھر ہم اس کو مکمل کردیں گے۔ چیرمین صاحب میرا یہ سوال ہے ڈپٹی سی ایم صاحب سے کہ پرانے شہر کہ اندر اتنی غربت کیسے ہوگئی کہ یہ بیچارے معصوم لڑکیاں ان واقعات کا شکار ہورہی ہیں اور اس طرح سے ڈی سی پی صاحب کا بھی یہ Statement ہے کہ تین لاکھ سے دس لاکھ روپے کے عوض کم عمر لڑکیوں کا سودا کیا جارہا ہے۔ اس قسم کے تقریباً دو ہزار کیسس ہوئے ہیں۔ عمان کے ایک شیخ نے بیس لڑکیوں سے شادی رچائی ہے اور پھر ان لڑکیوں کو چھوڑ دیا گیا ہے، اب ان متاثرہ بیس لڑکیوں کی زندگیوں کا کیا ہوگا؟ وقف بورڈ ان لڑکیوں کی Recounseling کرکے دوبارہ شادی کا انتظام کرنے کی خاطر Muslim Organisation & N.GOs کو ساتھ لے کر ان لڑکیوں کی زندگیوں کو دوبارہ کھڑا کرنے کہ لیئے آپ لوگوں کہ پاس کیا پروگرام ہے؟ پھر دوسری شادی کرانے کہ لئے کونسلنگ کروا کر یا پھر کچھ ایسا پروگرام ہے کیا؟ اور تیسرا جیسے پربھاکر صاحب نے بہت سے details پوچھے ہیں اس کو روکنے کے لئے کس قسم کے اقدامات کئے گئے ہیں؟ اور جو قاضی اس قسم کا ارتکاب کیا ہے وہ لگاتار کورٹ سے Stay Order لارہے ہیں۔ آپ جاکر ایڈوکیٹ جنرل سے بات کرکے High Court میں حکم التوا لانے والے قاضیوں کے خلاف Special Leave Petition داخل کریں۔ دو ہزار لڑکیوں کی زندگیوں کو تباہ و برباد کیا جاچکا ہے۔ کیا اس پرانے شہر میں رہنے والوں کی ذمہ داری نہیں ہے؟ اس لئے میں آپ سے گزارش کررہا ہوں جو بھی قاضی ایسا کام کررہے ہیں میں صرف ان ہی کے تعلق سے یہ سب کہے رہا ہوں۔ میں تمام قاضیوں کے خلاف نہیں کہہ رہاں ہوں کیوں کہ اضلاع میں بھی جو قاضی صاحبان ہیں وہ بہت اچھے قاضی ہیں۔ اچھی طریقہ سے کام انجام دے رہے ہیں۔ 1880 کا یہ Act ہے یہ جب سے چل رہا ہے۔ بمبئی کے قاضی یہاں آ کر کیوں شادیاں کررہے ہیں۔ اور ان پر پی ڈی ایکٹ کیوں لاگو نہیں کیا جارہا ہے ہونا تو یہ چاہئے تھا کہ ان کو سخت سے سخت سزا دی جائے۔ اس لئے میں چیرمین صاحب کو ڈپٹی سی ایم کہ ذریعہ گورنمنٹ سے گزارش کرتا ہوں کہ اس کو Calling Attention, Detailed Discussion کیجئے۔ لیکر یہ بتائیں کہ یہ قاضی Stay کہ نام پر کس طرح معصوم لڑکیوں کی زندگیاں برباد ہورہی ہیں۔ اور یہ پرانے شہر میں ہی کیوں ہورہا ہے، وہیں پر کیوں یہ بیماری ہے۔ کیا پرانے شہر کے اندر اس کا racket چل رہا ہے، اس کے بارے میں بھی آپ کو جواب دینا ہے۔

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:–** అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో ముస్లిం ఆడ పిల్లలను అతి ఎక్కువ వయసున్న షేక్‌లు ఇతర దేశాల నుండి వచ్చి ఇక్కడ తిష్ట వేసి పెళ్లి పేరుతో తీసుకెళుతున్నారు. ఈ సమస్య ఇప్పటి నుండి కాదు గత 5,6 దశాబ్ధాలుగా జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ మధ్యకాలంలో ఇలాంటి వివాహాలను అరికట్టే ప్రయత్నం చేస్తుంది. గౌరవ సభ్యులు చెబుతున్నట్లుగా, ఇది లా అండ్ ఆర్డర్ సమస్యనో, లేదా ఒకరిద్దరిని అరెస్టు చేస్తే పూర్తయ్యే సమస్య కాదు.

రెండు విషయాలు దీని గురించి మాట్లాడిన తరువాత క్వశ్చన్‌ను కంటిన్యూ చేద్దామని అనుకుంటున్నాను. గత 5, 6 దశాబ్ధాలుగా ముస్లింలలో ఉన్న పేదరికాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేసిందా, లేదా? ఆ పేదరికం తగ్గకపోవడానికి, వారిలో అక్షరాస్యత పెంపొందించకపోవడానికి, వారికి పని కల్పించకపోవడానికి గత ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్య ధోరణే కారణమని భావిస్తున్నాను. ఇవ్వాళ పెళ్లి చేయడంకోసం కనీసం రూ.50,000 నుండి రూ.1.00 లక్ష వరకు అమ్మాయిలను అమ్ముకున్న సందర్భాలున్నాయి. పెళ్లి చేయలేక తప్పనిసరి పరిస్థితులలో తల్లిదండ్రులు అమ్మాయిలను అమ్ముకున్న పరిస్థితి ఉంది. కానీ వారి ఇంట్లో పెళ్లి చేయాలనుకుంటే ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకుంటుందా?

షాదీ ముబారక్ ద్వారా ఇచ్చే మొత్తాన్ని రూ.50,000 నుండి రూ.75,000 లకు పెంచడం వల్ల వారికి ఎంతో ఉపయోగపడుతుంది. దానివల్ల వారిలో ఏమైనా మార్పు వచ్చిందా? రెండవది – అనేకమంది నిరక్షరాస్యత వల్ల చదువుకోలేని పరిస్థితుల్లో ఈరోజు ఎక్కడ చూసిన చాయ్ దుకాణాలలో, పంక్చర్ దుకాణాలలో, చిన్న చిన్న బండ్ల దుకాణాల దగ్గర చిన్న ముస్లిం పిల్లలు పని చేయవలసిన దుస్థితి వచ్చింది. అటువంటి సమస్యను తగ్గించడానికి భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా 201 మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తెలంగాణ ప్రభుత్వం వారికోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కారణాలనేవి సమస్య పరిష్కారానికి ఏమైనా దోహద పడ్డాయా, లేదా అనేది కూడా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

మూడవది – లా అండ్ ఆర్డర్ ఇష్యూలో 70 నుండి 95 సంవత్సరాల వయసుగల 8 మంది షేక్‌లను అరెస్టు చేయడం జరిగింది. ఇంటర్వ్యూలు నిర్వహించిన వారిలో ఆ షేక్‌ల యొక్క ముగ్గురు పిల్లలు కూడా ఇందులో ఇన్వాల్వ్ అయినట్లు తెలిసింది.

(1) అక్కడి నుంచి వచ్చే షేక్‌లు కర్ర పట్టుకొని నడుస్తూ, ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఈ మధ్యన పేపర్లో చూడడం జరిగింది.

(2) రెండు – వారికి సహకరిస్తున్న బ్రోకర్లు, ఖాజీలను ముంబాయి, మిగతా జిల్లాల నుండి తీసుకొస్తున్నారు. కొంతమందికి రూ.2,000 నుండి రూ.3,000, మరి కొంతమందికి రూ.50,000 వరకు ఇస్తున్నారు.

(3) కొంతమంది స్టార్ హోటల్స్‌లోనే ఉండి అక్కడి నుండే సంప్రదింపులు చేయడం జరుపుతున్నారని, మరి కొంతమంది చాంద్రాయణగుట్ట, మిగతా చోట్ల ఉన్న వారి ఇండ్లనే గెస్ట్‌హౌజ్‌గా మార్చుకుంటున్నారని తెలిసింది. వీరి తల్లిదండ్రుల యొక్క అమాయకత్వం, పేదరికం వీటన్నింటిని ఉపయోగించుకొని చేస్తున్న పనిని అరికట్టడానికి ఒక లా అండ్ ఆర్డర్ మాత్రమే కాకుండా మిగతా చర్యలు మన ప్రభుత్వం ఏమైనా తీసుకుందా, తెలియజేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని (రెవెన్యూ) కోరుతున్నాను.

**శ్రీ ఫారూఖ్ హుస్సేన్ :** అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని (రెవెన్యూ) కొన్ని విషయాలు అడగదలచుకున్నాను.

چیرمین صاحب! یہ مسئلہ پوری طرح مذہب اور اسلام سے تعلق رکھتا ہے۔ اس میں فیصلہ لینے سے پہلے ہم کو باریکی سے اس کا جائزہ لینے کی ضرورت ہے۔ مسلمانوں میں مسالک اور گروپس ہیں۔ ہر مسلک میں اپنے طریقہ سے عمل کیا جاتا ہے۔ کیوں کی شریعت کے خلاف کوئی اقدام نہیں کیا جا سکتا، جلد بازی کی ضرورت نہیں ہے۔ اس لیئے علماء، مفتیان اکرام، مسلم وکلاء، ریٹائرڈ قاضی صاحبان، مسلم ججس وغیرہ سے بھی رائے لینا ضروری ہے اور اگر کوئی ایسا کام کرتا ہے تو اس کے خلاف PD Act لگانا ضروری ہے۔ اس پر کسی کو اعتراض نہیں ہے لیکن Rules بناتے وقت فرقوں و مسالک جیسے سنّی، شیعہ، مہدوی اور بھی دوسرے فرقوں کے ذمہ داروں کی رائے لینا بہت ضروری ہے۔ اور اگر ایسا نہیں کیا گیا تو عوام میں غلط پیغام جانے کے علاوہ اور بھی مسائل پیدا ہونگے۔ اس لیئے علماء اکرام، قاضی صاحبان اور مسلم دانشوروں کی رائے لی جائے۔ نوٹ: اس کی ذمہ داری مائنارٹی کمیٹی کو دی جائے اور اس کو یہ ہدایت دی جائے کہ ایک ذیلی کمیٹی بنا کر اس کے لئے دو سے تین ماہ کا وقت دیا جائے اور مسلم علماء، مشائقین، وکلاء، ریٹائرڈ ججس، قاضی صاحبان اور دانشوروں کیساتھ مشاورت کر کے رپورٹ تیار کی جائے۔

గతంలో మైనారిటీ వెల్ఫేర్ కమిటీని నిర్వహించారు. అందులో నేను మెంబర్‌గా ఉన్నాను. ఆ సమయంలో ఈ ఇష్యూ గురించి ఉమర్ జలీల్‌గారు, అక్బరుద్దీన్ గారు (ఓవైసీ) కొన్ని సమస్యలను లేవనెత్తారు. ఇటువంటివి జరుగకుండా తప్పకుండా వారికి శిక్ష విధించాలి. దీనికి సంబంధించి ఏ మధ్యవర్తి అయితే దీనికి ప్రధాన పాత్ర వహిస్తున్నాడో, ఖాజీలు ఎవరైతే తప్పు చేస్తున్నారో వారిని కూడా తప్పకుండా పిడి యాక్టు ద్వారా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది.

ఇంతకుముందు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చెప్పినట్లు, ముస్లింలలో అక్షరాస్యత పెరిగినట్లయితే వారిలో ఒక మంచి ఆలోచన వస్తుందని అన్నారు. ఓల్డ్ సిటీలో ఈరోజు మతకల్లోలాలు జరగడం లేదంటే, అందుకు కారణం గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. వారు ముస్లింలకు విద్యకు సంబంధించి రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం, ఉద్యోగాలను కల్పించడం, బ్యాంకులలో లోన్లు ఇప్పించడం వంటి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. మనం మతం పేరుతో కొట్లాడటం వల్ల లాభం ఉండదు నష్టపోతామని, ఇటు హిందువులను, అటు ముస్లింలను ఆలోచింప చేసే విధంగా రెసిడెన్షియల్‌స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. దయచేసి దీనిమీద ఒక ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని (రెవెన్యూ) కోరుతున్నాను.

**SRI SYED AMINUL HASAN JAFRI (LOCAL BODIES - HYDERABAD):-**

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! ایسی شادیاں رکنی چاہئے یہ ہماری پارٹی کا ڈیمانڈ ہے۔ اس کے دو پہلو ہیں۔ ایک قاضیوں کا appointment اور دوسری ان کی جو کارکردگی ہے اس کو regulate کرنے کی ضرورت ہے۔ قاضی کے Rules ٹھیک نہیں ہیں۔ قاضی ایکٹ 1880 کا ہے جو تقریباً ایک سو چالیس سال پرانا ہے۔ ریاستی حکومت اس Act کے اندر کچھ بھی ترمیم کر سکتی ہے۔ In respect of Telangana مذکورہ ایکٹ میں Ammend کیا جا سکتا ہے اور Qazi Act کے تحت Rules کو formulate کریں اور اس کو زیادہ comprehensive بنائیے۔ قاضیوں کے conditions تقررات، کارکردگی اور فیس کی وصولی، غیر قانونی شادیوں کو روکنے کے لئے جو کیا جا سکتا ہے وہ کیجئے۔ اور دوسرا یہ کہ جو بیرون ممالک جیسے سعودی عرب، کویت، قطر، عمان، بحرین اور متحدہ عرب امارات شامل ہیں۔ یو اے ای، عمان سعودی عرب کے بشمول چھ ممالک کے اندر شریعت ایکٹ کے تحت ان کے اپنے قوانین ہیں۔ اس کو Regulate کرنے کے لئے وہ قانون بنائے ہیں اس میں دولہے و دلہن کے درمیان Age difference بھی شامل ہے، دوسرے ممالک خاتون سے شادی کرنا ہوتا ہے تو اس کی اجازت لینا لازمی ہے۔ اس کیلئے چند شرائط عائد ہیں اور اس کیلئے permission اور ضمانتی کا رقم جمع کرنا وغیرہ ضروری ہوتا ہے۔ یہاں پر جو Dowry system ہے، وہ لڑکی کی طرف سے ہے مگر وہاں پر لڑکے کو پیسے دینا پڑتا ہے یہ مہر کا concept ہے۔ مہر کی رقم شادی کیساتھ ہی ادا کر دینا ہوتا ہے۔ Age difference cannot be more than double for bride groom۔ اگر چھتیس سال کا دولہا ہے تو وہ اٹھارہ سال لڑکی سے شادی کر سکتا ہے اور اگر بیس کی لڑکی ہے تو دولہا چالیس کا ہونا چاہیئے، لیکن سولہ سال کی لڑکی سے 80 سال کا شخص شادی نہیں کر سکتا۔ ان کے Regulations بھی اس بات کو Allow نہیں کرتے ہیں۔ میں یہ تجویز کرتا ہوں کہ ایک میناریٹی ویلفیر ڈپارٹمنٹ کے تحت ایک کمیٹی بنائے جس میں قانونی ماہرین، عالم وغیرہ ہوں۔ جو خلیجی ممالک میں رائج قوانین کی طرز پر یہاں بھی یہ قوانین بنائے۔ ہمارے پاس کسی بھی کمیونٹی میں غیر ملکیوں کو Regulate کرنے کوئی قانون نہیں ہے۔ ہمارے citizens کے لئے Age difference میں کسی قسم کا کوئی قانون بھی نہیں۔ جب آپ ایک قانون بنانا چاہتے ہیں تو ان تمام باتوں کو ملحوظ رکھیں۔ اس کو incorporate کیجئے اور specific رکھیئے کہ جو بھی ممالک کے لوگ آتے ہیں ان کے دورہ کا مقصد کیا ہے اس کوئی قانون ہونا چاہئے۔ اگر ایسا کیا جاتا ہے تو اس قسم کے شادیاں ہونے کا سوال ہی پیدا نہیں ہوتا۔ شادی مبارک اسکیم کی موجودہ شرائط کو نرم کریں گے ایسی شکایتوں میں مزید کمی آ جائے گی۔ شادی سے پہلے اگر فوری امداد دی جاتی ہے تو میرا خیال ہے کہ مقامی افراد کے ساتھ ہی زیادہ سے زیادہ شادیاں انجام پائینگی۔ شکریہ!

11.00 ఉ.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయం కాబట్టి దీని గురించి మాట్లాడుతున్నాను. ఈ విషయానికి సంబంధించి ఒక చట్టాన్ని తీసుకొస్తే బాగుంటుంది. ఇటీవల కొందరు సామాజిక పెద్దలు మరియు ముస్లిం మత పెద్దలు కలిసి చర్చలు జరిపారు. ప్రభుత్వం ఈ విషయంలో చట్టం చేసే ముందు సోషల్, ఇంజనీరింగ్ మరియు ముస్లిం పెద్దలతో చర్చలు జరిపి ఒక చట్టాన్ని తీసుకొస్తే బాగుంటుంది. శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్ రావుగారు చెప్పినట్లుగా మన అందరికీ ఈ విషయం చాలా అవమానకరం. ఇది ఒక వర్గానికి, ఒక మతానికి చెందిన సమస్యగా కాకుండా తగిన చట్టాలను చేసి వారికి న్యాయం చేకూర్చాలి. ఆటోవాలా ఒక క్యాటగిరీ, అంబాసిడర్‌వాలా రెండవ క్యాటగిరీ, ఇన్నోవాహనాలను మూడు క్యాటగిరీలుగా విభజించారు. దీనిలో బ్రోకర్లు, క్లైయింట్స్ మొదలగు మధ్య వర్తులతో వ్యవస్థలో ముస్లిం ఆడ పిల్లల అమ్మకం ఇంత పెద్ద ఎత్తున జరుగుతుంటే పోలీస్ వ్యవస్థ దీని మీద చాలా గట్టి చర్యలు తీసుకున్నప్పటికీ, కొన్ని లోపాల కారణంగా ఈ వ్యవహారం ఇంకా కొనసాగుతోంది. ఎన్‌ఓసీలు తీసుకొని

రావాలి. Strict enforcement of law is the need of hour అనే విషయాన్ని సభ ద్వారా చెబుతూ, ఒక చట్టాన్ని తీసుకురావాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్‌:–** అధ్యక్షా, ఈ విషయం అందరూ అవమానకరంగా భావించే సందర్భం. సభలో అనుభవజ్ఞులైన పెద్దలు, మా మాజీ మంత్రివర్యులు మరియు శ్రీ ఫారూక్ హుస్సేన్‌గారు కూడా ఉన్నారు. ఈ విషయం మీద లఘు చర్చను చేపట్టి, కూలంకషంగా చర్చించి సభ్యులు రికమెండేషన్స్ ఇస్తే మన ముఖ్యమంత్రిగారు ఇలాంటి విషయాలను చాలా ముఖ్యమైన విషయాలుగా పరిగణిస్తారు. అటువంటి విషయాలు సభ్యసమాజానికి మంచిది కాదు కాబట్టి, వాటి గురించి చర్చించడమే కాకుండా నివారించ వలసిన అవసరం ఉంది. ఈ విషయాలను చర్చించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సిద్ధంగా ఉన్నారు. లఘు చర్చను చేపట్టి కూలంకషంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలనే ఒక సూచనను చేస్తున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! Finance Minister نے جو رائے رکھی ہے ہم سب اس سے متفق (سہمت) ہیں۔ معصوم لڑکیوں کی زندگیوں کو بچانے کے لئے اگر کونسل سے اچھی رائے آئے گی اور گورنمنٹ اگر منظور کرے گی تو میں ان کی رائے پر متفق ہوں، اور اس کو short discusssion میں لینا ہی بہتر ہے۔

جناب محمد سلیم (Janab Mohammed Saleem): چیرمین صاحب! میں شبیر صاحب، جعفری صاحب، فاروق صاحب اور ہمارے پربھاکر صاحب وغیرہ کی بات سنا، میں 2001 سے 2004 تک سابق میں متحدہ ریاست کا چیرمین وقف بورڈ رہا۔ 2002 میں ہم Airport پر ان شیخوں کو پکڑوائے تھے جو شادی کے مقصد سے آرہے تھے۔ ایک عمانی شیخ اور یہاں کے brokers وغیرہ سے مل کر ایک تا دو لاکھ روپیے لے کر شادیاں کروا رہے تھے۔ لڑکی سے شادی رچانے کے بعد آٹھ سے دس دن رہ کر enjoy کرتے اور پھر انہیں چھوڑ کر چلے جاتے، اس کے بعد وہی فرد دوسری شادی کرتا۔ اس لڑکی سے ساتھ بھی ایسا کیا جاتا۔ اس طریقے سے لڑکیوں کی زندگیوں کے ساتھ کھلواڑ کیا جانے لگا۔ اس وقت کے کمشنر آف سٹی پولیس حیدرآباد مسٹر موہنتی تھے۔ اس وقت میں بحیثیت چیرمین وقف بورڈ complaint کیا تھا۔ چند دن پہلے بھی ڈی سی پی ساؤتھ زون سے شخصی طور پر بات کیا۔ ہم نے حالات پر قابو پانے کیلئے وقف بورڈ میں تمام قاضی صاحبان کے ساتھ کی میٹنگ طلب بھی کی تھی۔ کیوں کہ Marriage Certificate, Booklet وغیرہ یہ سب ہم لوگ دیتے ہیں۔ کے سی آر صاحب کی گورنمنٹ میں بہت اچھے اسکیمس ہیں۔ چند دن پہلے سی ایم صاحب نے اس مسئلہ پر کہا کہ یہ بہت Serious معاملہ ہے۔ تو ہم نے اس قسم کی غیر شرعی شادیوں کی روک تھا کیلئے پولیس کو involve کر کے یہ کام کیا جا رہا ہے کیوں کہ ایسے کام ہمارے اسٹیٹ میں نہیں ہونا چاہیئے۔ ہمارا اسٹیٹ کوئی کمزور اسٹیٹ نہیں ہے۔ کوئی بھی بیرون ملک کا شہری وہ چاہے عمان کا ہو یا کوئی دوسرے ملک سے تعلق کیوں نہ رکھتا ہو اس کو Immigration پر ہی روکنا چاہیئے جیسا کہ اسمگلرس کے ساتھ کیا جاتا ہے ان کے آنے کی وجہ پوچھنا چاہیئے، کیوں کہ Airport اور Immigration پر روکنے سے اس پر روک لگ سکتی ہے۔ وہ شہر میں داخل نہ ہوسکیں گے۔ وہاں روک کر انکی Scrutiny کرنا چاہیئے کہ کیا Hospital کے لئے آئے ہیں یا شادی کرنے کے لئے۔ گورنمنٹ کی طرف سے ایسا کرنے سے اس کا خاتمہ ہوگا۔ کیوں کہ یہاں پر شادیاں کر کے یہ لوگ آٹھ سے پندرہ دن میں واپس چلے جا رہے ہیں جس سے ان لڑکیوں کی زندگی خراب ہو رہی ہے، تو گورنمنٹ سے میری اپیل ہے کہ کے سی آر صاحب نے جو شادی مبارک اور اس طرح کی کئی اسکیمات کو چلا رہے ہیں اس کی پورے ملک میں مثال نہیں ملتی جو بروکرس غیر شرعی رشتے طئے کرواتے ہیں ایسے بروکرس کو arrest کرنا چاہیئے اور اگر کوئی نکاح پڑھانے والا (قاضی) ان کا ساتھ دیتا ہے تو ان کے خلاف بھی کارروائی ہو۔

**SRI MD. FAREEDUDDIN (ASSEMBLY CONSTITUENCY):-**

جناب محمد فریدالدین (Janab Md. Fareeduddin): شکریہ چیرمین صاحب! ابھی جس طریقہ سے یہ مسئلہ یہاں پر آیا ہے۔ اس کو ہمارے فاروق صاحب نے جو کہا میں اس سے پوری طرح سے اتفاق کرتا ہوں کیوں کہ یہ ایک مذہب اور شریعت سے جڑا ہوا انتہائی اہم ترین مسئلہ ہے اس کو مدنظر رکھتے ہوئے ہمیں فیصلہ کرنا ہوگا۔ لہذا Finance Minister صاحب کے مطابق اس کو Short discussion میں تبدیل کریں تو بہتر ہوگا۔ اس کو elaborate کرتے ہوئے اگر فیصلہ لینگے تو مناسب رہے گا۔ کیوں کہ مذہبی اعتبار سے ہٹ کر یہ ایک سماجی مسئلہ بھی ہے۔ لہذا میں Finance Minister صاحب کا شکریہ ادا کرتا ہوں کہ اس کو Short discussions میں لینے کی تجویز پیش کی۔ ہم نے بھی کرسی صدارت سے اپیل کی جس کی چیرمین صاحب نے اجازت دیدی۔ شکریہ!

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌:–** అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పిన విషయం గురించి అందరూ సభ్యులు ఓకే అన్నారు. తమరు కూడా ఓకే అన్నట్లు మీరు స్పెసిఫిక్‌గా ఎప్పుడు చర్చించబోతున్నారు, ఎవరెవరు దానిలో పాల్గొనాలి దానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తే రికార్డ్ అవుతుంది. రాష్ట్ర ప్రజలు మొత్తం చూస్తున్నారు. చాలా ముఖ్యమైన చర్చ కాబట్టి మీరు మంచి హృదయంతో అర్థం చేసుకొని దానిని అంగీకరించాలని కోరుతున్నాను.

**మిస్టర్ చైర్మన్‌:–** ఎజెండా చూసుకొని ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి సమయాన్ని నిర్ణయించి అందరికీ తెలియజేయడం జరుగుతుంది. సభ్యుల కోరిక మేరకు ప్రశ్న నెం. 2303, 2165 వాయిదా వేయడమైనది. ప్రశ్న నెం .2367 డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి.

## కొనసాగుతున్న ప్రాజెక్టులపై జి.ఎస్.టి. తగ్గింపు

ప్రశ్న నెం. 2367(58)

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై జి.ఎస్.టి. క్రింద విధించిన రేటు వివరాలేమిటి ;

(ఆ) జి.ఎస్.టి. రేట్లను తగ్గించడం కోసం రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నదా ;

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

(ఈ) జి.ఎస్.టి. రేటును తగ్గించినట్లయితే, రాష్ట్ర ఖజానా పై ఆర్థిక ప్రభావం ఏమిటి?

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):- (అ,ఆ&ఇ)రాష్ట్రప్రభుత్వ వినతిపై, ప్రభుత్వంతో కుదుర్చుకున్న పనుల కాంట్రాక్ట్‌పై పన్ను రేటును 18 శాతం నుండి 12 శాతానికి జి. ఎస్.టి మండలి తగ్గించింది. అంతేకాక, జి.ఎస్.టి మండలి 75 శాతానికి మించి మట్టిపని ఉండే పనుల పన్ను రేటును 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించింది.

(ఈ) కొనసాగుతున్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు రూ. 4945.88 కోట్ల భారం పడుతుంది.

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:-** అధ్యక్షా, జిఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం దానిని ఆహ్వానించింది. దీని ద్వారా చాలా ఉపయోగాలున్నాయని అనుకున్నాము. ఈనాడు అనుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా మీద , ప్రజల మీద, సంస్థల మీద భారం పడుతుంది. కాబట్టి కొనసాగుతున్న ప్రాజెక్టుల గురించి మన ప్రభుత్వం తరఫున చాలా సార్లు చర్చించబడిందని తెలిసింది. మన ప్రభుత్వ అధికారులు, ఆర్థిక శాఖ మంత్రిగారు రెప్రజెంట్ చేయడం వల్లనే కొన్నింటి మీద జి.ఎస్టీ తగ్గించబడిందని పేపర్లలో వార్తలు రావడం జరిగింది. అది వాస్తవమేనా? దాని గురించి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికీ గ్రానైట్ పరిశ్రమలు 3000 ఉంటే రెండు లక్షల మందికి పైగా అందులో సిబ్బంది పనిచేస్తున్నారు. ఈనాడు చాలా మంది పెద్ద పెద్ద ధనవంతులే కాకుండా సామాన్య ప్రజలు కూడా గ్రానైట్‌ని ఉపయోగించడం జరుగుతోంది. ఈనాడు 28 శాతం పన్ను వేయడం వల్ల మొత్తం ఇండస్ట్రీ అంతా కుప్ప కూలే పరిస్థితులు ఉన్నాయంటున్నారు. దానిమీద కూడా పన్ను తగ్గిస్తున్నట్లుగా తెలిసింది. ఎంత శాతం వరకు పన్ను తగ్గించారు? వారు దానిని రెప్రజెంట్ చేస్తున్నారా? లేదా?

అదే విధంగా హోటల్ ఇండస్ట్రీలో కూడా చిన్న చిన్న హోటల్స్ యొక్క ప్రభావం డైరెక్ట్‌గా ప్రజల మీద భారం పడుతుంది. హోటల్‌కి వెళితే ఇంతకుముందు రూ.500ల బిల్లు అయితే ఇప్పుడు రూ.650 లేదా రూ.700లు అవుతోంది. కాబట్టి దాని మీద కూడా వెంటనే జిఎస్టీ తగ్గించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. బీడీ మరియు చుట్ట మీద కూడా జిఎస్టీ రేటును పెంచడం జరిగింది. దానిని కూడా తగ్గించారా? లేదా అలాంటి ప్రయత్నాలు చేస్తున్నారా? అనేక చిన్న చిన్న వస్తువుల మీద మరియు ఇతర వస్తువుల మీద భారం పడుతుంది. దీనిపై ప్రభుత్వం తరఫున ఎటువంటి చర్యలను తీసుకుంటున్నారు? తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, నిజానికి ఇది చాలా పెద్ద సబ్జెక్ట్. దేశానికి, రాష్ట్రాలకు సంబంధించిన అంశం. ఒకే దేశం, ఒకే పన్ను ఉండాలనే ఉద్దేశంతో ఆనాడు యుపిఏ ప్రభుత్వం ప్రతిపాదించినా అమలు జరుగుతున్నది మాత్రం ఇప్పుడే అధ్యక్షా. దీనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరంగా కొన్ని మూల సూత్రాలను మనం ప్రతిపాదించడం జరిగింది.

రాష్ట్రాల హక్కులను కాలరాయకుండా ఉండే పద్ధతుల్లో, రాష్ట్రాలు అస్తమానం కేంద్రప్రభుత్వం మీద ఆధారపడకుండా ఉండే పద్ధతుల్లో ఈ పన్ను విధానం ఉండాలనేది ఒకటవ సూత్రం. సామాన్య ప్రజల మీద భారం పడకుండా ఉండే పద్ధతుల్లో పన్ను విధానం ఉండాలనేది రెండవ సూత్రం. Practical taxes ఉండాలి. ఈరోజు ఉన్న పన్ను విధానం central excise మరియు వ్యాట్‌ మొత్తం కలిపినంత. జిఎస్టీ ఇంత అనే పద్ధతి కాకుండా దీని మీద పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ఉండాలని ముఖ్యమైన మరొక మూల సూత్రాన్ని చెప్పడం జరిగింది. కొన్నింటిని అంగీకరించింది. కొన్నింటిని అంగీకరించలేదు. ఈనాడు ప్రభుత్వపరమైన కాంట్రాక్ట్‌ల విషయంలో మన పనుల మీద మనం పన్నులను వేయడం మంచి పద్ధతి కాదని గతంలో కేవలం ప్రభుత్వ పరమైన కాంట్రాక్టులు, అది ఇండ్లు కట్టించేది కావచ్చు, డ్రింకింగ్ పనుల మీద జరిగేది కావచ్చు, ఇరిగేషన్, రోడ్ల పనులు, ప్రభుత్వ పరంగా టెండర్లు వేసి జరిగే పనులు ఏవైతే ఉన్నాయో కాంపోజిట్ స్కీం క్రింద 5 శాతం మాత్రమే పన్ను ఉంది కాబట్టి, దానికి మించకుండా ఉండే పద్ధతిలో పన్ను ఉండాలని రాష్ట్రప్రభుత్వ పరంగా పన్ను ఉండాలని కొట్లాడటం జరిగింది. మనం కొట్లాడటమే కాకుండా కర్ణాటక, కేరళ, తమిళనాడు, యుపి, బెంగాల్, గుజరాత్ లాంటి రాష్ట్రాలు కూడా ఇది జరిగితే ప్రమాదం ముంచుకొస్తున్నదనే భావంతో మరియు ఆర్థిక భారం పడుతోందని మనం వాదించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు రెండు సార్లు ప్రధాన మంత్రిగారిని కలిసి మన వస్తువుల మీద మనం పన్ను వేసుకొని మనం వసూలు చేసుకొనే పద్ధతి మంచిది కాదు.

ప్రభుత్వం మీద పన్ను వేసుకొనే పద్ధతేమిటని అనడమే కాకుండా తెలంగాణ ప్రాంతంలో ongoing Projects రూ.లక్ష కోట్లకు పైబడి జరుగుతున్నాయి. అన్నింటి కంటే

ముఖ్యంగా త్రాగునీరు కోసం, పేద ప్రజల కోసం రక్షిత మంచినీరు ఇవ్వాలనే సంకల్పంతో దానిని ఈరోజు ఆచరిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. నడుస్తున్న ప్రాజెక్టులన్నీ ఆగిపోయే ప్రమాదం ఉంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు గౌరవ ప్రధానమంత్రి గారిని కలవడం జరిగింది. అంతే కాకుండా జీఎస్టీ కౌన్సిల్ ఛైర్మన్ గారైన అరుణ్ జైట్లీ గారిని కూడా కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరంగా నేను కూడా దానిలో పాల్గొంటాను కాబట్టి 5 సార్లు దాని మీద అధ్యయనం చేయడం జరిగింది.

దాని మేరకు 18 శాతం ఉన్న జీఎస్టీని 12 శాతంగా తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ ఛైర్మన్‌గారు కూడా తెలంగాణ ప్రభుత్వ పరంగా గౌరవ ముఖ్యమంత్రిగారి కోరిక మేరకు దీనిని తగ్గించడం జరిగిందని జీఎస్టీ కౌన్సిల్‌లో ప్రకటించడం గమనార్హమని మనవి చేస్తున్నాను. అంతేకాదు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు అన్నట్లుగా మేమన్నాం తెలంగాణ రాష్ట్రంలో బీడీ వ్యవస్థ, చుట్ట వ్యవస్థ అనాదిగా ఉన్నది. ఇది దేశంలో ఎక్కడా లేదు. మన రాష్ట్రంలో మాత్రమే ఎక్కువగా ఉంది కాబట్టి దయచేసి ఆయా రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా వారిని దృష్టిలో పెట్టుకొమ్మని, ఇది మెజార్టీలు, మైనార్టీల సమస్య కాదు. 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంలోనే ఈ సమస్య ఉండవచ్చు. ఆ రాష్ట్రం కోరినప్పుడు దాని మీద అధ్యయనం చేసి, అది న్యాయమైతే సమస్యను పరిష్కరించాలని చెప్పి మనం కోరడం జరిగింది. కానీ ఎందుకో వారు దానిని నెగిటివ్ వస్తువుగా భావించి 28 శాతాన్ని అలాగే ఉంచడం జరిగింది. అయినప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్రం బీడీ కార్మికులకు రూ.1000 ఆ భృతి ఇచ్చి ఆదుకుంటుంది. అనేక మంది పేదలు బ్రతికే వ్యవస్థ అని చెప్పి మనం వారికి చెప్పడం జరిగింది. కానీ వారు అంగీకరించలేదు. అయినా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కూడా దానిని 5 శాతానికి మాత్రమే తగ్గించాలని కట్టుబడి ఉన్నది. ఆ డిమాండ్ ఎప్పుడైనా జీఎస్టీ కౌన్సిల్‌లో మన రాష్ట్ర ప్రభుత్వ పరంగా కొట్లాడతామని చెప్పి తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా అధ్యక్షా, ఇప్పటి దాకా దేవాదాయ శాఖ మంత్రిగారు ప్రసాదాల మీద, పూజల మీద కూడా పన్ను వేస్తారా అని అడుగుతున్నారు? ఇలాంటి అనేక విషయాలున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే జీఎస్టీ కౌన్సిల్ ఎప్పటికప్పుడు ఈ పన్ను అమలు జరుగుతున్న తీరు సమస్యలపై చర్చిస్తుంది. అది ఎక్కడైతే సామాన్యుడి మీద భారం పడుతుందో, ఎక్కడైతే ఇలాంటి సెంటిమెంట్ issues ఉన్నాయో, అలాంటివాటిని పరిష్కరిస్తామనే విశ్వాసం ఉన్నది. అస్సాంలో 9, 10వ తేదీలలో జరగబోయే సమావేశంలో ఎక్కడెక్కడ అయితే 28 శాతం పన్ను వేసి ప్రజలకు, ట్రేడర్లకు గానీ ఇబ్బందులు అవుతున్నాయో వాటన్నింటిని తగ్గిస్తామనే విశ్వాసం ఉన్నది.

11.20 ఉ. తెలంగాణ మరియు రాజస్థాన్ ఈ రెండు రాష్ట్రాలలో ఇది పెద్ద సమస్య కాబట్టి , లక్షలాది మంది ఆధారపడి, బ్రతికే సమస్య కాబట్టి, చిన్నచిన్న పరిశ్రమలు ఇందులో చేరి ఉంటాయని మనం మన వాదన వినిపించడం జరిగింది. Composite Scheme అని ఒకటి ఉంది. ఇందులో రూ.75లక్షలలోపు టర్నోవర్ ఉన్నట్లయితే వారికి 2శాతం పన్ను మాత్రమే ఉండేది. దానిని నేడు ఒక్క శాతానికి తగ్గించడం జరిగింది. ఈ రోజు ఆ టర్నోవర్ యొక్క పరిమితిని రూ.75లక్షల నుండి రూ.1కోటికి పెంచారు. రూ.1.5కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలను ఈ composite schemeలో చేర్చినట్లయితే, గ్రానైట్ పరిశ్రమకు కూడా రిలీఫ్ దొరికే అవకాశం ఉంటుందని భావిస్తున్నాము. అస్సాంలో జరుగబోయే తదుపరి సమావేశంలో దానిపై తప్పకుండా నిర్ణయం ఉంటుందని ఆశిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను, సామాన్య ప్రజానీకానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా, కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. తప్పకుండా జిఎస్‌టి కౌన్సిల్‌లో కొట్లాడుతుందని మనవి చేసుకుంటున్నాను. ఎక్కడైతే మట్టిపని, అంటే మ్యాన్‌పవర్ ఎక్కువ అవసరం ఉంటుందో అక్కడ 25శాతం మెటీరియల్ కాంపోనెంట్‌ని ఈ రోజు 5శాతానికి తీసుకువచ్చారు. దానికి మిగిలినవాటికి అంటే వర్క్స్ కాంట్రాక్ట్స్‌కి గాని, ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులకి గాని 5శాతం తేవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని మనవి చేసుకుంటున్నాను.

## రాష్ట్రంలో సంతానోత్పత్తి కేంద్రాలు

ప్రశ్న నెం. 2153(59)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, టి. సంతోష్ కుమార్, ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్‌సి.లు:-గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో, ప్రత్యేకించి హైదరాబాదులో పెద్ద సంఖ్యలోఅనధికార సంతాన సాఫల్యతా కేంద్రాలను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) కొన్ని సంతాన సాఫల్యతా కేంద్రాలు ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద మహిళలకు డబ్బు ఆశ చూపి, సరోగసీని ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి, దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవ వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- (అ) లేదండీ. పిసి&పిఎన్‌డిటి చట్టం క్రింద రాష్ట్రంలో 71 సంతాన సాఫల్యతా కేంద్రాలు నమోదయ్యాయి. జిల్లా సమర్థ అధికారి చేత ఈ కేంద్రాలన్నీ క్రమం తప్పకుండా తనిఖీ చేయబడ్డాయి. హైదరాబాదులో 27 సంతాన సాఫల్యతా కేంద్రాలు నమోదయ్యాయి.

(ఆ) 1994, పి.సి & పిఎన్‌డిటి చట్టం క్రింద మరియు 1996 నియమావళి క్రింద ఎఆర్‌టి క్లినిక్ లైసెన్సు పొందకుండా మరియు ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు డబ్బు ఆశ చూపి, వాణిజ్య పద్ధతిలో బంజారా హిల్స్‌లోని మెస్సర్స్ సాయి కిరణ్ ఆసుపత్రి సరోగసీ విధానాన్ని నిర్వహిస్తుందని సికింద్రాబాదు, ప్యాట్నీ సర్కిల్ సమీపంలో, టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలోని సెంట్రల్ జోన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ 17.6.2017వ తేదీన తెలియజేశారు.

(ఇ) విచారణ జరిపిన తరువాత వివిధ రాష్ట్రాల నుండి 48 మంది సరోగసీ తల్లులను హాస్టలు మాదిరిగా ఉన్న ఆసుపత్రి ఆవరణలో ఉంచినట్లు కనుగొనడమయింది. పిసి & పిఎన్‌డిటి చట్ట క్రింద పైన తెలుపబడిన ఆసుపత్రిపై చర్యలు తీసుకొనడమయింది. నాంపల్లిలోని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి గౌరవనీయ ఎసిఎంఎస్ సమక్షంలో వాణిజ్య పద్ధతిలో సరోగసీ నిర్వహించినందుకు గాను మెసర్స్ సాయి కిరణ్ ఆసుపత్రి, బంజారా హిల్స్ వారిపై క్రిమినల్ కేసును దాఖలు చేయడమయింది. ఆ కేసు విచారణలో వుంది.

గౌరవ హైకోర్టులో పైన తెలిపిన ఆసుపత్రిపై పిల్‌ను దాఖలు చేయడమయింది. అది కోర్టు విచారణలో ఉన్నది.

ప్రభుత్వ స్పెషలిస్టులైన నిపుణుల వైద్య బృందంచేత సరోగేట్ తల్లులకు క్రమం తప్పకుండా వైద్య చెకప్‌లు నిర్వహించడవుతున్నది.

సంతాన సాఫల్యత కేంద్రాలను తనిఖీ చేయాలని జిల్లాలలో తమ అధికార పరిధి క్రింద ఉన్న సమర్థ అధికారులందరినీ ఆదేశించడమయింది.

ప్రసుతం సరోగసీ విధానం ఏదేనీ కేంద్ర చట్టం లేదా నియమావళి క్రింద వర్తింపు కావడం లేదు. సరోగసీ పై నియమావళిని రూపొందిచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. సరోగసీకి మహిళలు గురికాకుండా ఈ నియమావళి నియంత్రిస్తుంది. ప్రభుత్వం త్వరలో ఈ నియమావళిని జారీ చేయడం జరుగుతుంది.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (గౌరవ చైర్మన్ అనుమతితో శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ తరఫున):-** అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన మరియు గంభీరమైన అంశంగా పరిగణించవలసి ఉంది. గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఈ సంతాన సాఫల్య కేంద్రాలు మరియు అద్దె గర్భాల విషయంగానీ, సరోగసీ రకరకాల పేర్లతో ప్రస్తుతం వ్యాపారం నిర్వహింపబడుతోంది. ఈ విషయంలో ఇటీవల 2,3 కేసులు కూడా బుక్ అయినాయి. ఒకటి సాయి కిరణ్ ఆసుపత్రికేసు పైన ప్రోగ్రెస్ గురించి మంత్రిగారు చెప్పారు. అయితే తమరి ద్వారా మంత్రిగారిని అడిగేది ఉప్పల్‌లో fertility Centre గురించి రిపోర్టు వచ్చింది. దాని గురించి తీసుకున్న చర్యలు ఏమిటి? మరొకటి భువనగిరిలో Padmaja fertility Centre. దీని మీద ఏమి చర్య తీసుకున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఈ అంశం కేంద్ర పరిధిలోకి రాదు కాబట్టి, రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని వేయడం జరిగింది. కమిటీకి సంబంధించిన మోడాలిటీస్‌ని త్వరగా రూపొందించి, ఎప్పటిలోగా రూల్స్ ఫ్రేమ్ చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇది చాలా తీవ్రమైన అంశం. ఫారెన్‌నుండి వచ్చిన ఎన్ఆర్ఐలు కోటి రూపాయల వరకు ఆఫర్ చేస్తున్నారు. మహిళల పేదరికాన్ని ఆసరాగా చేసుకుని, పెద్ద ఎత్తున్న వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ అంశం గురించి మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మరొకటి ఈ Prenatal Diagnostic చట్టం క్రింద తక్షణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం దీనిని తీవ్రమైన అంశంగా పరిగణించడాన్ని మేము అభినందిస్తూనే, మరింత ఎక్కువగా ఈ కేసులను మానిటర్ చేయవలసి ఉందని మనవి చేస్తున్నాను. ఈ క్రిమినల్ మరియు కమర్షియల్ చర్యలను అరికట్టవలసి ఉంది. ఇటీవల ఈ అమెజాన్, యుబె, యువై వంటి సైట్లలో Gender Prediction Kitను రూ.5499లకు అమ్మకానికి పెట్టారు. బ్లూ కలర్ వస్తే మగపిల్లవాడు, పింక్ కలర్ వస్తే ఆడపిల్ల పుడుతుందని మోసపూరిత ప్రచారాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం దగ్గర దీనిగురించి సమాచారం ఏదైనా ఉందా? ఈ ఆన్‌లైన్ మోసాలకు ప్రభుత్వం ఏ రకంగా అడ్డుకట్ట వేస్తుందో తెలపాలని

కోరుతున్నాను. చాలా మంది ప్రజలు మోసపోతున్నారు. ఈ Gender Prediction Kitను చైనా దేశం నుండి పెద్ద ఎత్తున మార్కెట్లో చలామణి అవుతున్నాయి. ఇలాంటి అనేక అంశాలను రూల్స్ ఫ్రేమ్‌చేసేటప్పుడు పరిగణనలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు:–** అధ్యక్షా, ప్రస్తుత సమాజంలో ప్రజలను పీడిస్తున్న సమస్యలలో ఇదొకటి. Exploitation of women ఎలా జరుగుతున్నదో దీని ద్వారా మనకు తెలుస్తున్నది. కిరణ్ ఫెర్టిలిటీ సెంటర్ మీద రెయిడ్ చేసినప్పుడు 48 మంది మహిళలను గుర్తించారు. ఈ ప్రాసెస్ చూస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. సంతానం లేని భార్యాభర్తల నుండి ఎంబ్రియో తీసుకుని, అమాయకులైన ఇద్దరు,ముగ్గురు మహిళలకు ఇన్‌సర్ట్ చేస్తారు. వారు గర్భం దాల్చిన తరువాత, వారిలో మంచి ఆరోగ్యంతో ఉన్న గర్భవతిని ఎన్నుకుని, మిగిలిన స్త్రీలకు అబార్షన్ చేస్తున్నారు. దాదాపు వారంతా చదువురానివారు. సంతకం కూడా చేయడం రాని వారు. మధ్యవర్తులే అగ్రిమెంట్లు తయారుచేస్తుంటారు. ఈ ఏజెంట్లు మహిళల పేదరికాన్ని ఎక్స్‌ప్లాయిట్‌చేస్తుంటారు. మహిళ డెలివరీ అయిన తరువాత, శిశువుకి, తల్లికి అనుబంధం లేకుండా పోతున్నది. కాబట్టి ప్రభుత్వం ఈ రకమైన ఫెర్టిలిటీ సెంటర్లను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మా రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ సుధాకర్‌రెడ్డిగారు మరియు ప్రభాకర్ రావుగారు చెప్పినదాంట్లో వాస్తవం ఉంది. దీనికి సంబంధించి కఠినమైన చట్టాలు లేకపోవడం వలన కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం సరోగసీ బిల్లుని ప్రవేశపెట్టడం జరిగింది. ఇంకా చట్టం రూపొందలేదు. అయితే కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం మన రాష్ట్రంలో ఈ మధ్యనే రిటైర్డ్ జడ్జి జస్టిస్ గోపాల్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేయడం జరిగింది. త్వరలోనే నియమనిబంధనలు రూపొందించి, కఠినమైన చట్టాన్ని రూపొందిస్తాము. మన రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన ఇబ్బందులను తొలగించడానికి చట్టాన్ని కఠినంగా రూపొందించడం ఒకటే పరిష్కారం. ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Right. O.K. Thank you. సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలు వాయిదా వేయడం జరిగింది. దీనితో ప్రశ్నోత్తరాల సమయం సమాప్తమైనట్లుగా సభ్యులు భావించవలసి ఉంది. ఇప్పుడు ప్రత్యేక ప్రస్తావనలు.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

(a) **శ్రీ ఎన్. రామచంద్రరావు:–** అధ్యక్షా, మాజీ సైనికులకు డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపులో రిజర్వేషన్ కల్పించడం గురించి నేను ఈ ప్రత్యేక ప్రస్తావన చేస్తున్నాను.

గతంలో ప్రభుత్వం జి.ఓ. ఎం.ఎస్. నెం.87 మరియు 108 ప్రకారం మాజీ సైనికుల వెల్ఫేర్ బోర్డుని ఏర్పాటు చేయడం జరిగింది. దీని ప్రకారం మాజీ సైనికులకు సంబంధించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవలసి ఉంది. ఇంతవరకు ఆ కమిటీ ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. కాబట్టి మాజీ సైనికులకు ఇళ్లస్థలాలుగాని, డబుల్ బెడ్ రూం ఇళ్లకేటాయింపులోగాని రిజర్వేషన్ కల్పించాలని తమరి ద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చేస్తాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(b) **శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):–** అధ్యక్షా, అన్‌ఎయిడెడ్ సర్వీస్ కాలంలో పొందిన ఇంక్రిమెంట్ల పునరుద్ధరణ గురించి నేను ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నాను.

గత ప్రభుత్వం 2005లో యాక్ట్37ని తీసుకురావడం జరిగింది. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల అన్‌ఎయిడెడ్ సర్వీస్‌కు సంబంధించిన ఇంక్రిమెంట్లను నిలిపివేస్తూ , అలాగే వారు పొందిన మొత్తం డబ్బుని కూడా రికవరీ చేసే విధంగా ఆ చట్టంలో రూపొందించడం జరిగింది. ఏ ఉపాధ్యాయుడుగాని, ఏ ఉద్యోగికాని, రిటైర్‌మెంటు తర్వాత తనకు వచ్చిన డబ్బుతో నిశ్చింతగా జీవించాలని కోరుకుంటాడు. దీని వలన ఎయిడెడ్ వ్యవస్థలో పనిచేసే ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేస్తే, ఆయనకు వచ్చే బెనిఫిట్స్‌లోంచి డబ్బు రికవరీ కాగా, ఇంకా మిగిలి ఉన్న మొత్తాన్ని కూడా అతని పెన్షన్ నుండి రికవరీ చేసే పరిస్థితి

ఏర్పడింది. వాళ్లు జీవించడానికే ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి కనుక, దీని పైన కొందరు గౌరవ హైకోర్టుకి వెళ్లడం జరిగింది. గౌరవ హైకోర్టు కూడా ఈ రికవరీలను అన్నిటిని నిలుపుదల చేయవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చినటువంటి విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

వెంటనే యాక్ట్ 37ను సవరించి, రికవరీని నిలిపివేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, అంశాన్ని నోట్‌చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి ఈ విషయాన్ని తెలుపుతాను.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(c) **శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్):–** అధ్యక్షా, బాసర పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికులకు సౌకర్యాల గురించి నేను ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నాను.

ఇది దేవాదాయ శాఖ మంత్రిగారికి సంబంధించిన ప్రత్యేక ప్రస్తావన. బాసర వెనుకబడిన తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా, మొత్తం భారతదేశంలోనే చాలా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం. పిల్లలకు అక్షరాభ్యాసం చెయ్యాలంటే బాసరకు వచ్చే ఆనవాయితీ ఉంది. కాని ఆ క్షేత్రంలో ఉండేటటు వంటి వసతులు ఏవైతే ఉన్నాయో, వాటిని మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మెరుగుపరుస్తామని చెబుతూ వచ్చాము.

కాబట్టి తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే బాసర పుణ్యక్షేత్రంలో యాత్రికులకు సరైన వసతి సౌకర్యాలు కల్పించవలసి ఉంది. అంతేకాకుండా గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించడానికి సరైన సౌకర్యం లేదు. కాబట్టి వాటన్నింటిని మెరుగుపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్‌చేసుకున్నాను. తప్పకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూర్చడానికి తగు చర్యలు తీసుకుంటాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(d) **శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, అంటురోగాల నివారణ మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో మరణాల గురించి నేను ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నాను.

ముందుగా నేను ఈ ప్రత్యేక ప్రస్తావన చేసే ముందు చెప్పదలచుకున్న విషయం ఏమిటంటే ఈ మూడున్నర సంవత్సరాలలో మేము ప్రస్తావించిన అంశాలలో ఏ ఒక్కదాని గురించి మాకు రిప్లై రాలేదు. చీఫ్ విప్‌గారు కూడా దీని గురించి ప్రస్తావించారు. మేము ఒక విషయం గురించి ప్రస్తావన చేసిన తరువాత, సంబంధిత శాఖ నుండి ఏదో ఒక రకమైన జవాబు వస్తే మాకు తృప్తిగా ఉంటుంది. మా దగ్గరకు వచ్చి సదరు అంశాన్ని ప్రస్తావించిన ప్రజలు కూడా పరిష్కారం గురించి, రిజల్టు గురించి ఆశిస్తారు. దయచేసి మాకు జవాబులు త్వరగా పంపిస్తారని ఆశిస్తున్నాను.

ఈ మధ్యన రోజురోజుకి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ చాలా విపరీతంగా పెరిగిపోయాయి. ఇది నేను చెబుతున్న విషయం కాదు. సుల్తాన్ బజారులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి డెరెక్టర్‌గారు స్టేట్‌మెంటు ఇచ్చినారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంలో పేషెంట్ల సంఖ్య 10 నుండి 12శాతానికి పెరిగింది. పేషెంటు అక్కడికి వెళ్లిన తరువాత, జ్వరంతో బాధపడుతూ మూడు గంటలపాటు లైన్‌లో నిలబడుతున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న ఒక రోగి అన్ని గంటలపాటు లైన్‌లో ఎలా నిలబడగలడు? దానికితోడు అక్కడ తాగునీటి సౌకర్యం కూడా లేదు. లైన్ నుండి నీళ్లకోసం బయటకు వస్తే, మళ్లీ అతడిని లైన్‌లోకి రానివ్వరు.

కాబట్టి నేను మనవి చేసేది ఏమిటంటే రోగుల పరిస్థితిని గమనించి, వారి సంఖ్యను గమనించి, ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి, డాక్టర్లను ఎక్కువగా ఉంచితే, పేషెంట్లకు ఆ విధంగా గంటలు,గంటలు వేచి చూసే పరిస్థితి ఉండదు. ప్రతి పేషెంటుకి డాక్టర్‌ని చేరుకోవాలంటే కనీసం మూడు గంటల సమయం పడుతున్నది.

కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే సీరియస్‌నెస్‌ని బట్టి, రోగులను త్వరగా చూడడం కొరకు కౌంటర్లను పెంచుతూ, రోగులకు సౌకర్యాలను పెంచవలసిందిగా కోరుతున్నాను. జిల్లా ఆసుపత్రులలో కూడా వాతావరణంలో మార్పుల వలన రోగులు పెరుగుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవాళ్లు చాలా మంది బీద ప్రజలే ఉంటారు. కాబట్టి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్‌చేసుకున్నాను. మంత్రిగారికి

పంపిస్తాను. వారు చెప్పినట్లు పర్సెంటేజ్ పెరిగిందంటే రోగాలు పెరగలేదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ట్రీట్‌మెంట్ బాగా చేస్తున్నారు కాబట్టి, పేషెంట్లు ఎక్కువగా వస్తున్నారు.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, దీనిని మేము సమాధానంగా భావించవచ్చా?

**మిస్టర్ ఛైర్మన్:–** లేదు, వారు ఫ్రెండ్లీగా చెప్పారు.

(e) **శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, కార్పొరేట్ విద్యా సంస్థల గురించి నేను ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నాను.

తెలంగాణలో ప్రైవేట్ స్కూల్స్, ప్రత్యేకంగా కార్పొరేట్ స్కూల్స్, కాలేజీల్లో వచ్చే విద్యాసంవత్సరానికి కూడా ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించారు. వారు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ వారి దగ్గర నుండి కొంత సమాచారం కోరింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల దగ్గర నుండి మీరు స్కూలు ఫీజులు, డొనేషన్లు ఎంత వసూలు చేశారో మొత్తం డేటా ఇవ్వండని అడిగితే, ఇంతవరకు ఇవ్వలేదు.

హైదరాబాద్‌లో ఉన్న పేరెంట్స్ అసోసియేషన్ ఈ పరిస్థితికి విసిగి, వేసారి కోర్టులను కూడా ఆశ్రయించారు. ఒక వీడియోని కూడా ఈ మధ్య సోషల్ మీడియాలో ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి రిలీజ్ చేశారు. ఈ విధంగా అధిక ఫీజులు వసూలు చేయడం చాలా అన్యాయం. మోయలేని భారం. ప్రభుత్వ ఉత్తర్వుల ఉల్లంఘన జరుగుతున్నది. నాణ్యత లేని బ్యాగులను కూడా తమ పాఠశాలలోనే కొనే విధంగా వారు డిమాండ్ చేస్తున్నారు.

2009లో జారీచేయబడిన జి.ఓ.91 ప్రకారం School should notify three shops అని ఉంది. పాఠశాల సమీపంలో మూడు షాపులను ఎంపిక చేసి, అందులోనే విద్యార్థులు పుస్తకాలు, వగైరా కొనాలని పేర్కొనబడి ఉంది. అన్ని నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నది. నేను అధికారులందరిని తప్పు పట్టడం లేదు గాని, ఎక్కడో ఒక చోట మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతున్నది. కాబట్టి సమగ్ర దర్యాప్తు కోరుతున్నాను.

తిరుపతిరావు కమిటీ నివేదిక ఇంతవరకూ రాలేదు. అది ఎప్పుడు వస్తుందో తెలియదు. వేలాది మంది తల్లిదండ్రుల ఘోషను ఈ ప్రభుత్వం పట్టించుకుంటుందని, సమగ్ర దర్యాప్తు జరిపించి, ఏవైతే కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలు పాటించడం లేదో వారిపైన సమగ్ర చర్యలు తీసుకుంటారని, విజిలెన్సు ఎంక్వైరీ వెయ్యాలని తమరి ద్వారా గౌరవ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఎంత ఖచ్చితంగా ఉందో తమరికి తెలుసు. ఇటువంటి వాటిని సమర్థించే ప్రసక్తే లేదు. వాటి మీద ఇప్పటికే అన్ని రకాల కమిటీలు ఉన్నాయి, రిపోర్టులు ఉన్నాయి. ఆల్‌రెడీ చర్యలు మొదలుపెట్టాము. తప్పకుండా వాటి ఫలితాలు త్వరలోనే వస్తాయి. గతంలో ఉన్న విచ్చలవిడితనాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో నిలిపివేసే ప్రయత్నం చేస్తున్నాము. త్వరలోనే ఆ రిజల్ట్స్ వస్తాయి.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

11.40 ఉ. **మిస్టర్ ఛైర్మన్ :–** గిరిజన అర్చకుల ధూప, దీప, నైవేద్యం పథకం గురించి ప్రత్యేక ప్రస్తావన చేయాలని గౌరవ సభ్యులు శ్రీ సబావత్ రాములు నాయక్ గారిని కోరుతున్నాను.

(f) **శ్రీ సబావత్ రాములు నాయక్:–** అధ్యక్షా, గిరిజన ఆవాస ప్రాంతాలు గ్రామాలకు దూరంగా ఉంటాయి. అక్కడ సేవాలాల్ మహారాజ్ టెంపుల్స్ ఉంటాయి. ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా తీసుకోకుండా వాళ్లే బ్రహ్మాండంగా ఆ టెంపుల్స్ నిర్మిస్తారు. ధూప, దీప, నైవేద్యం మొదలైన నిత్య కైంకర్యాలు ఈ టెంపుల్స్‌లో నిర్వహిస్తారు. ధూపం, అగరుబత్తి, నూనె, టెంకాయలు మొదలైన వాటికి అవసరమైన ఖర్చును గిరిజన పూజారులే భరిస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధూప, దీప, నైవేద్యం స్కీమును ఈ గిరిజన టెంపుల్స్/పూజారులకు కూడా వర్తింపజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు రాములు నాయక్‌గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. వాళ్లు ఆహ్వానిస్తే నేను కూడా ఒక 20, 30 సభలకు వెళ్లాను. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆ డిమాండు ఉన్నది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారికి నివేదించే ప్రయత్నం చేస్తాం.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

**మిస్టర్ ఛైర్మన్:–** ఇప్పుడు గవర్నమెంటుకి పిటిషన్స్ ఇచ్చే వాళ్లుంటే ఇవ్వవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

## 2. పిటిషన్

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో రివైజ్డ్ నేషనల్ టి.బి. కంట్రోల్ ప్రోగ్రాము అమలు చేస్తున్నాం. ఈ ప్రోగ్రాము క్రింద కొంత మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను నియామకం చేశాం. దేశ వ్యాప్తంగా అమలవుతున్న ప్రోగ్రాము ఇది. వివిధ రాష్ట్రాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వారి వారి రాష్ట్రాలలో వారి వేతనాలు ఎప్పటికప్పుడు పెరుగుతూ వస్తున్నాయి. కానీ మన రాష్ట్రంలో పని చేస్తున్న ఈ కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెరగలేదు. మన రాష్ట్రంలో ఆయా ప్రభుత్వ శాఖలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెరిగాయి కాబట్టి తమ వేతనాలు కూడా పెంచాలని ఈ ప్రోగ్రాము క్రింద పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రభుత్వానికి పిటిషన్ సమర్పించాలని నన్ను కోరారు. దయచేసి ఈ పిటిషన్‌ను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు సమర్పించారు)

**మిస్టర్ ఛైర్మన్:–** టీ విరామం కొరకు సభను పదిహేను నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

(పదిహేను నిమిషాల 'టీ' విరామం కొరకు సభ ఉదయం 11.42 గంటలకు వాయిదా పడింది)

('టీ' విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.10గంటలకు పునఃప్రారంభమైంది.)

12.00 మ.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**మిస్టర్ ఛైర్మన్:–** పంట రుణ మాఫీ, పంటలకు మద్దతు ధర మరియు వ్యవసాయ అనుబంధ అంశాలపై నిన్న జరిగిన లఘు చర్చను కొనసాగించవలసిందిగా రామచంద్రరావు గారిని కోరుతున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, వ్యవసాయశాఖా మంత్రి గారు, సంబంధిత శాఖాధికారులు లేరు.

**మిస్టర్ ఛైర్మన్:–** అధికారులు కేబిన్‌లో ఉండి నోట్ చేసుకుంటున్నారు.

(ఈదశలో వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి) సభలోకి ప్రవేశించారు.)

## III. లఘు చర్చ

## "రుణ మాఫీ, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్ధతు ధర (ఎం.ఎస్.పి.), రైతుల ఇతర సమస్యలు మరియు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు''.

**శ్రీ యన్. రామచంద్రరావు:–** అధ్యక్షా, నేను మాట్లాడడం మొదలు పెట్టే ముందే మంత్రిగారు సభలోకి వచ్చారు. సంతోషం. ఈ ప్రభుత్వం గతంలో రైతులకు ఒక సలహా ఇచ్చింది. మీరు ఫలానా పంట వేసుకోండి, ఫలానా పంట వేసుకోవద్దని చెప్పిన విషయం మనకు గుర్తుంది. తెలంగాణాలో ప్రత్తి, వరి, మొక్కజొన్న, చెరకు, మిర్చి ప్రధానమైన పంటలు. రాష్ట్రంలో వర్షపాతం అన్ని జిల్లాలలో సమానంగా ఉండదు. కొన్ని చోట్ల ఎక్కువ వానలు పడతాయి, మరి కొన్ని చోట్ల తక్కువ పడతాయి. అధికారిక గణాంకాల ప్రకారం మేడ్చల్ జిల్లాలో మొన్న అత్యధిక వర్షపాతం నమోదైంది. అయితే మహబూబ్‌నగర్, మంచిర్యాల జిల్లాలలో తక్కువ వానలు పడ్డాయి. ఎక్కువ వానలు పడిన చోట పంట నష్టం జరిగింది, తక్కువ వానలు పడిన చోట నీటి అవసరం తీరక పంటలు నష్టపోయాయి. ఈ రకంగా రెండు విధాలా రైతులు నష్టపోయారు. గత మూడు సంవత్సరాల నుంచీ మనం ఈ అసెంబ్లీలో రైతులకు సంబంధించి చర్చిస్తున్నపుడు, ఇదే విషయాలపై చర్చిస్తున్నాం. ఆత్మహత్యలు, కనీస మద్దతు ధర.. మొదలైన వీటి మీదే చర్చిస్తున్నాం. అవే విషయాలను మనం ఇక్కడ రిపీట్ చేస్తున్నాం. ఈ షార్ట్ డిస్కషన్‌లో loan waiver గురించి చెప్పారు.

అధికారంలోకి వస్తే లక్ష రూపాయల వరకున్న రైతుల రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో టిఆర్‌యస్ పార్టీ తన ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష రూపాయల వరకున్న రైతు రుణాలను మూడు, నాలుగు దశలలో మాఫీ చేశారు. They have to do it. మ్యానిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చారు కాబట్టి it is mandatory on their part to waive the loans. రూ.16వేల కోట్లకు పైగా రైతు రుణాలను మాఫీ చేశామని పదే పదే చెబుతున్నారు. లక్ష రూపాయల వరకు నాలుగు విడతలలో మాఫీ చేసిన దాని వల్ల ఎంతవరకు రైతులు బాగు పడ్డారో చూడవలసిన అవసరం ఉంది. ఆ రుణ మాఫీలో వడ్డీని కూడా కలిపినట్లుగా బ్యాంకర్స్ ఇచ్చిన రశీదులున్నాయి.

పాసుపుస్తకాలు, కొత్త రుణాలకు సంబంధించి గందరగోళ పరిస్థితి ఉంది. ఎవరైతే సమయానికి కట్టారో వాళ్లకి కొత్త రుణాలు ఇస్తున్నారు, వాస్తవమే. రుణ మాఫీ చేయబడ్డ రైతులుకు మాత్రం కొత్త రుణాలు ఇవ్వడం లేదు. ఇందులో గందరగోళ పరిస్థితి ఉంది. కాబట్టి రైతుల సమస్యలపై ప్రభుత్వం ఆలోచించి, బ్యాంకర్స్‌కు, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఈమధ్య నేను గద్వాల్‌కు వెళ్లాను. అక్కడ అనేక ప్రాంతాలలో తిరిగాను. గద్వాల్ అన్నది సీడ్ బౌల్ ఆఫ్ తెలంగాణ. అక్కడ రకరకాల విత్తనాలు ప్రొడ్యూస్ చేస్తారు. ముఖ్యంగా అక్కడ పత్తి విత్తనాలకు సంబంధించి పెద్ద ఎత్తున మార్కెట్ ఉంది. ఆర్గనైజర్స్ ద్వారా ప్రైవేటు సీడ్ కంపెనీలు ఫైనాన్స్ ఇచ్చి పత్తి కమర్షియల్ క్రాప్ పండించడానికి కావలసిన విత్తనాన్ని అక్కడ పండిస్తున్నారు. పత్తి కమర్షియల్ క్రాప్ పండించే రైతులకు నష్టం వాటిల్లితే ఆదుకోవడానికి ఫసల్ బీమ యోజన స్కీము ఉంది. కానీ కమర్షియల్ క్రాప్ పండించడానికి అవసరమైన విత్తనాన్ని ప్రొడ్యూస్ చేస్తున్న రైతులకు ఎటువంటి సబ్సిడీ కానీ, రాయితీలు కానీ ప్రభుత్వం నుంచి రాలేదు. ఇక్కడ సీడ్ కంపెనీలు ఆర్గనైజర్స్ ద్వారా రైతులకు ప్రైవేటు ఫైనాన్స్ ఇచ్చి విత్తనాలు పండిస్తున్నారు. మొన్న వచ్చిన అకాల వర్షాల వల్ల 40 నుంచి 50 శాతం పంట నష్టపోవడం జరిగింది. గులాబి తెగులు సోకి పంట నష్టపోయారు. అక్కడ హైబ్రిడ్ సీడ్ ఉత్పత్తికి క్రాసింగ్ చేస్తారు, దానికి ఒక ప్రాసెస్ ఉంటుంది. ఆ పత్తి సీడును ఉత్పత్తి చేసే రైతులు ఈరోజు నష్టపోతున్నారు. అదొక సైకిల్. ఇన్ఫీరియర్ సీడ్ ఉత్పత్తి అయితే, ఆ సీడును ఇతర రైతులు తీసుకొని పోయి వేస్తారు, అప్పుడు ఇన్ఫీరియర్ క్వాలిటీ కాటన్, లేదా తక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి సీడ్ బౌల్ ఆఫ్ తెలంగాణ అని చెప్పుకుంటున్న గద్వాల్ ప్రాంతంలో పత్తి కమర్షియల్ క్రాప్‌కు అవసరమైన సీడును ఉత్పత్తి చేస్తున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఉంది. ఒక పత్తి విషయమే కాదు, వరి, మిర్చి తదితర పంటల విషయంలో కూడా చర్యలు తీసుకోవాలి. మనం సూచించిన విధంగా పత్తికి బదులు మిర్చి వేస్తే, మిర్చి ఉత్పత్తి ఎక్కువై వెంటనే మార్కెట్లో దాని ధర పడిపోతోంది.

ఇటువంటి పరిస్థితుల్లో రైతుకు ఇబ్బంది కలుగుతోంది. నిన్న మొన్న మనం మాట్లాడుకున్నాం. టమాటాకు ధర లేక రోడ్లమీద పారబోసిన సంఘటనలను మనం చూశాం. అలాగే ఉల్లికి సంబంధించి జరిగింది. సమయానికి వస్తే ధరలు పెరుగుతాయి కానీ అప్పుడు క్రాప్ తక్కువ వస్తుంది. దళారీ వ్యవస్థ వల్ల రైతులకిచ్చే ధర తక్కువగా ఉంటోంది. కానీ వినియోగదారుని వరకు వచ్చేసరికి ధర ఎక్కువ ఉంటుంది. రైతుల నుంచి కొనుగోలు చేసే ఈ మధ్య దళారీ వ్యవస్థ ఏదైతే ఉందో దాన్ని ప్రభుత్వం నియంత్రిస్తే రైతులకు ఎక్కడో ఒక చోట లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. కాటన్ కానీ, మిర్చీ గానీ ఏదైనా పంటను రైతు మార్కెట్ యార్డుకి తీసుకొచ్చినపుడు, ఈ దళారీల మూలంగా సరైన ధరను పొందలేకపోతున్నాడు, కాబట్టి ఈ దళారీ వ్యవస్థను నియంత్రించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను. రైతు ఒకటే మొత్తుకొంటున్నాడు, ఈరోజు మాకు పంట ఎక్కువ పండింది, ఎక్కువ పండినపుడు మాకు ధర ఉండడం లేదు, క్రాష్ అవుతోందనే విషయాన్ని చాలా మంది రైతులు చెబుతున్నారు. పంట పండకపోతే రైతు విలవిలపోతున్నాడు, మరొకవైపు పంట పండితే ధర లేక ఆ పంటంతా వృధా అవుతోంది. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో రైతు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టిసారించవలసిన అవసరం ఉంది.

కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక పథకాలు వచ్చాయి. గత సంవత్సరం ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి దాదాపు రూ.3వేల కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సహాయం కోరితే, అడిగినంత ఇవ్వకపోయినా రూ.791కోట్లను కేంద్రప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద ఇవ్వడం జరిగింది. కానీ రైతుల దగ్గరకు పోయినపుడు వాళ్లు చెబుతున్నదేమంటే – కేంద్ర ప్రభుత్వం పంపిన నిధుల్లోంచి మాకు ఎటువంటి సహాయం అందలేదని చాలా చోట్ల ఫిర్యాదులు వచ్చాయి. ఆ ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చిన తర్వాత మీరు రాష్ట్రంలో ఎంత మంది రైతులకు సహాయం చేశారు? కేంద్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద ఇచ్చిన రూ.791కోట్లు how it was utilised, దానికి సంబంధించి ప్రభుత్వం దగ్గర రికార్డులేమైనా ఉన్నాయా? ఎంత మంది రైతులకు ఇచ్చారు. అది డైవర్ట్ కాలేదని చెప్పడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ఆధారాలున్నాయా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

పాలీ హౌసెల గురించి మాట్లాడారు. చాలా సంతోషం, మోడ్రనైజేషన్ జరగాలి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో సాయిల్ హెల్త్ కాపాడడానికి గ్రీన్ హౌసెస్ ద్వారా, మోడ్రన్

టెక్నిక్స్ ద్వారా క్రాప్ డైవర్షన్ జరగవలసిన అవసరం ఉంది. పాలీ హౌస్‌ల ద్వారా ఎంత మంది రైతులకు మనం ట్రెయినింగ్ ఇచ్చాం, ఎంత మంది కొత్త రైతులను ఈ నెట్‌వర్క్‌లోకి తీసుకొచ్చాం, ఎంత మంది బాగు పడ్డారో చెప్పడానికి ప్రభుత్వం దగ్గర ఏవైనా స్టాటిస్టిక్స్ ఉన్నాయా? Modernization of agriculture జరగవలసిన అవసరం ఉంది.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, గౌరవనీయులు రామచంద్రరావు గారు మంచి మేధావి. ఈ మధ్య కాలంలో గౌరవనీయులు, వారి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ కేంద్రం ఇచ్చే పైసలను ఖర్చు పెట్టడంలేదని బాగా ప్రచారం చేస్తున్నారు. అది తప్పు. ఒక్క సింగిల్ పైసా కూడా కేంద్రం ఇచ్చే పైసల్లో డైవర్ట్ చేసే ప్రసక్తే లేదు.

12.20 మ. రెండవది, most of the welfare activities are implemented by the State Government only. మూడవది, దేశంలో వ్యవసాయమే ఆర్థిక వ్యవస్థకు మూలం. దీన్ని గొప్పగా చూసుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుంది అని నమ్ముతాం. ఇక్కడ మాట్లాడితే మేము క్లారిఫై చేస్తాం. కానీ సభల్లో రాష్ట్రం మీద ఏదైతే నెగెటివ్ ప్రచారం చేస్తున్నారో, అది మంచిది కాదు. వారు రూ.731 కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఆ రూ.731 కోట్లు డిస్ట్రిబ్యూషన్ కూడా చేయడమయింది. ఆ వివరాలిస్తాం. ఏదైనా కానీగాక, యుటిలిటీ సర్టిఫికేట్ లేకపోతే సింగిల్ పైసా కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వదు. ఎవరో తెలియని వాళ్లు మాట్లాడితే ఏమోగానీ, వారు విజ్ఞులు, మేథావులు. కాబట్టి, వారు అలాంటి మాటలు మాట్లాడకూడదు. ఎట్టి పరిస్థితుల్లో కూడ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చే ప్రతీ పైసాను కూడా ఖర్చుపెడుతుంది. కేంద్ర ప్రభుత్వం కంటే కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల పట్ల ఎక్కువ కన్సర్న్ ఉందని చెప్తున్నాను.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు:-** మంచిది. నేనుకూడా అందుకే కొంచెం జాగ్రత్తగానే చెప్పాను. రైతులు మాకు కంప్లైంట్ చేశారు. వారు ఖర్చు పెట్టారా? ఖర్చు పెడితే, ఏవిధంగా ఖర్చు పెట్టారో చెప్పమనండి. అంతేగానీ, మేము వారు ఖర్చు పెట్టలేదని అనడం లేదు. నేను ప్రశ్నించాను. అంతేగానీ కన్‌ఫర్మ్‌గా ఏమీ చెప్పడం లేదు. మంత్రిగారు దీనికి సమాధానం ఇస్తారని ఆశిస్తాను. కేంద్ర ప్రభుత్వ నిధులను సక్రమంగా ఖర్చు పెడితే మాకూ చాలా సంతోషమే.

కేంద్రం ప్రవేశ పెట్టిన 'ఫసల్ బీమా యోజన' రైతులకు చాలా మంచి పథకం. ఈ పథకం కింద రూ.102.00 కోట్లు విడుదల చేయడం జరిగింది. దానిలో 50 శాతం రాష్ట్రవాటా కూడా ఉంటుంది. ఆ పథకం గురించి ప్రచారం చేయడం జరిగిందా? ఎందుకంటే, రైతులకు ఇన్స్యూరెన్సు అనేది ఒక ప్రొటెక్షన్. గతంలో కేంద్రంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా ఫసల్ బీమాపై ఇంత శ్రద్ధ తీసుకున్నటువంటి పరిస్థితి కనబడలేదు. కానీ, మోదీగారి ప్రభుత్వం వచ్చిన తరువాత 'రైతుల ఆదాయం రెట్టింపు కావాలి, వారికి నష్టం జరిగితే అందుకు పరిహారాన్ని బీమా కంపెనీలు చెల్లించాల'నే ఉద్దేశ్యంతో, 'ఫసల్ బీమా యోజన' పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఈ పథకాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల రైతులు ఉపయోగించుకోవచ్చు.

ఈ పథకం అన్ని పంటలకూ వర్తించకపోవచ్చు. కానీ, పథకం వర్తించే పంటలు వేసిన రైతులైనా లాభపడాలి. దాని ఫలితాలను వారు తీసుకోవాలని భావిస్తున్నాను. 'ఫసల్ బీమా యోజన' గురించిన ప్రచారం చేయడం ద్వారా రాష్ట్రంలో ఉన్న 85 లక్షల మంది రైతుల్లోంచి ఎంతమంది రైతులను ఈ పథకం క్రిందకు తీసుకురావడం జరిగింది, ఏ బీమా కంపెనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు, ప్రీమియం చెల్లిస్తున్నారా అని ప్రశ్నిస్తూ, మేము పర్యటనలు చేస్తున్నప్పుడో, రైతులతో మేము ఎప్పుడైనా మాట్లాడుతున్నప్పుడో వాళ్ళు ఆవేదనతో మాకు చెప్తున్నటువంటి మాటలను, ఈ సభ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాం.

రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం అందరికీ చాలా బాధాకరం. ప్రభుత్వం కూడా దానిని అరికట్టాల్సిన అవసరముంది. అంకెల గురించి నేను ప్రస్తావించను. But, fact remains that suicides are being committed by the farmers for whatever may be the reasons. సామాజిక కారణాలు కావచ్చు, ఇంకేదైనా కావచ్చు. కానీ, కొన్ని ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు చెప్పిన కారణాలను నేను చెప్తాను గానీ, రాజకీయంగా మాట్లాడడం లేదు. ఇండియా టుడేలో వచ్చిన ఎన్‌జిఓ రిపోర్టు, ఇది నేను చెప్పేది కాదు. "In Telangana over three thousand farmers committed suicide in the State since its inception", Report says. "Over the last three months an astonishing number of 22 farmers committed suicide in Khammam and Bhadradri-Kothagudem Districts of Telangana – by Ashish

Pandey." This was reported in India Today on June 28, 2017. The Report says that "At a time when the State Government is calling itself the most farmer friendly government by implementing 100% crop loan waiver in Telangana, ground reality tells a different truth. Data prepared by NGO i.e. Raitu Swarajya Vedika reveals, whooping 3026 farmer suicides in newly formed State of Telangana since its inception. According to the NGO, which has been working alongside farmers in the State, there are 792 suicides in 2014, 1147 in 2015, 784 suicides in 2016 and between January and June this year there were 294 suicides in the State. Over the last three months an astonishing number of 22 farmers committed suicide. In Telangana farmers are usually involved with cotton, red gram and chilly cultivation. However, due to the bumper crop flooding markets, prices have fallen sharply. What made the situation for Telangana farmers worse is that in 2014 cotton farmers of the State switched to growing chilly after cotton prices crashed. However, with the market yard being filled with bumper crop, chilly prices have fallen as well."

ఇంతకు ముందు కూడా చెప్పాను. ఏదైనా పంటను ఎక్కువగా పండిస్తే, దానికి మార్కెట్ ఉండదు. కాబట్టి, మార్కెట్ నియంత్రణ కూడా చేయాల్సిన అవసరముంది. ప్రత్తి విషయంలో, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సి.సి.ఐ. కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వాళ్ళు కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతం వంటి కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. వాళ్ళు ఏ రేటుకి తీసుకున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు, ఆ ప్రత్తి రైతుకు బోనస్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇస్తున్నారని కాదు, ఇవ్వాలని కాదు. ఇచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుందని మా ఆలోచన. ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రం అని నేను చెప్పను. కానీ, మన రాష్ట్రం 'farmer friendly State' అని చెప్పుకుంటున్నాము కాబట్టి, మనమైనా రైతులకు బోనస్ ఇస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ఈ విషయమై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుంది.

ప్యాడీ మరియు ఇతర పంటలకు కనీస మద్దతు ధరను అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగినంత వరకు చేస్తే బాగుంటుంది. కేంద్రప్రభుత్వ కార్యక్రమాల్లో, ఎరువులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సహకరించింది. 'నీమ్ కోటెడ్ యూరియా' విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం సహకరించింది. ఆ విషయంలో ఎటువంటి సందేహం లేదు. ఇరిగేషన్ పథకాలకు సంబంధించిన 'ప్రధానమంత్రి సంచాయి యోజన' ద్వారా అనేక ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. ముఖ్యంగా దామరచర్ల ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టుకు పర్మిషన్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులకు కరెంటు విషయంలో గానీ, నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో గానీ కేంద్ర ప్రభుత్వం నుండి అనేక సహాయ సహకారాలు అందుతున్నాయి. మేము కూడా బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీగా కేంద్ర ప్రభుత్వంలో ఉన్నాం. రాష్ట్రంలో కూడా బాధ్యతగా ఫీల్ అవుతున్నాం కాబట్టి, రైతుల కోసమని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు అన్నీ కూడా రైతుల వద్దకు పోవాలనే ఆవేదన మా దగ్గర ఉంది. నేను రైతు విషయంలో రాజకీయాలు వద్దని కోరుతున్నాను. రైతు బాగు పడాలనేది అందరి కోరిక.

ఇందాక గౌరవ ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతీ పైసాను మేము సక్రమంగా ఖర్చు చేస్తున్నాం అని చెప్పారు. మంచిది. చాలా మంచిది. We are very happy with it. మీరు ఉపయోగిస్తున్నారు. మీరు ఉపయోగించడం లేదు అని చెప్పడం లేదు. కేంద్ర నిధులు ఏమైనా దారిమళ్ళుతున్నాయా అని అడుగుతున్నాం గానీ, దారిమళ్ళకపోతే ఇంకా మంచిది. రైతుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిమీదా ఉంది. ముఖ్యంగా రైతుకు భరోసా కల్పించాల్సిన అవసరవుంది. రైతు పంటను నష్టపోయినప్పుడు వారికి నష్టపరిహారం చెల్లించడం ద్వారా, ఆ రైతు ఆత్మహత్య దిశగా పోకుండా మనమందరం కూడా బాధ్యత తీసుకోవాలి. Farmers have to be counselled against committing suicide. రైతు ఆత్మహత్య దిశగా పోకుండా చూసుకోవడం అన్ని ప్రభుత్వాల, రాజకీయ పార్టీల బాధ్యత. ఆత్మహత్యలను రాజకీయంగా తీసుకోవడం పొరపాటే. రైతు ఆత్మహత్య దిశగా పోకుండా ఎటువంటి వెల్ఫేర్ స్కీమ్స్ తీసుకురావాలనే విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. ఆ వెల్ఫేర్ స్కీమ్స్ అన్నీ కూడా రైతులకు అందాలి అని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): شکریہ صاحب! آپ نے مجھے کسانوں کے مسائل پر بات کرنے کا موقع دیا۔ چند چیزیں میں آپ کے ذریعہ منسٹر صاحب سے بتانا چاہتا ہوں کہ تلنگانہ میں پچھلی حکومتوں نے Irrigation کو ignore کیا تھا اور کسانوں کی بھلائی کے لئے جو اسکیمس یہاں پر Implement ہونا تھا وہ نہیں ہو سکے۔ اس کی وجہ سے تلنگانہ میں Farming Sector بننے تک اس کے ساتھ نا انصافی ہوتی رہی۔ اس کا نتیجہ یہ ہوا کہ ایک سے دو سال تک کسانوں کی خودکشیوں کا سلسلہ چلتا رہا اور جب تلنگانہ گورنمنٹ نے اس کو Multi pronged strategy بنا کر کسانوں کے پرابلمس کو tackle کرنا شروع کیا تو کسانوں کے حالات بڑی حد تک سدھرنے لگی۔ ایک اور بات یہ ہے کہ یہاں پر بارش برابر نہیں ہوئی اور Deficit Rainfall رہا۔ اس سال اچھی بارش رہی۔ چھ دنوں میں تو بارش excess ہوئی ہے اور اٹھارہ دنوں کے اندر بارش نارمل رہی ہے اور صرف سات دنوں کی حد تک ہی Deficit رہا ہے۔ اس طرح اسٹیٹ میں مجموعی طور پر بارش اچھی ہوئی ہے۔ فی وقت موسم خریف کی کاشت کا Normal area ہے اندازہ کے مطابق 90% کاشت ہوئی ہے۔ اور دوسری بات یہ ہے کہ پچھلے Sugar Cane جیسے Crops زیادہ ہوا کرتی تھی مگر اب تلنگانہ میں Cotton کا Production زیادہ ہے۔ اس سال خریف میں تقریباً 19 lakhs hectares اور 50 lakhs Cotton Accers کی فصل کو بویا گیا ہے۔ Paddy، 7.75 lakhs hectares ہے۔ Cotton کا Normal Area رہتا تھا، اس میں جاریہ سال 114 کی تجارت ہوئی ہے Cotton۔ پچھلے سال میں Turmeric, Red Gram, Chilli کی قیمتیں گری تھیں۔ اس کی وجہ سے Cotton کی کاشت کے لئے زیادہ سے زیادہ کسان اس کی Farming شروع کئے۔ اس کے نتیجہ میں یہ ہوا ہے کہ اب کی مرتبہ Bumper Crop Cotton کا آئے گا دسہرے کے بعد Agriculture Market میں کسان Cotton کو فروخت کرنے کیلئے لانا شروع کر رہے ہیں مگر اس میں Central Government کا رول رہتا ہے۔ Cotton Corporation of India کے تحت Central Government کو یہ چاہئے کہ وہ زیادہ سے زیادہ Procurement Centers کھولیں تا کہ جو بھی Private traders رہتے ہیں وہ Cotton Farmers کا استحصال کر نہ سکیں۔ Cropping year شروع ہونے سے پہلے MSP Central Government Announce کرتی ہے اس کیلئے Recommend کیا جاتا ہے۔ سات ہزار تک production اور Cotton Farmers ہیں اُن کے لئے طئے کردہ اقل ترین امدادی قیمت کافی نہیں ہے، میں یہ چاہتا ہوں کہ اس میں اسٹیٹ گورنمنٹ، سنٹرل گورنمنٹ سے مسئلہ کو رجوع کرے اور اُن سے یہ کہے کہ اس کو revise کرے اور اس کو زیادہ کیجئے۔ صاحب Maize کا بھی production زیادہ ہوا ہے۔ اس کی بھی قیمتیں گری ہوئی ہیں۔ میں یہ چاہتا ہوں کہ ریاستی حکومت Maize کے زیادہ سے زیادہ production centers کھولے۔ Maize اور ان کو minimum price دیا جائے۔ ساتھ ہی ساتھ تشکیل تلنگانہ کے بعد ٹی آر ایس گورنمنٹ برسر اقتدار آئی اس نے اپنی حکومت میں پانچ چیزوں پر فوکس کیا۔ ایک یہ ہے کہ Crops کے لئے Irrigation water supply انتظام کرنے کی کوشش کی گئی ہے۔ پھر دوسرا زرعی اغراض کیلئے Quality power کی supply کرنے کی کوشیش کی جاری ہے۔ تیسرا High yielding seeds کی supply کی کوشش، چوتھا Cost of Farming کو reduce کرنے اور پانچواں کسانوں کو minimum support prices دلانے کی کوشش کی گئی ہے تو اس کے لئے میں تلنگانہ گورنمنٹ کو Complement کرتا ہوں یہ پانچویں issues کے اوپر Focus کرے، آپ کی یہ کوشش رہی ہے کہ پانچ چیزوں کو ٹھیک کیا جائے۔ اس کے لئے Remodeling Projcets ہوئے ہیں جیسا کہ Kaleshwaram Project، Chevella, Rangareddy کا جو Project ہے۔ میں یہ سمجھتا ہوں کہ آپ کو Irrigation facility ایک دو سال کہ اندر پورے ایک کروڑ acres کو Irrigation facility ملے گی، اور اس کیساتھ ساتھ تلنگانہ بننے کے چھ مہینے تک power crisis رہا مگر اس کے بعد تین سال میں Power کے problem کو Sortout کرلیا گیا، اور کسانوں کو جتنا چاہے power مل رہا ہے اور زیادہ سے زیادہ siwing operations ہو رہا ہے اس سے زیادہ سے زیادہ Crop Harvesting ہو رہی ہے۔ مشن کاکتیہ کے تحت 20 ہزار Irrigation Tanks مرمت ہوئی ہے، اور ماباقی کی بھی مرمت ہونے والی ہے۔ سی ایم صاحب نے جو Announce کیا تھا اس کو full fill کیا گیا۔ سولہ ہزار کروڑ روپئے فارمرس کے لونس کی معافی کا جو promise کیا گیا تھا چار سال کے عرصہ میں چار قسطوں میں ایک لاکھ کسانوں کے Crop lones کی معافی عمل میں لائی گئی، اور جب یہ مسئلہ دوسرے ہاوز میں discussion میں آیا تو یہ مطالبہ ہو رہا تھا کہ سود معاف کیا جائے۔ میں یہ سمجھتا ہوں کہ چیف منسٹر صاحب سود کے تعلق سے جو assurance دیئے ہیں، اس پر سود بھی معاف ہو جائے گا۔ آئندہ فصل کے سال سے آٹھ ہزار روپئے دو Phases میں کسانوں کو فی کس ایکڑ 4 ہزار روپئے کے حساب سے Subsidy کملے گی یہ بہت اچھی اسکیم ہے، اس کا ہم welcome کرتے ہیں اور یہ مانگ کرتے ہیں کہ کسانوں کے جو مسائل ہیں اس کو utmost priority دیتے ہوئے حل کیجئے جس کے بعد ان کو کسی قسم کی دشواری نہ ہو۔ شکریہ!

(HON'BLE DEPUTY CHAIRMAN IS ON THE CHAIR)

**శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు (స్థానిక సంస్థలు – కరీంనగర్)**:- అధ్యక్షా, పంట రుణమాఫీ, పంటలకు మద్దతు ధర మరియు వ్యవసాయ అనుబంధ అంశాలపై లఘుచర్చలో పాల్గొనడానికి అవకాశమిచ్చినటువంటి మీకు నా ధన్యవాదాలు. వ్యవసాయం యొక్క ప్రాధాన్యతను, ఆవశ్యకతను గుర్తించి ఈ అంశాన్ని చర్చకు అనుమతించినటువంటి మీకు కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

వ్యవసాయమనేది చాలా ప్రధానమైనటువంటి అంశం. ఒక రాష్ట్ర ఆర్థికాభివృద్ధి గానీ, దేశం యొక్క ఆర్థికాభివృద్ధి గానీ, గ్రామాల ఆర్థికాభివృద్ధి వ్యవస్థ మొత్తం ఈ వ్యవసాయం

మీదనే ఆధారపడి ఉన్నది. మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్వయంగా రైతు. అదేవిధంగా రైతుల యొక్క కష్టసుఖాలు చూసినటువంటి వ్యక్తి వారు. 14 సంవత్సరాల పాటు తెలంగాణ ఉద్యమం జరుగుతున్నటువంటి రోజుల్లో, గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు, రైతుల కష్టాలను, రైతుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన అనుభవంతో, ఆనాడు అనేక సభల్లో వారు ఒక నినాదాన్ని ఇచ్చారు.

12.40 మ. అధ్యక్షా, **ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదు – రైతు ఏడ్చిన రాజ్యం రాణించదు**" అనేవారు. రైతులు జాతికి అన్నం పెట్టే అన్నదాతలు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, గజ గజ వణికే చలిలో వణికిపోతూ ఒళ్లు దాచుకోకుండా పని చేస్తూ పంటకు సృష్టికర్త అవుతాడు రైతు. మానవాళి మనుగడకు మూలాధారం రైతు. సమస్త మానవాళికి ఆహారాన్ని అందించే మూల పురుషుడు రైతు. అలాంటి రైతును ఆదుకున్నప్పుడే, అలాంటి రైతు పచ్చగా ఉన్నప్పుడే ఈ రాష్ట్రం, ఈ దేశం పచ్చగా ఉంటుందని చెప్పి ఆలోచించి ఆ రైతులకి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రవేశపెట్టడం జరిగింది.

ఏ రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ మూల రంగం అభివృద్ధి చెందకుండా ఆ రాష్ట్రం గానీ, ఆ దేశం గానీ ఆర్థికాభివృద్ధి సాధించదు. మన రాష్ట్రంలో, దేశంలో ఇప్పటికీ వ్యవసాయమే మూల రంగం. ఎందుకంటే, ఎక్కువమంది ప్రజలు ఏ రంగంమీదనైతే ఆధారపడి జీవిస్తారో, ఏ రంగాన్ని జీవనోపాధిగా ఎంచుకుంటారో అది ఆ రాష్ట్రం యొక్క, దేశం యొక్క మూల రంగం అవుతుంది. మనదగ్గర వ్యవసాయం మూల రంగం.

వ్యవసాయం అభివృద్ధి చెందకుండా, వ్యవసాయ అనుబంధం అయినటువంటి పాడి పరిశ్రమ, పౌల్ట్రీ పరిశ్రమ మత్స్య పరిశ్రమ, హార్టీ కల్చర్ ఇలాంటి అనుబంధ రంగాలు అభివృద్ధి చెందకుండా గ్రామ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడదనే భావనతో గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యవసాయానికి పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. మొత్తం బడ్జెట్‌లో రూ.25,000కోట్లు ఒక వ్యవసాయ రంగానికే కేటాయించడమంటే, ప్రణాళికా వ్యయం రంగంలో దాదాపు మూడవ వంతు నిధుల వ్యయం వ్యవసాయానికి కేటాయించడం మామూలు విషయం కాదు. ఒక లక్ష కోట్ల రూపాయలతో రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించడానికి పూనుకోవడమంటే వ్యవసాయం మీద, రైతుల మీద ఉన్న మమకారం ఏమిటో దీనినిబట్టి మనం అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణలో వ్యవసాయం అనేది వ్యాపారం కాదు. వ్యవసాయం అనేది తెలంగాణలో ఒక జీవన విధానం, ఒక జీవన సరళి, మన సంస్కృతిలో ఒక భాగం. అలాంటి వ్యవసాయం అనేది సీమాంధ్రులు వచ్చిన తరువాత వ్యాపారాత్మకంగా మారింది. దానికి వ్యాపార ధోరణులు అలవడి, పత్తిని వేయడం ద్వారా మన వాతావరణానికి అనుకూలంగా లేని పరిస్థితుల్లో, మన భూములు దానికి అనుకూలంగా లేని పరిస్థితుల్లో పత్తి వేసి దానిమీద అధిక పెట్టుబడులు పెట్టి ఆ పంట దిగుబడి రాక, వచ్చినా కూడా సరైనటువంటి ధర రాక అనేకమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నటువంటి పరిస్థితులను మనం చూశాం. జాతికి అన్నం పెట్టేటువంటి రైతుల పట్ల గత పాలకులు అనుసరించినటువంటి తీవ్ర నిర్లక్ష్య విధానం వల్ల వారి బ్రతుకు ఛిద్రమైంది. రైతుల బ్రతుకు ఆత్మహత్యల దారిలో పయనించింది.

వ్యవసాయం అంటే, భూమిని దున్ని పంటను పండించడం మాత్రమే కాదు. దాని అనుబంధ రంగాలైనటువంటి పాడి పరిశ్రమ, పౌల్ట్రీ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, హార్టీ కల్చర్ అదేరకంగా ఇతరత్రా చేతి, కుల వృత్తులను పెంచి పోషించినప్పుడే అదంతా కూడా వ్యవసాయం అవుతుంది. వ్యవసాయమంటే ప్రాధాన్యతను ఇచ్చే దృక్పథం ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారు కునుకనే గొర్లను పెంచడానికి పథకాలు, మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయడానికి రూ.5వేల కోట్లు కేటాయించి ఈ రకంగా మొత్తం వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

పూర్వకాలంలో వ్యవసాయం వ్యాపారంగా లేదు. ఆనాడు వ్యవసాయం చేసే వారికే సమాజంలో గొప్ప గౌరవం ఉండేది. ఎప్పుడు కూడా ఆనాడు వ్యవసాయ ఉత్పత్తులను డబ్బు కొరకు అమ్ముకున్న పరిస్థితులు లేవు. వస్తు మార్పిడితోనే ఆనాడు జీవనం కొనసాగించారు. ఆరోజుల్లో "**వ్యవసాయం ఉత్తమం, వ్యాపారం మధ్యమం, ఉద్యోగం అధమం**" అనేటటువంటి సామెత ఉండేది. అలాంటి ఉత్తమం అయినటువంటి అన్నదాత గత పాలకులు అనుసరించినటువంటి స్వార్థపూరిత రాజకీయాల వల్ల అడుక్కునే పరిస్థితికి రావడం జరిగింది.

రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని అంటున్నారు. రైతుల ఆత్మహత్యలకు ఒకనెలలో, రెండు నెలలో,

ఒక సంవత్సరంలో వచ్చిన పరిస్థితులు కారణం కాదు. గత నలభై, యాభై సంవత్సరాల నుండి ప్రధానమైన ఈ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల, ఆ రైతులను ఆదుకోకపోవడం వలన, ఆ రైతులకు సరైన విధానాలను రూపొందించకపోవడం వలన రైతులు ఆత్మహత్య బాటలు పట్టారు. హైకోర్టులో కేసు వేసినప్పుడు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని చెప్పి పిటిషనర్ వాదించినప్పుడు హైకోర్టు రైతుల ఆత్మహత్యలు అర్ధరాత్రో, ఒకరోజో జరిగే పరిస్థితుల వల్ల సంభవించేవి కావు. గతంలో అనుసరించిన విధానాలవల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందుకే తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని వ్యాఖ్యానించింది.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా):-** అధ్యక్షా, రికార్డును స్ట్రెయిట్ చేయాలి. గత పాలకులు, గత విధానాల వల్ల అంటే ఎట్లా... ఇప్పుడు రైతు ఇబ్బందులలో ఉన్నాడు. మంచి లాభాలు రావాలి. వారిని ఆత్మహత్యల నుండి కాపాడడానికి ఒక మంచి మెస్సేజ్ పోవాలి. కానీ, ఇదేమిటి అధ్యక్షా?

(అంతరాయం)

**శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు:-** అధ్యక్షా, గతం లేకుండా వర్తమానం లేదు, వర్తమానం లేకుండా భవిష్యత్తు లేదు. మాట్లాడాల్సి వచ్చినప్పుడు తప్పకుండా గత పరిస్థితులను, ప్రస్తుత పరిస్థితులను, రాబోయేటటువంటి పరిస్థితులను బేరీజు వేసుకొని నిర్మాణాత్మకంగా మాట్లాడడం జరుగుతుంది. గతం లేకుండా ఏ విషయం ఎప్పుడూ రాదు. అది గౌరవ సభ్యులు(శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిని ఉద్దేశించి) గమనించాలి. ఎప్పుడూ కూడా గత చరిత్ర లేకుండా వర్తమానం లేదు, వర్తమానం లేకుండా భవిష్యత్తు లేదు.

(అంతరాయం)

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా):-** అధ్యక్షా, గౌరవ ఎల్ఓపి గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతున్నారు. మైకు ఇవ్వండి.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** అధ్యక్షా, హైకోర్టు విషయాన్ని ప్రస్తావించారు. హైకోర్టు ఆర్డర్ ఇచ్చిందంటే, హైకోర్టు సింగిల్ బెంచా? హైకోర్టు డివిజన్ బెంచా? ధర్మాసనం బెంచా? ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు. హైకోర్టు జడ్జిమెంట్‌ని కోట్ చేసినప్పుడు దయచేసి ఆ నకలు ఛైర్మన్ గారికి ఇవ్వాలి. లేదంటే గౌరవ సభ్యులు మాట్లాడిన మాటలు రికార్డుల నుండి తొలగించండి. ఎందుకంటే, He mentioned the High Court Judgment. ఆ జడ్జిమెంట్ తమరికి ఇస్తే, మాకు కూడా ఒక కాపీ పంపించండి. మేము కూడా చూస్తాం.

**శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు:-** అధ్యక్షా, గౌరవ ఎల్ఓపి గారు సీనియర్ నాయకులు, వారు నాలుగైదు పోర్ట్‌ఫోలియోలు నిర్వహించినటువంటి వ్యక్తి. కాని నేను చెప్పేది మొత్తం కాకముందే మధ్యలో లేచి హైకోర్టు సింగిల్ బెంచా? హైకోర్టు డివిజన్ బెంచా? ధర్మాసనం బెంచా? ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు అని అడుగుతున్నారు. పిటిషనర్ తరపున ఆర్గ్యుమెంట్ చేసిన సమయంలో రైతుల ఆత్మహత్యలు ఒకే ఒక రోజున జరిగేటివి కావు. వీటికి 40, 50 సంవత్సరాల పరిస్థిలు తోడై జరుగుతుంటవి, ఒకేరోజు జరిగేటివి కావు అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నప్పుడు, దేశంలోపల అంతటా కూడా రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. తెలంగాణలో జరుగుతున్నటువంటి రైతుల ఆత్మహత్యలను ఎందుకు హైలైట్ చేసి చూపిస్తున్నారని ఆర్గ్యుమెంట్ సమయంలో జడ్జి వ్యాఖ్యానించారు. జడ్జిమెంట్ ఇవ్వడం కాదు. వ్యాఖ్యానించిన దానిని ఇక్కడ ప్రస్తావిస్తున్నాను.

రైతుల ఆత్మహత్యలు తెలంగాణ వచ్చాక, ఈ రెండు మూడు ఏండ్లలోనే జరుగుతున్నట్లు, అంతకుముందు రైతులందరూ బ్రహ్మాండంగా జీవనాన్ని కొనసాగించినట్లు, మద్దతు ధరలు బాగున్నట్లు, సౌకర్యాలు బాగా కల్పించినట్లు, నీటి సౌకర్యాలు కల్పించినట్లు, ప్రాజెక్టులు నిర్మించినట్లు, రైతులందరూ సుభిక్షంగా ఉంటే ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర సమితి వచ్చినాకనే మొత్తం ఆత్మహత్యలు జరుగుతున్నట్లు మాట్లాడడం సరైంది కాదు.

నేను ఇప్పుడు, అంతకుముందు ఉన్నటువంటి వ్యవసాయం యొక్క ప్రాధాన్యతను చెబుతున్నాను. ఆనాడు రైతులు తాము బ్రతకడానికి ఆహార వస్తువులు ఉత్పత్తి చేసుకుంటూ, ఇతరులకు ఆహారాన్ని అందించేటటువంటి పరిస్థితి ఉండేది. ఆనాడు రైతులు వ్యవసాయంతోపాటు గొర్లు, బర్లు, ఆవులు, మేకలు, కోళ్లు పెంచుకుంటూ, కూరగాయలు పండించుకొంటూ పంటలు పండించేటటువంటి పరిస్థితి ఉండేది. రాను, రాను సీమాంధ్ర పాలకుల వల్ల, ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయానికి ప్రాధాన్యతనివ్వలేదు.

అందుకనే, ఈరోజు స్వయంగా రైతుల యొక్క కష్టసుఖాలు తెలిసినటువంటి వ్యక్తిగా, స్వయంగా రైతు అయినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ వ్యవసాయాన్ని తీర్చిదిద్దాలి, వ్యవసాయంలో విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో వ్యవసాయాన్ని అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే దానికి అనుబంధ రంగాలైనటువంటి అనేక వృత్తులను కూడా అభివృద్ధి పరుస్తున్నారనేటటువంటి విషయాన్ని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గతంలో వ్యవసాయం దండుగ అని అన్నవారున్నారు. ఉచిత విద్యుత్‌ను ఇస్తే బట్టలు ఆరేయడానికి తీగలు ఉపయోగపడతాయని అన్నారు. దాని తరువాత రాళ్లతో కొట్టించిన వారున్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించమని అడిగితే నిర్ధాక్షిణ్యంగా కాల్పులు జరిపి రైతులను చంపిన వారున్నారు. ఇవన్నీ చరిత్రలో ఉన్నాయి. నేను వాటి జోలికి వెళ్లడం లేదు. ప్రతిపక్షనాయకులు పాత విషయాలు తీస్తే, మేము కూడా గతం గురించి మాట్లాడవలసి వస్తున్నది. ఈ ప్రభుత్వం రైతుల పట్ల ఎంత కన్‌సర్న్‌తో ఉన్నది, వ్యవసాయాన్ని ఎంతటి దార్శనికతతో అభివృద్ధి పరుస్తున్నదనే విషయాన్ని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

రైతులు ఆశించే స్థాయినుండి శాసించే స్థాయికి రావాలని, రైతులు పండించే పంటకు వారే వారి పంట ధరను నిర్ణయించే హక్కు ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావిస్తూ ఈరోజు రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేస్తున్నారు. ఎందుకంటే, దేశంలో ఉద్యోగస్తులకు సంఘాలున్నాయి, కార్మికులకు, వృత్తులకు, కులాలకు ఇతరత్రా అందరికీ సంఘాలున్నాయి. కానీ, ఒక రైతులకు సంఘాలు లేవు. రైతులు అందరూ కలిసి ఒకేచోట పని చేయరు. ఎవరి పొలంలో వారే పని చేసుకుంటూ ఉంటారు. వాళ్లలో ఐకమత్యం ఉండదు, వారు అసంఘటితంగా ఉన్నారు. అసంఘటితంగా ఉన్నటువంటి రైతులను సంఘటిత పరచి వారిని ఒక గొప్ప శక్తిమంతులుగా, ఐకమత్యంగా తీర్చిదిద్దడానికి వారి కొరకు రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రామాల్లో భూమి కలిగి ఉండి, వ్యవసాయం చేస్తూ, ఆ గ్రామాల్లో ఉండేటటువంటి వారిని ఈ రైతు సమన్వయ సమితుల్లో సభ్యులుగా తీసుకొని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేయడం జరిగింది. రైతు సమన్వయ సమితులు ఏర్పాటు అనేది వ్యవసాయంలో ఒక విప్లవాత్మకమైనటువంటి మార్పు, విప్లవాత్మకమైనటువంటి ఆలోచన. ఈ రైతు సమన్వయ సమితులు గ్రామాల్లో ఉన్నటువంటి వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా భూసారాన్ని పరీక్షచేసించి, ఎప్పుడెప్పుడు ఏ, ఏ భూముల్లో ఏ, ఏ పంటలు వేయాలో రైతులకు తెలియజేస్తాయి. అంతే కాకుండా మార్కెట్ సౌకర్యాలు కల్పించి, వారికి పండే పంట ధరను కూడా సమన్వయ సమితులే నిర్ణయిస్తాయి. ఇలా రైతులను అన్ని రకాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

గతంలో 1,112 వ్యవసాయ విస్తరణ అధికారులుంటే, టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడినాక అదనంగా 1,000మంది వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించింది. ఐదు వేల జనాభాకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించి, వారిద్వారా రైతులందరినీ సమన్వయ పరిచి మండలంలో రైతు సమన్వయ సమితి కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడినుండి వ్యవసాయాన్ని సమీక్ష చేయడానికి అటువంటి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది.

రైతుకు పెట్టుబడి అనేది చాలా ముఖ్యం. ఆ పెట్టుబడి కొరకు రైతులు వారి బంగారాన్ని కుదువ పెట్టడం, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గరకు పోయి అధిక వడ్డీలకు అప్పులు తీసుకోవడం, తిరిగి పంట రాగానే వారి కళ్లంలోనే ఆ పంటను అప్పులు తీసుకున్న వడ్డీవ్యాపారస్తులకు అమ్ముకోవడం, మళ్లీ ఇంకో పంటకి మళ్లీ రైతు అప్పుకు వెళ్లడం. ఇలా రైతు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి, అప్పుల్లోనే చనిపోయే పరిస్థితుల నుండి రైతులను కాపాడడం కోసం పెట్టుబడిని అందించాలనే ఆలోచనతో ఈ రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో రైతులు కనపడని అదృష్టాన్ని, కాయకష్టాన్ని నమ్ముకొని బ్రతికినటువంటి వారు. ఈరోజు కనపడే అదృష్టాన్ని అనేక రకాల సౌకర్యాలతోటి వ్యవసాయాన్ని ఒక పండుగలాగా చేసుకొంటూ రైతులు ఈరోజు చాలా ఆనందంగా ఉన్నారు.

ఎకరానికి ఒక పంటకు నాలుగువేల రూపాయల చొప్పున, రెండు పంటలకు ఎనిమిది వేల రూపాయల చొప్పున పెట్టుబడిని అందిస్తున్నటువంటి మొట్టమొదటిరైతు బాంధవుడు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. వీటన్నింటిని గమనించాలి, అర్థం చేసుకోవాలి. వీటిని అర్థం చేసుకోకుండా రొటీన్‌గా మాట్లాడనీయకుండా, మాట్లాడే విషయాలను

తెలుసుకోకుండా రొటీన్ వాదనలతోటి ఎలాంటి అవుట్‌పుట్ రాదు.

వ్యవసాయానికి ప్రధానమైనటువంటి వనరులు విద్యుత్తు, సాగునీరు, పెట్టుబడి. మనకు గోదావరి నీరు వస్తున్నప్పటికీ, బొగ్గుతో విద్యుత్తును తయారు చేసుకున్నప్పటికీ మనం బిచ్చగాళ్లుగా అడుక్కునేటువంటి పరిస్థితులు ఉండేవి. ఈరోజు కరెంటు పోతే వార్త, ఆనాడు కరెంటు ఉంటే వార్త. పేలిపోయినటువంటి ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిపోయినటువంటి మోటార్లు ఉన్నవి, పంటలు ఎండిపోయినటువంటి, అన్నదాతలు వలసలు పోయినటువంటి పరిస్థితులున్నాయి. కృష్ణా, గోదావరి నదులు ఈ ప్రాంతం మీదుగా 70శాతం పారుతూ ఉంటే, ఒక్క నీటి చుక్క కూడా ఇటు మరలించకుండా చెరువులను కూడా మాయం చేసి ఆనాడు రైతుల పరిస్థితులను ఏవిధంగా దిగజార్చారో అదంతా చరిత్రే. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఉదహరించకుండానే మాట్లాడుతారా అధ్యక్షా! అలాగే చెరువుల ద్వారా 265టిఎంసిల నీటిని వాడుకోడానికి బచావత్ ట్రైబ్యునల్ అనుమతినిచ్చింది. ఆ 265టిఎంసిల నీటిని చెరువుల ద్వారా నింపుకొని వాడుకొని ఉంటే రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు కాదు. వ్యవసాయం సుసంపన్నంగా ఉండేది.

1.00 మ. లక్షచెరువులు ఉంటే అందులో నలభైవేల చెరువులు ప్లాట్లుగా మారిపోయాయి. వ్యవసాయ రంగం మీద చర్చ జరుగుతున్నప్పుడు సభ ద్వారా ప్రజలకు మెస్సేజ్ పోతుంటుంది, ప్రజలు వింటుంటారు, చూస్తుంటారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం. గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు రైతు బాంధవుడు. రైతుల కష్ట, సుఖాల గురించి తెలిసిన వ్యక్తి. ఇవ్వాళ వ్యవసాయమే మనకు ఆర్థిక వనరు. కాబట్టి వ్యవసాయాన్ని ఆదుకోవాలి. ఒక పండుగలాగా చేయాలి. రైతుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా వారి జీవితాలు తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో లక్ష కోట్ల రూపాయలతో ప్రాజెక్టుల నిర్మాణం చేసి, రూ.25,000 కోట్లతో విద్యుత్ అందిస్తూ, చెరువుల నిర్మాణం చేసి, మార్కెట్ కమిటీలు, 40 సంవత్సరాల లోపల 4,004 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములు ఉంటే, మూడున్నర సంవత్సరాల లోపలే 18 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములను నిర్మించడం జరిగింది. అందులో రైతులు ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి రూ.75,000 నుంచి రూ.2.00 లక్షల వరకు ఋణాన్ని ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

**శ్రీమతి ఆకుల లలిత (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు రైతులను ఏ విధంగానూ, ఆదుకోలేదని చెప్పారు. వారు గుర్తుంచుకోవాలి. ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే. ఏకకాలంలో రైతులకు ఋణ మాఫీ చేసింది కూడా మా కాంగ్రెస్ ప్రభుత్వమే.

(అంతరాయం)

ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఋణ మాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఇవ్వాళ రైతులకు ఋణమాఫీ చేస్తున్నామని అంటున్నారు. ఎక్కడ చేశారు? బ్యాంకుల ఖాతాలో పాస్‌బుక్‌లు ఉండిపోయి, ఇవ్వాళ ఖరీఫ్‌లో ఋణాలు తీసుకోకుండా చేశారు. రైతులు మన దేశానికి వెన్నెముక లాంటివారని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. అసలు వెన్నెముకే లేకపోతే దేశం నిలబడదు. గత ప్రభుత్వాలు ఏమి చేశాయి, ఈ ప్రభుత్వం ఏమి చేస్తోందనేది ప్రజలు గమనిస్తున్నారు.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (మైక్ లేకుండా) (శాసనసభ నియోజకవర్గం):-** అధ్యక్షా, అందుకే మమ్ములను ఇక్కడ కూర్చోబెట్టారు, వారిని అక్కడ కూర్చోబెట్టారు.

**శ్రీమతి ఆకుల లలిత:-** అధ్యక్షా, ఇవ్వాళ వారిని ప్రజలు అక్కడ కూర్చోబెట్టారు. 2019 సంవత్సరంలో మమ్ములను అక్కడ కూర్చోబెడతారు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని అన్నారు. ఆ సమయంలో టిడిపిలో వారు(శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు) ఉన్నారు. అన్ని చేసిన వాళ్లు వారే. ఈరోజు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయంటే అందుకు కారణం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.

**మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్:-** సబ్జెక్ట్ గురించి మాట్లాడండి.

**శ్రీమతి ఆకుల లలిత:-** గత సంవత్సరంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రంలోని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.9.36 కోట్లను మూడు భాగాలుగా చేసి, పది నెలల తరువాత రెండు భాగాలు ఇచ్చి, ఒక భాగం రాష్ట్ర ప్రభుత్వమే

ఉంచుకుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. పంట నష్టం జరిగిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు. ఈరోజు ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులకు మద్దతు ధర ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరితే, వారి చేతులకు బేడీలు వేసి తిప్పుతున్నారు. ఆ విషయం అందరికీ తెలుసు. మా దగ్గర వరి, మొక్కజొన్న, సోయా పంటలు అకాల వర్షాలకు పాడైపోయాయి. ఆ ధాన్యాన్ని తీసుకొని వస్తే నల్లగా ఉన్నాయని తీసుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది.

వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి సమయానికి ఇక్కడే ఉన్నారు. నేను ఇదివరకే వారికి తెలియజేశాను. అన్నా, మా దగ్గర అర్హులైన వారు ట్రాక్టర్లు కావాలని దరఖాస్తు చేసుకుంటే ఇంతవరకు దానిమీద ఎటువంటి చర్య తీసుకోలేదని చాలాసార్లు చెప్పడం జరిగింది. కానీ, గౌరవ మంత్రిగారు ఎటువంటి సమాధానం ఇవ్వలేకపోయారు. అనర్హులైన చాలా మందికి మాత్రం రావడం జరిగింది. గతంలో అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా ఇచ్చాము. ఈరోజు గౌరవ మంత్రివర్యులు సమన్వయ కమిటీలు నిర్వహించామని చెబుతున్నారు. అవి టిఆర్‌యస్ సమన్వయ కమిటీలు. గతంలో ఆదర్శ రైతులను నియమించాం. నేను మండల అధ్యక్షురాలిగా ఉన్నప్పుడు నా మండలంలో టిడిపి వ్యక్తిని ఆదర్శ రైతుగా నియమించడం జరిగింది. అసలైన రైతు అని గుర్తించి, టిడిపి సర్పంచ్ భోజన్న కొడుకును ఆదర్శ రైతుగా నియమించడం జరిగింది. నేను పార్టీ చూడలేదు. ఈ విషయం సభ్యులు ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ గారికి తెలుసు. ఆ సమయంలో వారు టిడిపిలో ఉన్నారు.

ఈరోజు తేమ ఉన్నదని పత్తి రైతులకు ధర రాకూడదని, ఎలక్ట్రానిక్ రీడింగ్ పెట్టి, వెయిట్ ఎక్కువ రావొద్దని టాంపరింగ్ చేస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తే రైతు ఎక్కడ బాగుపడతాడు? అసలు రైతు అభివృద్ధి చెందుతాడా అని అడుగుతున్నాను. అదేవిధంగా టిఎస్ సీడ్స్ వారు మాచెర్ల మండలానికి ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన సోయా విత్తనాలలో 20 శాతం కల్తీ విత్తనాలు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం పంపిన శాస్త్రవేత్తలు పరిశీలించి నిర్ధారణ చేశారు. అందువల్ల బోధన్ నియోజక వర్గంలోని రైతులు దాదాపు 1500 హెక్టార్ల పంటను నష్ట పోవడం జరిగింది. కావున ప్రభుత్వం తరఫున పంటకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నాము.

వరి సీడ్, టిఎస్ సీడ్స్ ద్వారా సరఫరా చేసిన బిపిటి వరి పంటలో దాదాపు 30 శాతం కల్తీ విత్తనాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. దీనివల్ల రైతులు నష్టపోతున్నారు. మా దగ్గర రైతులు పండ్లు, కూరగాయలు వంటి రకరకాల పంటలు పండిస్తారు. వాటిని నిల్వ చేయడానికి సరైన స్టోరేజిలు లేకపోవడం వల్ల కొన్ని అమ్ముడుపోక పాడై పోతున్నాయి. కాబట్టి అవి నిల్వ చేసుకోవడానికి స్టోరేజిలు ఏర్పాటు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. రైతులు ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతున్నాను.

మా దగ్గర నిజాంసాగర్ కాలువ, గుత్పా ఎత్తిపోతల పథకం, అలీసాగర్ ఉన్న ఆయకట్టు భూములకు ఖరీఫ్ పంటకు నీరు అందించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అన్నదాతను నిర్లక్ష్యం చేయకుండా వారిని ఆదుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన గౌరవ డెప్యూటీ ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** అధ్యక్షా, ఈ అగ్రికల్చర్ సబ్జెక్ట్ చాలా ముఖ్యమైనది. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. కాబట్టి దానిమీదనే అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ రంగానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం రాకముందు తెలంగాణ వచ్చినట్లయితే రైతులకు రూ.1.00 లక్షలు ఋణ మాఫీ చేసి ఆదుకుంటామని చెప్పడం జరిగింది. 2004 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్న సందర్భంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత కరెంటు ఇచ్చి, కరెంటు బకాయిలను మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. దాని ప్రకారం మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రూ.1,200 కోట్ల కరెంటు బకాయిలను మాఫీ చేస్తానికి సంతకం చేయడం జరిగింది.

అలాగే అప్పుడున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి(లేట్) గారు రైతులకు 7 గంటల ఉచిత కరెంటు ఇవ్వడానికి రెండవ సంతకం చేయడం జరిగింది. దాని తర్వాత యుపిఏ ప్రభుత్వం కూడా ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఉన్న పాత బకాయిలను మాఫీ చేయాలనే ఉద్దేశ్యంతో దేశం మొత్తం మీద రూ.73,000 కోట్ల

బకాయిలను మాఫీ చేయడం జరిగింది. అందులో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు రూ.13,000 కోట్లు ఇస్తే అందులో తెలంగాణకు రూ.5,000 కోట్లు ఇవ్వడం జరిగింది. దాని తర్వాత కొంతమందికి మాఫీ కాకుంటే, ఎక్స్‌గ్రేషియాగా రూ.5,000 ల చొప్పున ఇవ్వడం జరిగింది. అయితే కొంతమంది మాట్లాడుతూ, ఇదేమి అన్యాయం సార్, డిఫాల్టర్స్‌కు ఇస్తున్నారు గాని నీతి, నిజాయితీకి కట్టుబడి ఉన్న మాకు మాత్రం ఇవ్వడం లేదు అని అడిగితే, అప్పుడు ప్రభుత్వం తరఫున మరోసారి రూ.5,000/-ల చొప్పున ఇచ్చిన సంగతి తమరి దృష్టికి తీసుకు వస్తున్నాను.

2014 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం రూ.1.00 లక్ష ఇస్తామని చెప్పింది. ఆ తరువాత ఒకేసారి ఇవ్వలేము, నాలుగు సంవత్సరాలకు నాలుగు దఫాలుగా ఇస్తామని, వారికి నాలుగు సంవత్సరాలలో చెల్లించడం జరిగింది. ప్రతి సంవత్సరం రూ.4,250 కోట్లతో ప్రతి సంవత్సరం కడుతూ వచ్చింది. కాని దానిగురించి స్పష్టత మాత్రం ఇవ్వలేదు. నాలుగు దఫాలుగా ప్రతి సంవత్సరం వడ్డీ ప్రభుత్వం కట్టేసి ఉంటే ఈరోజు ఇటువంటి సమస్య రాకపోతుండేది. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సబ్జెక్టు గురించి మాట్లాడిన తరువాత కొంతమంది రైతులకు... ఎవరెవరికి మాఫీ కాలేదో వాళ్లను మాకు సమాచారం ఇవ్వమని ఎస్ఎంఎస్‌లు పంపడం జరిగింది. చాలా మందికి, నాలుగు కిస్తులుగా ఋణమాఫీ అయింది. కానీ దానిమీద రూ.1.00 లక్ష కాకుండా ఇంకా రూ.42,000/-లు వడ్డీ వేశారని ఒకరు, రూ.9,000/-లు వడ్డీ వేశారని మరొకరు వాట్సప్ ద్వారా ఎస్ఎంఎస్‌లు పంపించడం జరిగింది. దానికి సంబంధించిన లిస్ట్‌లు తమరికి మరియు గౌరవ ముఖ్యమంత్రికి అందజేస్తాను.

గౌరవ మంత్రి వర్యులది, మాది ఒకటే జిల్లా, ఇప్పుడు కొత్త జిల్లాలు అయినా ఒకటే జిల్లాలో ఉన్నాము. మేము వ్యవసాయ రంగం విషయంలో లీడ్ బ్యాంకు మీటింగులో మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని బ్యాంకర్లకు నిధులను పంపించడం జరిగింది, కొన్ని బ్యాంకుల్లో ఇంకా ఖాతాదారుల అకౌంటులో 15, 20 శాతం జమ కాలేదు. బ్యాంకర్స్ అయోమయంలో ఉన్నారు, ప్రభుత్వం మాత్రం వడ్డీ మాఫీ చేశామని అంటోంది. నాకున్న సమాచారం ప్రకారం కొన్ని ప్రశ్నలు అడగదలచుకున్నాను. అందుకు వారు సరైన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు గత సంవత్సరంలో వచ్చే సెప్టెంబరు వరకు ఎంత వడ్డీ అయినా కట్టేస్తామని హౌజ్‌లో చెప్పడం జరిగింది. గౌరవ వ్యవసాయ శాఖమాత్యులు కూడా వడ్డీ ప్రభుత్వమే కడుతుందని చాలా చోట్ల చెప్పడం జరిగింది.

రైతులు ఏమంటున్నారంటే... నాకు ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రాగానే బ్యాంకుకు వెళ్లాను. అప్పుడు బ్యాంకు వారు రూ.1.25 లక్షలు వచ్చాయని, రెన్యూవల్ కావలనుకున్నప్పుడు రూ.8,000/-లు వడ్డీ పడుతుందని చెప్పారని, కాబట్టి వడ్డీ కట్టాలని చెబితే, కొంతమంది వడ్డీ కట్టారు. కాబట్టి కట్టుకున్న వాళ్లకు రెగ్యులర్ అయిపోయింది. కొంతమందికి ప్రభుత్వం మొత్తం వడ్డీ కడుతుంది, కాబట్టి నేను ఎందుకు కడతాను అని అన్నారు. అలాంటి వారికి మాత్రం రూ.20,000 నుండి రూ.40,000 వరకు బకాయిలను బ్యాంకర్స్ కట్టాలని అంటున్నారు. అందువల్ల బ్యాంకు వారికి, రైతులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, 2004 సంవత్సరంలో వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ సమయంలో రైతులకు వ్యతిరేకంగా పని చేయడం జరిగింది. ఆరోజు మాకు ఒక గొప్ప సంస్కారం ఉండేది. ఆ విషయం మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి గుర్తు చేస్తున్నాను. ఆనాడు యుపిఏ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రైతుల ఋణాలను మాఫీ చేసింది. కేవలం బ్యాడ్ అకౌంట్స్, ఖాళీ అకౌంట్స్ విషయంలో మేమందరం పోయి ఆ దరఖాస్తులను ఇస్తున్నప్పుడు వారి ప్రభుత్వానికి జే జేలు కొట్టాం. రూ.3,380 కోట్లు మాఫీ చేయబడ్డాయి. దాని తర్వాత కట్టడం నేరమా అని రైతులు అడిగితే వాళ్లకు కూడా రూ.5,000/-లు ఇచ్చారు. కానీ, రూ.17,000 కోట్లు మాఫీ చేయడం గురించి గౌరవ ఎల్ఓపి గారు మాట్లాడుతూ, మనది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి, ఇది సాధ్యమా అని అడిగారు. ఇది నిజంగా ఇస్తారా, లేక మాటలేనా అని వారు ప్రశ్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కొత్త రాష్ట్రమైనా, చిన్న రాష్ట్రమైనా ప్రభుత్వం రైతులకి రూ.17,000 కోట్లు మాఫీ చేయడం జరిగింది. దానికి వారు హర్షించాల్సింది పోయి వారు ప్రతీసారి బయట క్షేత్రంలో నిందించే పద్ధతి మంచిది కాదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఆనాడు వారిని ఆశీర్వదించాం, అండగా ఉన్నాం. హర్షించాం. కానీ ఈనాడు మాత్రం వారు అటువంటి పని చేయడం లేదు. రెండవ అంశం – నేను, గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు బ్యాంకర్స్ మీటింగులో... ఎక్కడెక్కడైతే

రైతాంగం దగ్గర వడ్డీ వసూలు చేస్తారో, అక్కడ తిరిగి చెల్లించవని ఆనాడు చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా తప్పకుండా నూటికి నూరు శాతం మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం తప్ప, మాటను ఎక్కడా కూడా తప్పే ప్రయత్నం చేయమని, తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మూడవ అంశం – వారు నిన్న సుధీర్ఘంగా మాట్లాడారు. అందుకు గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు కూడ సరైన సమాధానం చెబుతారు. ప్రతిపక్షం అంటేనే విమర్శ చేయడం కాదు. ప్రతిపక్షానికి ప్రజల పక్షాన నిలబడేటటువంటి అధికారం గాని, ప్రజల పక్షాన కొట్లాడే అధికారం గాని, ప్రజల ఆంతరంగంలో ఉన్నటువంటి ఆలోచనలను ఆవిష్కరించే అధికారం వారి దగ్గర ఉంటుంది. కానీ, 7 గంటల విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పారు, ఇచ్చారు. వారు జలయజ్ఞం మొదలు పెట్టింది వాస్తవం. కాని, మంత్రిగా ఉండి, రెండు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టు అని, టార్గెట్ పెట్టుకొని, 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేసే టార్గెట్ పెట్టుకొని, వారు ఏనాడైనా టార్గెట్ ప్రకారంగా పని పూర్తి చేసి, ప్రజల హృదయాలను దోచుకున్నారా? రైతాంగం ఆనాడు వారు ఇచ్చిన వాగ్దానాలకే 2009లో కూడా వారి ప్రభుత్వానికి పట్టం కట్టారు. రైతులకు మేలు చేసే పాలసీలన్నీ తీసుకున్నారని చెప్పి, పట్టం కట్టారు. కానీ, ఈనాడు తెలంగాణ ప్రభుత్వం వాటర్ గ్రిడ్ టార్గెట్ పెట్టుకొని ఖచ్చితంగా పూర్తి చేస్తామని చెప్పి, పూర్తి చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షా. వారు మొదలుపెట్టిన ప్రాణహిత, చేవెళ్ల కూడా పది సంవత్సరాలపాటు కాకపోతే వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తామని టార్గెట్ పెట్టి, పూర్తి చేస్తున్న ప్రభుత్వం మాది.

గౌరవ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఉచిత కరెంటు కాదు గాని 24 గంటల కరెంటు ఇస్తామని చెప్పినప్పుడు వారు నమ్మారా? Never. ఈరోజు 24 గంటల విద్యుత్‌గాని, వందశాతం ఎస్సీ, ఎస్టీలకు మా వ్యవసాయ శాఖ మంత్రిగారు చెబితే, తప్పకుండా 2, 3 గంటల పాటు సుధీర్ఘంగా చెబుతారు. నేను అడిగేదేమంటే – వారు కన్ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలలో అవాస్తవాలు ప్రచారం చేయకండి. నిజాయితీ ఉంటే ఇదిగో ఈ పని చేశారని ఒప్పుకోండి, ఇది చేయలేదని ప్రస్తావించండి. కానీ, అయిన దానికి, కాని దానికి విమర్శ చేసి, అభాసుపాలు కావద్దని, ప్రజల్లో పల్చబడకండి అని మాత్రం నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖా మాత్యులు మాట్లాడుతూ, మధ్యలో కొన్ని సూచనలు చేయడం జరిగింది. ప్రభుత్వం వడ్డీమాఫీ చేస్తామని చెప్పి, మాఫీ చేసిందని చెప్పారు. నేను కొన్ని పత్రాలను తమరి ద్వారా గౌరవ ఆర్థికశాఖా మంత్రిగారికి మరియు గౌరవ వ్యవసాయ శాఖా మంత్రిగారికి పంపిస్తున్నాను. ఆ ఖాతాదారుని పేరు చంద్రగోపాల్‌రావు. ఆయన చెప్పేదేమంటే, రూ.99,550/–లు కట్టాను, కానీ ఇప్పుడు balance interest to be paid Rs.28,210/- కట్టాలి. పూర్తిగా డేటా, అకౌంటు నంబరు, మొత్తం లోనుకు సంబంధించిన పత్రాలను తమరి ద్వారా వారికి పంపిస్తున్నాను. అలాంటివి నాలుగు అకౌంట్ల వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఆ మొత్తం వివరాలను తమరికి పంపిస్తున్నాను.

రెండవది – ప్రభుత్వం వడ్డీ బ్యాంకర్స్‌కు కడతామని చెప్పింది. అధ్యక్షా, పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ పేరు తీసుకువస్తే, పక్క రాష్ట్రం గురించి ఎందుకు మాట్లాడుతున్నారని వారు అంటారు, వాళ్లు కూడా రూ.1.50 లక్షలు లోను మాఫీ చేస్తామని చెప్పారు. కానీ పక్క రాష్ట్రముఖ్యమంత్రిగారు మంచి హుషారు పని ఏమి చేసారంటే, మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌లోనే రూ.50,000/–లు ఒకేసారి ఇచ్చేసారు.

1.20 మ. అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు విడతల వారీగా కాకుండా ఒకేసారి రూ.50,000లు రైతుల రుణమాఫీ చేయడం జరిగింది. దాని వల్ల ఒకేసారి 55 శాతం చిన్న రైతులు రుణవిముక్తి పొందడం జరిగింది. కానీ మీరు ఏం చేశారు? నాలుగు విడతలుగా సంవత్సరానికి రూ.10,000/–ల చొప్పున చెల్లిస్తున్నారు. దీని వల్ల రైతులు ఎక్కడ నుండి కూడా అప్పు తీసుకొచ్చుకునే వీలు లేకుండా, భూముల కాగితాలను బ్యాంకులో ఉంచే విధంగా చేసిన ఘనత మీ ప్రభుత్వానిది. మీకు రైతుల పట్ల అవగాహన లేక, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయారు. మీరు కూడా ఒకేసారి రూ.50,000 చెల్లించడం, లేదా 50 శాతం రుణమాఫీ చేసినా బాగుండేది. అలా చేస్తే మీరు ఒకేసారి 50 నుండి 70 శాతం రైతులకు రుణమాఫీ చేయడం జరిగేది. రైతులు రూ.10,000ల నుండి రూ.1,00,000ల వరకు ఎంత అప్పు ఉన్నా కూడా నాలుగు విడతలుగా రుణమాఫీ చేయడం వల్ల ఎవరికీ ఉపయోగం లేకుండా పోయింది. అందువల్ల రైతులు రుణమాఫీ కాలేదంటున్నారు ముఖ్యమంత్రిగారు అయ్యిందంటున్నారు. నా దగ్గర రుణమాఫీ కాని రైతుల

వివరాలు ఉన్నాయి. వాటి వివరాలు సభలో రికార్డ్ అయిన తరువాత తమరికి పంపిస్తాను.

అదే విధంగా మాకు టార్గెట్ ఇస్తే దానిని పూర్తి చేస్తామని ఆర్థిక శాఖా మంత్రిగారు అన్నారు. భద్రాద్రికి సంబంధించిన కరెంట్ విషయంలో ఎవరో డిజైన్ చేసి వదిలేస్తే బి.హెచ్.ఇ.ఎల్ నుండి తీసుకొని 270 x 4 = 1080 మెగావాట్ల కరెంటును 18 నెలల్లో ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే అన్నారు. దానికి ముఖ్యమంత్రిగారితో నేను ఈ విధంగా చెప్పాను. "నేను కూడా పవర్ మినిస్టర్‌గా పని చేశాను. థర్మల్ పవర్ ప్రాజెక్టు కాబట్టి, ఇది 18 నెలల్లో పూర్తి కాదు, 5సంవత్సరాలు పడుతుంది" అని అన్నాను. దానికి ముఖ్యమంత్రిగారు "మనసు ఉంటే మార్గం ఉంటుంది" అని దానిని మేము చేసి చూపిస్తామని అన్నారు. మరి ఇప్పటికి 40 నెలలు అయినా కూడా ఫలితం కనపడలేదు. ఇంకా అనుమతుల కోసమే తిరుగుతున్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు మరియు ఇతర ప్రాజెక్టుల విషయంలో ఎందుకు ఆలస్యం జరిగిందంటే కోర్టుల్లో కేసులు వేయడం వల్ల అన్నారు. అప్పుడు కూడా వీరు కోర్టులకు వెళ్లారు. వారేమో బ్లేమ్ చేస్తున్నారు. మేము బ్లేమ్ చేయలేదు. అప్పుడు కూడా అటవీ శాఖకు సంబంధించిన సమస్యలు, ఎన్విరాన్‌మెంటల్ సమస్యలు వచ్చాయి. చట్టాలు ఉంటాయి కాబట్టి చట్టాన్ని బట్టి ఎవరో ఒకరూ వెళుతూనే ఉంటారు. వారేమో బ్లేమ్ గేమ్ ఆడి కాంగ్రెస్ వారు ఆపుతున్నారన్నారు. నేను అనేదేమంటే ఏ ప్రాజెక్టులను ప్రారంభించినా కొన్ని సమస్యలుంటాయి.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌గారు మాట్లాడుతూ అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ వారు ప్రాజెక్టులు ప్రారంభిస్తే మేము క్లియరెన్స్‌లు తెచ్చుకున్నామని, అప్పుడు కూడా కోర్టు కేసులు వేసినారు మీరు అని అన్నారు. శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌గారూ, నేను ఇక్కడ నుండి ఛాలెంజ్ చేస్తున్నాను. టిఆర్ఎస్ పార్టీ తరఫున ఏ ప్రాజెక్టునైనా అడ్డుకున్నట్లు, ఏ ప్రాజెక్టు గురించైనా కోర్టులో కేసు వేసినట్లుగా వారిని రుజువు చేయమనండి. ఏ శిక్షకైనా నేను సిద్ధంగా ఉన్నాను. వారు సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రారంభించిన ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నట్లుగా నేను రుజువు చేస్తే వారు రాజీనామాకు సిద్ధంగా ఉన్నారా? అని నేను అడుగుతున్నాను. I will produce the proof. కాంగ్రెస్ పార్టీ తరఫున గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినటువంటి వారు, ఈనాడు కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవుల్లో ఉన్నటువంటివారు ప్రాజెక్టులను అడ్డుకునే విధంగా కోర్టుల్లో కేసులు వేసి 'స్టే' తీసుకొస్తున్న నాయకులను నేను చూపిస్తే వారు శిక్షకు సిద్ధంగా ఉన్నారా? అని అడుగుతున్నాను.

ఆముదం చెట్టు లేని చోట వృక్షాలు ఉన్నాయని, గండుపిల్లి లేని చోట పెద్దపులి ఉన్నదని కోర్టులను తప్పు దోవ పట్టిస్తూ కోర్టుల్లో కేసులు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులది. 3, 4 ఏళ్ల క్రితం చనిపోయిన వారి మీద, బ్రతకడం కోసం బొంబాయి, దుబాయ్‌కి వెళ్లిన వారి మీద, రాష్ట్రంలో లేనటువంటి వారి మీద, భూలోకంలోనే లేకుండా స్వర్గంలో ఉన్నటువంటి వారి పేరు మీద వేలి ముద్రలు పెట్టి సంతకాలు వేసినటువంటి లాయర్‌గారు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో పదవిలో ఉన్న నాయకులు. అలాంటి వాటి మీద వీరు కేసులు వేస్తున్నారు. వీరు ప్రారంభించిన ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులు 2007వ సంవత్సరంలో ప్రారంభిస్తే 2014వ సంవత్సరం వరకు అంటే దాదాపు 7 సంవత్సరాల కాలంలో ఎందుకు అటవీ అనుమతులు తీసుకురాలేదు? ఎందుకు environmental clearanceలు తీసుకురాలేదు? ప్రాణహిత ప్రాజెక్టు ప్రారంభించారా? మేము ఆ రోజు కోర్టులకు వెళితే ఆపలేకపోదుమా?

సరే మంచో, చెడో తెలంగాణకు ఒక ప్రాజెక్టు వస్తదని, గోదావరి నీళ్లు వస్తాయని, అనుమతులు లేకపోయినా ప్రజల కోసం, రైతు ప్రయోజనాల కోసం ఈ తెలంగాణ ప్రాంత ప్రయోజనాల కోసం ఆ రోజు మేము సహకరించాం. గజ్వేల్‌లో జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో నేను వెళ్లి పాల్గొనడం జరిగింది. వారేమో పబ్లిక్ హియరింగ్‌కి వచ్చి ఆపే ప్రయత్నం, అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయాలన్ని రికార్డ్‌లో ఉన్నాయి. 2008వ సంవత్సరంలో గజ్వేల్‌లో జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో ఆ జిల్లా ఎం.ఎల్.ఏ.గా నేను పాల్గొనడం జరిగింది. ఈ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును మేము స్వాగతిస్తున్నాము. ఈ ప్రాజెక్టును కట్టాలి దీనికి మా పూర్తి మద్దతుందని చెప్పి వస్తే, వారి చరిత్ర ఏమిటి? మొన్న జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో వారు ఏం చేశారో ప్రజలు గమనిస్తున్నారు.

ప్రాజెక్టులు అడ్డుకున్న చరిత్ర వారిదయితే స్వాగతించిన చరిత్ర మాది. అదే విధంగా మరికొంత మంది మిత్రులు మాట్లాడుతూ మా కాంగ్రెస్ రుణమాఫీ చేసింది, మా కాంగ్రెస్ ఇది చేసింది, అది చేసిందని గత చరిత్ర చెప్పారు. పక్క

రాష్ట్రంలో బోనస్ ఇస్తున్నారని మరికొంత మంది సభ్యులు చెబుతున్నారు. పక్క రాష్ట్రాలతో పోల్చాలంటే చాలా విషయాలను పోల్చవలసి వస్తుంది. మధ్యప్రదేశ్‌లో రైతులను కాల్చి చంపిన పరిస్థితులు ఉన్నాయి. తమిళనాడు రైతులు ఢిల్లీకి వెళ్లి అర్ధనగ్న ప్రదర్శనలు చేసి రుణమాఫీ చేయమని అడుగుతున్నారు. మహారాష్ట్రలో రైతులు రోడ్లు ఎక్కి రుణమాఫీ చేస్తావా? చేయవా అనే విధంగా ప్రశ్నించిన పరిస్థితులున్నాయి. మధ్యప్రదేశ్‌లో ఒక యూనిట్ కరెంట్‌కు రూ.1.20 పైసలు రైతుల నుండి వసూలు చేస్తున్నారు. గుజరాత్‌లో ఒక యూనిట్‌కు రూ 1.10 పైసలు, మహారాష్ట్రలో ప్రతి బావి దగ్గర, బోర్ల దగ్గర మోటర్లు పెట్టి, మీటర్లు పెట్టి ఒక యూనిట్ కరెంటుకు రూ.3.04 పైసలు రైతుల దగ్గర ముక్కు పిండి కరెంట్ బిల్లు వసూలు చేస్తున్నారు. వెస్ట్ బెంగాల్ లెఫ్టిస్టులు బాగా ఉద్యమాలు చేసిన వారు అని చెబుతారు. వారి గురించి చెబితే ఆశ్చర్యపోతారు. రైతులకు మూడు స్లాబ్‌లు పెట్టారు. సాయంత్రం పూట రైతు మోటరు పెడితే ఒక యూనిట్‌కు రూ.7.00లు, ఉదయం మోటర్లు పెడితే ఒక యూనిట్‌కు రూ. 3.78 లు, రాత్రి మోటర్లు పెడితే ఒక యూనిట్‌కు రూ. 2.42లు కట్టాలి. కానీ ఈనాడు తెలంగాణ రాష్ట్రం దేశంలో ఏ రాష్ట్రం, ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 24 గంటలు ఉచిత, నాణ్యమైన కరెంటును రైతులకు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

మా గౌరవ సభ్యులైన శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారి మీద గౌరవం ఉంది. వారు చెప్పినట్లు వారి హయాంలో ఉచిత కరెంటు ఇచ్చారు. 2009 మ్యానిఫెస్టోలో ఏం చెప్పారు? రైతాంగానికి నాణ్యమైన 9 గంటల పగటి పూట కరెంటు ఇస్తామని చెప్పి 5 సంవత్సరాల కాలంలో ఒక్కరోజు అన్నా 9 గంటల ఉచిత కరెంటు, నాణ్యమైన కరెంటు ఇచ్చారా? కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉచిత కరెంటు అంటే ఉత్త కరెంటు అయిపోయింది. ఇచ్చేది ఆరు గంటలు, పొద్దున మూడు గంటలు, రాత్రికి మూడు గంటలు. మోటర్లు కాలిపోయే కరెంటు, స్టార్టర్లు కాలి పోయే కరెంటు అలాంటి కరెంటును వీరు సరఫరా చేశారు. తెలంగాణలో నాణ్యమైన కరెంటును ఇవ్వడం వల్ల ఇన్వర్టర్ సెంటర్లు, మోటర్ వైండింగ్ షాపులు మూతపడుతున్నాయి. గతంలో ఒక రైతుకు ఒక పంట మీద రెండు మూడు సార్లు మోటర్లు కాలితే దాదాపు రూ. 10,000ల వరకు రైతుల మీద భారం పడేది. మోటర్లు తీసి, వైండింగ్ చేయించి మళ్లీ పెట్టేటప్పటికీ వెనకాల రెండు మడులు ఎండిపోయే పరిస్థితులు ఉండేవి. కానీ ఈనాడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక నాణ్యమైన కరెంటును ఇచ్చింది.. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మా ప్రభుత్వం గురించి ఒకవేలు మమ్మల్ని చూపిస్తే, నాలుగు వేళ్లు మిమ్మల్ని చూపిస్తాయన్న విషయం మరచిపోవద్దు. ఎందుకంటే కాంగ్రెస్ హయాంలో ఎరువుల కొరత, విత్తనాల కొరత, కరెంట్ కోత ఉండేది. ఎరువులు కావాలంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిలబడాలి. బాత్‌రూమ్‌కు వెళ్లాలంటే చెప్పులు వదిలి మళ్లీ వచ్చి చెప్పులు వేసుకునేలా, రైతులను పోలీస్ స్టేషన్ల ముందు నిలబెట్టిన ఘన చరిత్ర మీ కాంగ్రెస్ పార్టీది.

ఈ మూడున్నర సంవత్సరాలలో ఎరువుల కొరత ఉందా? ఎక్కడున్నా విత్తనాల కొరత ఉందా? కరెంటు గురించి రైతన్నలు రోడ్డు మీదకు వచ్చి ప్రశ్నించిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడున్నా ఉందా అని నేను అడుగుతున్నాను. మంచిని మంచి అని ఒప్పుకోండి. ఇంకా ఏదన్నా అడిగితే చెప్పండి. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్లు కడితే రైతుల యొక్క ధాన్యాన్ని నిలవ చేయడానికి వెయ్యి కోట్ల రూపాయలతో 18 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్లు కట్టిన చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వానిది.

ఇక చెరువుల విషయానికి వస్తే ఏనాడన్నా మీరు చెరువులను పట్టించుకున్నారా?

صاحب' آپ نے میرے بارے میں غلط بات کہی تو میں record کو set کرنا چاہتا ہوں۔۔۔

మేము చెరువులను బాగుచేసినాము గనుక ఒక చరిత్రను సృష్టించాము. చెరువుల ద్వారా ఐదు లక్షల ఎకరాలు అదనపు సాగుకు వచ్చి, రైతులకు మేలు చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని మొన్న నాబార్డ్ నుండి రిపోర్టు వచ్చింది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాము, రైతులకు ఎకరానికి రూ.8,000లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి వ్యవసాయ యాంత్రికత, డ్రిప్ ఇరిగేషన్, sprinklers మొదలుగు విషయాల గురించి మా మంత్రిగారు చెబుతారు. గతంలో కూడా నేను సిద్దిపేట ఎం.ఎల్.ఏ.ని. స్వర్గీయ శ్రీ వెంకటరెడ్డిగారు ఉద్యాన వన శాఖ మంత్రిగా ఉండేవారు. మా సిద్ధిపేట ప్రాంతంలో రైతులు sprinklers బాగా వాడుతారు. నా కాళ్ల చెప్పులు అరిగేటట్లుగా

شبیر صاحب آپ میری بات سنئے میں سدی پیٹ کا ایم ایل اے ہوں۔

మీ ప్రభుత్వ హయాంలో మొత్తం డ్రిప్ ఇరిగేషన్‌ను, sprinklersను రద్దు చేసింది.

کم از کم پچیس بار میں ان کے گھر گیا ان کی آفس گیا! جب بھی اسمبلی ہوتی میں ان سے مل کر آتا تھا۔ ارے بھائی پانچ دس Drip sanction کیجئے' ہمارے کسان پوچھ رہے ہیں' کرن کمار ریڈی صاحب نہیں دے۔

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** (మైకు లేకుండా) అధ్యక్షా, స్వర్గస్థులైన వారి గురించి మాట్లాడకూడదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదు......

(అంతరాయం)

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, శ్రీ వెంకట రెడ్డిగారంటే మాకు కూడా గౌరవం ఉంది. వెంకట రెడ్డిగారు వచ్చి సమాధానం చెప్పలేరేమో కానీ హార్టికల్చర్ కమీషనర్ ఆఫీస్‌లో రికార్డులు ఉంటాయి కదా! 2011-2012, 2012-2013 లోగానీ, 2013-2014 లోగాని తెలంగాణ మొత్తంలో ఒక్క sprinkler సెట్టు కూడా ఇవ్వలేదు. ఉన్న వాటిని రద్దు చేశారు. నేను కోరేది ఒక్కటే. ఇతర రాష్ట్రాలతో పోల్చినా, మీ ప్రభుత్వంలో ఏం జరిగిందో చెప్పవలసి వస్తుంది. ప్రాజెక్టుల గురించి మాట్లాడేటప్పుడు కేసులు వేశారన్నారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను మేము టిఆర్ఎస్ పార్టీ నాయకులుగా ఏ ఒక్క ప్రాజెక్టును అడ్డుకోవడానికి కేసు వేయలేదు. కాంగ్రెస్ పార్టీగా మీరు ప్రాజెక్టులు అడ్డుకోవడానికి కేసులు వేసినట్లు మీ పార్టీ నాయకులు ఆధారాలతో సహా రుజువులతో సహా చూపించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. మీరు సిద్ధంగా ఉన్నారా? అని అడుగుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** మంత్రివర్యులు చాలా హుషారుగా తన స్పీడ్ అంతా కౌన్సిల్‌లో చూపించారు. వారు ఇచ్చిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నాను. నేను ఏమన్నానంటే ప్రభుత్వాలు ఉన్నప్పుడు చట్టాలు కూడా ఉంటాయి. ఆ చట్టాల ప్రకారం ఎవరో ఒకరు కోర్టుకు వెళుతూ ఉంటారు. మా హయాంలో కూడా వెళ్లారు. అప్పుడు టిఆర్ఎస్ పార్టీ పుట్టనే లేదు. టిఆర్ఎస్ గురించి నేను ఎందుకు మాట్లాడతాను? నేను 1989లో మంత్రిగా ఉన్నాను అప్పుడు టిఆర్ఎస్ పార్టీ ఉన్నదా? వారు బయట తప్పుగా విని వచ్చి గంట సేపు ఉపన్యసించారు.

(అంతరాయం)

రాజీనామా చేస్తానని ఆయన ఛాలెంజ్ చేశాడు. నేను కూడా వారికి ఛాలెంజ్ చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు భద్రాద్రికి సంబంధించిన కరెంట్ విషయంలో 1080 మెగావాట్ల కరెంటును 18 నెలల్లో ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే అన్నారు. అదే విధంగా భద్రాద్రికి సంబంధించి మూడు సంవత్సరాలలో 4000 మెగావాట్ల కరెంటును కూడా తీసుకొస్తానని అన్నారు. దానికి సంబంధించి మేమేమైనా కోర్టుకు వెళ్లామా? ఈ రెండు ప్రాజెక్టులు ఎందుకు ప్రారంభం కాలేదో చెప్పండి. ఈ రోజు కరెంట్ గురించి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఆ మాట అనలేదని అంటే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఆ పని చేయలేదు కాబట్టి ముఖ్యమంత్రిగారు రాజీనామా చేస్తారా? అని అడుగుతున్నాను.

నేను శ్రీ టి. హరీష్‌రావు గారికి చెప్పాను. బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు మీద ప్రాజెక్టు ఉంది. ప్రాజెక్టు అయిపోయిన తరువాత పేరు మార్చుకుంటే ఏం కాదు. పేరు మార్చడం వలన ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ వారు మాటిమాటికీ కొత్తదా, పాతదా, రీడిజైనింగా, రీ-ఇంజనీరింగా అని అడుగుతున్నారు. అప్పుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు పోచంపాడు అని పేరు పెట్టారు. ఆ తరువాత శ్రీరామ్ సాగర్ అని మార్చుకున్నారు. పేరు మార్చుకుంటే ఎవరు వద్దంటున్నారు, ఇప్పటికి పని పూర్తికాక మూడు సంవత్సరాలు ఆలస్యం జరిగింది. ఈ విషయాలను ఇదే సభలో శ్రీ టి. హరీష్‌రావుగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది.

**శ్రీ టి. హరీష్ రావు:–** పెద్దలు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు తెలుసుకోవలసింది ఏమంటే, ప్రాణహిత నది నుండి నీళ్లు తీసుకు వచ్చే ప్రాజెక్టు పేరు ఈరోజు వరకు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టిన ప్రాణహిత చేవెళ్ల గానే ఉంది. అది ప్రాణహిత నుండి నీళ్లు తీసుకొచ్చి దానిని ఆదిలాబాద్ జిల్లా వరకు పరిమితం చేసి ఆ ప్రాజెక్టును యథావిధిగా కొనసాగిస్తున్నాము. ప్రాణహితలో నీటి లభ్యత తక్కువ ఉంది కనుక అక్కడ వీరు అనుకున్నన్ని నీళ్లు లేవు కనుక ప్రత్యామ్నాయం చూసుకోండని సెంట్రల్ గవర్నమెంటు వారు మన రాష్ట్రప్రభుత్వానికి చెప్పింది. కనుక ప్రత్యామ్నాయం చూసుకొని క్రింద మేడిగడ్డ దగ్గర ఈ ప్రాజెక్టును ప్రతిపాదించాం. ఇది కొత్త లింక్ కనుక, కాళేశ్వరం ప్రాజెక్టుగా నామకరణం చేయడం జరిగింది. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టు యథావిధిగా కొనసాగుతుంది.

ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి నీరు అందించడం జరుగుతోంది. కాళేశ్వరం నుండి దీనిని తీసుకొస్తున్నాం కనుక మొన్న సెంట్రల్ వాటర్ కమీషన్‌వారు ఇక్కడ నీటి లభ్యత 284 టి.యం.సి.లు ఉన్నదని హైడ్రాలజీ అనుమతి కేంద్రప్రభుత్వం ఇచ్చిందంటే రీ-ఇంజనీరింగ్ వల్లనే అది సాధ్యమైనది. రీ-ఇంజినీరింగ్ వల్లనే నీటి లభ్యత ఎక్కువ ఉన్నదని కేంద్రప్రభుత్వం అనుమతించిన విషయం గౌరవ శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి తెలియజేస్తున్నాను.

తదుపరి గౌరవ శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు యాద్రాద్రి థర్మల్ పవర్ గురించి మాట్లాడారు. దానికి సంబంధించి కూడా వారు కోర్టులో కేసు వేయడం జరిగింది.

(అంతరాయం)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

అక్కడ కూడా వారి ప్రోత్సాహంతోనే కోర్టులో కేసు వేసిన ఆధారాలను శ్రీ జగదీష్ రెడ్డిగారు తెలియజేస్తారు. అక్కడ అటవీ శాఖ వారికీ మరియు ఎవరైతే సాగులో ఉన్నారో దాని మీద కూడా డబ్బులు కట్టి dual payment, in the interest of the project, in the interest of the State, గౌరవ ముఖ్యమంత్రిగారు పేదరైతులు ఉన్నారని, వాళ్లకు కూడా డబ్బులు ఇచ్చారు. అక్కడ కూడా వారు కోర్టులో కేసు వేస్తే కోర్టులో కొట్లాడుతూ కూడా ఢిల్లీకి వెళ్లి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ యొక్క తుది అనుమతులు తీసుకువచ్చి ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన మాట మీద చిత్తశుద్ధి ఉంది కనుక రాష్ట్రం ఏర్పడ్డనాడు దాదాపు నాలుగు వేల మెగావాట్లు ఉత్పత్తి సామర్థ్యం ఉంటే దానిని ఈనాడు రాష్ట్ర అవసరాల కోసం పవర్ ఎక్స్చేంజ్ నుండి, ఇతర రాష్ట్రాల నుండి, ప్రైవేటు సంస్థల నుండి కొని దాదాపు తొమ్మిది వేల నుండి పది వేల మెగావాట్లు ఈ రాష్ట్రంలో రైతాంగానికి, పరిశ్రమలకు, గృహావసరాలకు ఇచ్చి కరెంటు కోతలు లేని రాష్ట్రంగా తెచ్చిన ఘనత టిఆర్ ఎస్ ప్రభుత్వానికి, మా ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారికి చెందుతుందని తెలియజేస్తున్నాను.

1.40 ప. గతంలో వారు ఇరిగేషన్ ప్రాజెక్టులను అడ్డుకున్నారని చెప్పాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): جب سے میں چپ بیٹھا آج کہے رہا ہوں میں نے ٹی آر ایس کا نام لیا ہی نہیں۔

**మిస్టర్ ఛైర్మన్:–** దయచేసి వ్యవసాయ ఋణాల గురించి మాట్లాడండి. ప్రాజెక్టుల మీద కావాలనుకుంటే మరొక నాడు చర్చ పెట్టుకుందాము.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, భూపాలపల్లి 1200 మెగావాట్ల ప్రాజెక్టు మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీనే. మంచిర్యాల ప్రాజెక్టుని మేము మొదలుపెడితే, అది ఈ రోజున పూర్తయింది. అక్కడ 200 మెగావాట్లు రావడానికి వారి కృషికాదు. అదంతా కంటిన్యుయస్ ప్రాసెస్. ఈ రోజు వారు యాదాద్రి–భద్రాద్రి ప్రాజెక్టు మొదలుపెట్టారు. అది మొదలయ్యేసరికి 2019లో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటుందో తెలియదు. దీనిని టిఆర్ఎస్ ప్రభుత్వం మొదలుపెట్టింది అని అప్పుడు ఆ ప్రభుత్వం చెబుతుంది. భూపాలపల్లిలో 1200 మెగావాట్లు, కొత్తగూడెంలో 500 మెగావాట్లు, మంచిర్యాలలో 1200 మెగావాట్లకి సంబంధించిన ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో మొదలుపెట్టారని హరీష్‌రావుగారు చెబుతారని నేను ఆశించాను.

**మిస్టర్ ఛైర్మన్:–** షబ్బీర్ భాయ్, రైతు ఋణాల గురించి మాట్లాడండి. ప్లీజ్.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** వారు కరెంటు గురించి మాట్లాడారు కాబట్టి నేను ఇదంతా చెబుతున్నాను.

اگر وہ مستعفی ہوتے ہیں تو میں بھی Resign کر دوں گا۔

**మిస్టర్ ఛైర్మన్:–** ప్రజాప్రతినిధులుగా ఎన్నికైంది ఊ..అంటే, ఆ..అంటే రాజీనామాలు చేయడానికి కాదు. చర్చ కొనసాగించండి. మీ ఇద్దరూ మాట్లాడుకోకండి. దయచేసి వ్యవసాయ ఋణాల మీద మాట్లాడండి. ప్లీజ్, కంక్లూడ్.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, ఇంత సౌలత్ ఇచ్చిన తరువాత కూడా రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా అందరమూ ఇందుకు బాధ్యత వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నా రైతులకు ఆ సమాచారం అందడం లేదు. భారతదేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల విషయంలో మన తెలంగాణ రెండవ స్థానంలో ఎందుకు ఉన్నది? ఖమ్మంలో మిర్చీ రైతులకు బేడీలు ఎందుకు వేశారు? ఎందుకు వారిని జైలులో పెట్టారు? నిజామాబాద్‌లో పత్తి రైతు తన పంట మీదనే

కుప్పకూలిపోయి, ఎందుకు ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది? నా దగ్గర year-wise record ఉంది. (దగ్గర ఉన్న కాగితాలు చూపుతూ)

ہوم منسٹر صاحب میرے پاس ہر مہینے کا ریکارڈ ہے۔ یہ ہماری طرف سے نہیں بولے ہیں' یہ راجیہ سبھا کہ اندر Government of India کا جواب ہے۔ یہ میرا اور آپ کا جواب نہیں ہے۔

నేను మనవి చేసేది ఏమిటంటే రైతుల సమస్యలు చాలా ముఖ్యమైన అంశంగా మనం గుర్తించాలి. కాబట్టి రైతులకు ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ వంటి కీలకమైన శాఖలు సపోర్ట్ చేసి, సహకరించవలసి ఉంది. అప్పుడే రైతు సంతోషంగా ఉండగలుగుతాడు. తెలంగాణలో వ్యవసాయం ఎక్కువగా బోరు బావుల మీదనే ఆధారపడి ఉంది. గత సంవత్సరం మన వ్యవసాయ శాఖ మంత్రిగారు రైతులకు ఏం చెప్పారు. పత్తి వేయకండి, సోయా పంటను వేయమని చెప్పారు. అప్పుడు అందరు రైతులు పత్తిని వదిలి, సోయా మీద పడ్డారు. ఆయన బాన్సువాడ సంగతే చెబుతున్నాను. నేను స్వయంగా అక్కడ కొన్ని గ్రామాలు చూశాను. సోయా పంట చాలా బ్రహ్మాండంగా వచ్చింది. కానీ గిట్టుబాటు ధర ఎవరూ ఇవ్వలేదు, MSP ఇవ్వలేదు. దాని వల్ల రైతులు చాలా నష్టపోయారు.

ఈ సంవత్సరం పరిస్థితి ఉల్టా అయిపోయింది. సోయాబీన్ వదిలి, పత్తి మీద పడ్డారు. మా కామారెడ్డిలో పత్తి గురించి తెలియదు. బాన్సువాడలో పత్తి పండిస్తారు. అక్కడ జిన్నింగ్ మిల్స్ ఉన్నాయి. ఈ రోజు సోయాబీన్‌కి ధర ఉంది, పత్తికి లేదు. మరి ఇలాంటి సమయంలో రైతులకు కాన్ఫిడెన్సు కలిగించాలి. కొనుగోలు కేంద్రాలు చాలినన్ని లేవు. ఎంత కొనాలో అంత కొనరు, టార్గెట్ కంప్లీట్ చెయ్యరు. కాబట్టి దీనిని రాజకీయం చేయకుండా తక్షణమే పత్తిగాని, మక్కలు గాని, ముఖ్యంగా రేపు వరి పంట రాబోతున్నది. వర్షాలు బాగా కురియడంతో వరి పంట బాగా వస్తుంది. కాని కేంద్రప్రభుత్వం లెవీ బంద్ చేయడం వల్ల ఆ ఇబ్బంది ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుంది.

اس کو کیسے حل کریں گے؟ سرکار مال خریدے گی کیوں کہ۔۔۔

కాబట్టి ఈ విషయాన్ని మరొకసారి పరిశీలించండి. రైతులకు నాలుగు కిస్తీలు అందినా,

سرکار مال خریدے گی Godowns سے، لیکن کتنا خریدا گیا، وہ اس کو کیسے overcome کیا جائے گا؟ یہ ایک بڑا burning issue ہے۔ ہمارے پاس بہت زیادہ فصل آنے والی ہے اگر Central Government اس کو نہیں خریدے گی، اور رائس مالکین بھی نہیں خرید یںگے تو یہ بہت بڑا مسئلہ بنے گا۔ کیوں کہ پہلے ہی سی ایم صاحب کہہ چکے ہیں اور میں آپ سے پھر ایک مرتبہ Request کر رہا ہوں۔۔۔

నేను పక్క రాష్ట్రం అని ఎందుకు అంటున్నాను అంటే మొన్ననే మనం విడిపోయాము. మన పక్క రాష్ట్రం అంటే ఆంధ్రప్రదేశ్ అనే అంటారు.

ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు రెండు,మూడు సార్లు చెప్పారు తెలంగాణ సంస్కృతిలో ఎవరన్నా మంచి పని చేస్తే దానిని అభినందించే అలవాటు మాకు ఉన్నదని. తెలంగాణ సిద్ధించడానికి సోనియా గాంధీగారి కృషి చాలా ఉంది, తెలంగాణ రావడానికి ఆమె ముఖ్యమైన పాత్ర పోషించారు అని స్వయంగా ముఖ్యమంత్రిగారే ఈ సభలో చెబితే, మేము ఏమీ ఇవ్వలేదు అనడం కరెక్టు కాదు. మేము ఇవ్వకపోతే వారు పదవిలోకి వచ్చేవారే కాదు, ఎప్పుడూ మేమే పదవిలో ఉండేవాళ్లం. కాబట్టి మా త్యాగాన్ని కూడా దయచేసి గుర్తించండి. రైతులను ఆదుకోండి. రైతుల గురించి రాజకీయం వద్దు.

کل تک وہ ہمارا بھائی تھا آج وہ ہم سے بچھڑ گیا۔ انہوں نے 10% اعلان کیا۔ پچاس ہزار روپئے منہائی کے بعد جتنا بچے گا 10% انٹرسٹ کے ساتھ گورنمنٹ ادا کرے گی۔ دیکھئے پچاس ہزار سے چھوٹا کسان ہٹ گیا۔ اب بڑا کسان پیسے آنے دو یا مت آنے دو مگر اس کو اتنی فکر نہیں ہے۔ ایک انسٹالمنٹ پچاس ہزار کا اگر کر سکتے تھے تو چھوٹے کسان آپ کے فوری نکل جاتے۔ بڑے کسان کو اس کو پرواہ نہیں اس کو آج نہیں تو کل دو، وہ آپ کو بھی 12%, 10%, 8% جو بھی انٹرسٹ دینا ہے ایک اعلان کرکے جیسے میں آپ کو بتا رہا ہوں کہ اس لحاظ سے اعلان کرکے ان کا انٹرسٹ معاف کیا جائے۔ کسانوں اگر مالی طور پر مستحکم رہتے ہیں تو ہمیں خوشی ہوگی اس سے ریاست بھی خوشحال ہو جائے گی ہماری پارٹی یہی سوچتی ہے۔ ہر پانچ سال میں election آتے رہتے ہیں ہم ووٹوں کیلئے لڑتے رہتے ہیں ادھر والا ادھر اور ادھر والا ادھر آتا ہے اگر ہم تلنگانہ نہیں دیتے تو آپ لوگوں کے منسٹر بنے کا سوال ہی پیدا نہ ہوتا۔ کانگریس کچھ نہیں کی تو تلنگانہ کو کس نے دیا یہی کانگریس ہی ہے جس نے تلنگانہ دیا ہے۔ کیا یہی سی ایم صاحب نے سونیا گاندھی جی کی تعریف نہیں کی۔ کیا وہ تلنگانہ کی تہذیب نہیں تھی۔ بے شک ان کو تلنگانہ دینے پر مجبور ہونا پڑا۔۔۔

لہذا کسانوں کو ہر اقل ترین امدادی قیمت پر اختیار دو، جو مشکل ہے قرض کے حقوق دیں۔۔۔

MSPతో పాటు, రైతులకు బోనస్ కూడా ఇచ్చి, తక్షణమే వారి సరుకును కొనుగోలు చేయవలసిందిగా, ఋణ మాఫీలో అవకతవకలు జరిగాయి. పూర్తిగా ఋణ మాఫీ చెయ్యాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** అధ్యక్షా, నేను గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఋణ మాఫీ, కనీస మద్దతు ధరలు, వ్యవసాయ అనుబంధ రంగాలపైన జరిగిన లఘు చర్చలో పాల్గొన్న గౌరవనీయులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీ ఎన్. రామచంద్రరావు, శ్రీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రి, శ్రీ నారదాసు లక్ష్మణ్‌రావు, శ్రీమతి ఆకుల లలిత మరియు మా జిల్లావాసులు, నాకెంతో సన్నిహితులు గౌరవ ఎల్ఓపి శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గార్లు. వీరందరూ అనేక విషయాల గురించి మాట్లాడినప్పటికీ, వ్యవసాయ శాఖ మంత్రిగా అన్ని విషయాల గురించి వివరణ ఇవ్వడం కోసం చివరిదాకా ఆగాను. దయచేసి కొంచెం ఎక్కువ సమయాన్ని కేటాయించవలసిందిగా తమరిని కోరుతున్నాను.

ఇది పెద్దల సభ. అందులో ఎవరికీ అనుమానం లేదు. మనది వ్యవసాయక దేశం. 70శాతం మంది ప్రజలు ఈ వృత్తిపైననే ఆధారపడి జీవిస్తున్నారు. చాలా మంది పార్లమెంటు సభ్యులు, అలాగే శాసన సభలో, శాసన మండలిలో సభ్యులు చాలా మంది వ్యవసాయ కుటుంబాల నుండి వచ్చిన వాళ్లమే. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేకసార్లు ఎన్నికలు జరిగితే, ఒక పది, పదమూడు సంవత్సరాలు మినహాయిస్తే, మిగిలిన 57 సంవత్సరాలు దేశాన్ని పాలించింది కాంగ్రెస్ పార్టీనే. ఈ రాష్ట్రంలో కూడా దాదాపు 40 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ పాలన సాగింది. ఇంత సుదీర్ఘమైన పరిపాలన చేసిన తరువాత కూడా, తెలంగాణ వచ్చేవరకు 70శాతం వరకు ఉన్న రైతుల బ్రతుకులు ఎందుకు మెరుగుపడలేదు? ఒకవేళ వారి నిర్ణయాలు, వారి ఆలోచనా విధానాలే కరెక్ట్ అయి ఉంటే రైతులు రోజురోజుకి అప్పుల ఊబిలో ఎందుకు కూరుకుపోతున్నారు? వారి ఆత్మగౌరవం ఎందుకు దెబ్బ తింటున్నది? ఎందుకు ఆత్మహత్యలు పెరుగుతున్నాయి? ఈ పరిస్థితి కేవలం మూడు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే ఏర్పడిందా? లేక గతంలో సుదీర్ఘకాలం పాటు పరిపాలించిన వ్యక్తుల వలన ఏర్పడిందా? ఈ విషయాల గురించి అందరూ ఆత్మ పరిశీలన చేసుకోవలసి ఉంది. ఊరికే ఒకరిమీద ఒకరు బురద చల్లుకోవడం పద్ధతి కాదు.

మిత్రులు రామచంద్రరావుగారు మాట్లాడుతూ గత సంవత్సరం రైతులకు రూ.9లక్షల కోట్ల క్రాప్ లోన్స్ ఇప్పించాము, ఈ సంవత్సరం రూ.10లక్షల కోట్ల క్రాప్ లోన్స్ ఇప్పిస్తామన్నారు. నాకు అర్థం కాని విషయం ఏమిటంటే రైతులకు విరివిగా అప్పులు ఇప్పించి, వారిని అప్పులపాలు చేద్దామా, లేక మనం మంచి నిర్ణయాలు తీసుకొని, రైతుని ఆనందపరిచే పరిపాలన చేసి, తద్వారా అయ్యా నా పంట నాకు వచ్చింది, మంచి ధర నాకు లభించింది, నాకు అప్పు అవసరం లేదు, నా దగ్గర డబ్బు సరిపడేంత ఉంది, నాకు అప్పు చేయవలసిన అవసరమే లేదు అనేటటువంటి పరిస్థితి తీసుకువద్దామా? అప్పులు పెంచుకుంటూ పోవడం వలన, రైతును ఊబిలో దించుతున్నావము. రైతును సంతోషపరచాలంటే ప్రభుత్వానికి ధైర్యం కావాలి, పరిపాలనా సంస్కరణలు తీసుకురావాలి, రైతు పక్షపాత నిర్ణయాలు కావాలి.

అధ్యక్షా, గత పాలనలో రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్‌వారు ఉచిత విద్యుత్తు ఇచ్చారు. నేను, హరీష్‌రావుగారు, ఈటల రాజేందర్‌గారు ఆనాటి ముఖ్యమంత్రిగారికి చెప్పాము, అయ్యా మేము గ్రామాలలోకి వెళ్లలేకపోతున్నావము, పంటలు ఎండి పోతున్నాయి. రెండు ఎకరాలు వేసుకోవలసిన చోట ఒక ఎకరం మాత్రమే పంట వేసుకుంటున్నారు. మేము నిజామాబాద్ నుంచి కారులో వస్తుంటే పది చోట్ల రాస్తారోకోలు, ధర్నాలు జరిగాయని చెబితే, అందుకు వారు మమ్మల్ని అపహాస్యం చేస్తూ, ఇప్పుడు రెండు గంటలో, మూడు గంటలో ఇస్తున్నాము, మీరు తెలంగాణ తెచ్చుకున్నాక, అంధకారమై పోతుందని శపించారు.

ఈ రోజు తెలంగాణ రైతాంగం సుమారు ఒక కోటి పది లక్షల ఎకరాలలో, 24లక్షల కరెంటు మోటార్ల ద్వారా, బోరు బావుల నీటిని ఉపయోగించుకుంటూ 50 లక్షల ఎకరాలలో సేద్యం చేసుకుంటున్నారు. అంటే రాష్ట్రంలో సగం వ్యవసాయం బోర్ల మీద ఆధారపడి సాగుతున్నది. నేను గత 25 సంవత్సరాలుగా శాసన సభ్యుడిగా ఉన్నాను. టిఆర్ఎస్ గవర్నమెంటు వచ్చిన ఆరు మాసాల వ్యవధిలోనే కరెంటు కోత లేకుండా, ఓల్టేజ్ సమస్య లేకుండా చేసి, చూపించింది. గతంలో ఇది ఎన్నడైనా మనం చూసామా? ఫిబ్రవరి నెల వచ్చిందంటేనే భయం. కరెంటు కోతలు, ధర్నాలు, రాస్తా రోకోలు, అధికారులను నిర్బంధించడం. అధ్యక్షా, అంత కాలం పాటు కేంద్రంలో, రాష్ట్రంలో వాళ్లే పరిపాలన సాగించారు. ఈ రోజు కెసిఆర్‌గారు ఏదైతే నిర్ణయం తీసుకుని, కరెంటు కొరత లేకుండా పరిపాలన చేస్తున్నారో, ఇదే పని వారి

హయాంలో చేసి ఉండి ఉంటే, బోర్ల క్రింద, కరెంటు మోటర్ల క్రింద పంటలు ఎండిపోయేవా? పంటలు ఎండి, కడుపు మండి, అప్పుల పాలై, ఈ ఆత్మహత్యలు జరిగేవా?

గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల లోపే, ఎక్కడో ఒక చోట నుండి తెచ్చి, రైతాంగానికి కరెంటు కొరత లేకుండా చేయగలిగారు. ఇటువంటి ఘనత మన కెసిఆర్‌గారికే దక్కుతుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (మైకు లేకుండా):-** అది మా వల్లనే..

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** ఎవరు ఏం చేశారో, ఎవరి వల్ల తమకు మేలు జరిగిందో ప్రజలు అంతా గమనిస్తున్నారు అధ్యక్షా. ఎందుకు ఇదంతా చెబుతున్నానంటే రైతుకు కావలసింది అవసరమైనంత కరెంటు మరియు సాగునీరు. ఇక్కడ మనవి చేయదలచుకున్న మరొక విషయం ఏమిటంటే నిజాంసాగర్ ప్రాజెక్టు నిజాం కాలంలో నిర్మించబడింది. అక్కడ చక్కగా రెండు పంటలు, బంగారు పంటలు పండించుకునే అవకాశం ఉంది. కాని మంజీరా నదిపైన విపరీతంగా ప్రాజెక్టులు కట్టుకుంటూ పోవడం వలన, ఈ రోజు ఆ నిజాంసాగర్ ప్రాజెక్టు మొత్తం ఎండిపోయింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిస్థితి అలాగే ఉంది. ఎగువ భాగంలో ప్రాజెక్టులు నిర్మించడం వలన, శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేకుండా పోయాయి. దీనికి మనం ఏం చెయ్యాలి? శ్రీరాంసాగర్ క్రింద రైతులు, నిజాంసాగర్ క్రింద రైతులు, నాగార్జునసాగర్ క్రింద రైతులు నీళ్లు లేకపోతే, పంటలు పండకపోతే, వాళ్లు ఏం కావాలి? దానికి ఇతర మార్గాలు లేవా? నిజాంసాగర్, శ్రీరాంసాగర్ మరియు నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లోకి నీళ్లు రాకపోవడానికి మూడు సంవత్సరాల క్రిందట బాధ్యతలు స్వీకరించిన కెసిఆర్‌గారే బాధ్యులా అధ్యక్షా?

2.00 ప. ఇటువంటి పరిస్థితుల్లో నేను విజ్ఞప్తి చేసేదేమంటే – రైతుకు కావలసింది కొరత లేని కరెంటు, కొరత లేకుండా రెండు పంటలను పండించుకోవడానికి సాగునీరు, సాంకేతిక సలహాలు ఇచ్చి, వ్యవసాయ శాఖను బలోపేతం చేసి మంచి దిగుబడులు వచ్చే వంగడాలను సృష్టించి దిగుబడి పెంచడం, పెట్టుబడులు తగ్గించడం, పండిన పంటకు మినిమమ్ సపోర్టు ప్రైస్ కల్పించడం. దానికి తోడుగా రైతుకు అప్పులు తగ్గించడానికి వ్యవసాయ పంటకు పెట్టుబడి అందించడం. మా పొలం దున్నమని, విత్తనం వేసిపెట్టమని వాళ్లు అడగరు. ఈ ఆరు చేస్తే రెండు సంవత్సరాలలో– నా డబ్బు నా బ్యాంకులో ఉంది సార్, మీ క్రాప్ లోను అక్కర్లేదు, మీ సొసైటీ అక్కర్లేదు, మీ లోను అక్కర్లేదు, నా కాళ్ల మీద నేను నిలబడి బతికే పరిస్థితి వస్తుంది, ప్రభుత్వాలు నమ్మకంతో ఆ పని చేస్తే బాగుండని అంటున్నారు. తప్పకుండా ఫలితాలు సాధిస్తాం, ఇదే మా ప్రభుత్వం చేస్తోంది. రాజకీయాల జోలికి పోకుండా అదే చేస్తున్నాం. ఇదే కార్యక్రమం జరుగుతోంది.

గౌరవ యల్ఓపి షబ్బీర్ అలీ గారికి తెలుసు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి హరీష్‌రావుగారు చెబుతుంటే వింటుండేవాళ్లం. అక్కడ పని ఏమి జరుగుతోందో చూద్దామని వెయ్యి మంది రైతులను తీసుకొని వెళ్లాం. ఎంత ఆశ్చర్యం! అక్కడ మేడిగడ్డ పని నడుస్తున్నది, అన్నారం ప్రాజెక్టు, సుందిళ్ల పని నడుస్తున్నది, మిడ్ మానేరు డ్యాం నుంచి మల్లన్నసాగర్ వరకు 43కిలోమీటర్ల కాలువలో 33 కిలోమీటర్ల అండర్ టన్నెల్ ఒక సంవత్సరం లోపల నిర్మించడం జరిగింది. పని అయిపోయింది సార్ అని అధికారులు చెబుతుంటే, 33 కిలోమీటర్ల సొరంగం పని ఒక సంవత్సరంలో ఎలా పూర్తవుతుందంటూ, చూద్దామని ఒకవెయ్యి మంది రైతులను తీసుకొని వెళ్లాం. మూడు పెద్ద టిప్పర్లు ఒకేసారి పోయే విధంగా 33 కిలోమీటర్ల అండర్ టన్నెల్ పూర్తయిపోయింది. ఓపెన్ ఛానల్ అయిపోయింది. పెద్దలు షబ్బీర్ అలీ గారికి ఒక విషయం చెబుతాను. హల్దీవాగు లింక్ పని నడుస్తోంది. అది కూడా 33 కిలోమీటర్లు ఉంటుంది. టెండర్లు పిలిచారు, పని ప్రారంభించారు. అన్నీ కలిసి వస్తే, ఉదాహరణకు చెబుతున్నాను, వచ్చే సీజన్ నాటికి నిజాంసాగర్ రైతాంగానికి రెండు పంటలకు కాళేశ్వరం లిఫ్ట్/ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ద్వారా నీళ్లిచ్చే పరిస్థితి తప్పనిసరిగా కలుగుతుంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో మొన్న ఖరీఫ్‌లో 16లక్షల ఎకరాలలో పంటలు వేశారా? వేయలేదు. నాలాంటి బోర్లున్న వాళ్లు వేసుకున్నారు. ఈరోజు ఆ 16లక్షలకు నీరు అందించడానికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ద్వారా వచ్చే రెండు, మూడు టియంసి లలో ఒక టియంసిని మల్లన్నసాగర్ ద్వారా మెదక్, నిజామాబాదుల ద్వారా నల్గొండకి పంపుతూ, మరొక టియంసి నీటిని లిఫ్ట్ ద్వారా యస్ఆర్‌యస్‌పి నింపి, వరంగల్, ఖమ్మం కరీంనగర్ రైతాంగానికి భరోసా కల్పించే కార్యక్రమం కొనసాగుతోంది. Works are going on. ఇది టిఆర్‌యస్ ప్రభుత్వం, కెసిఆర్ గారి ఆలోచనా విధానం. రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది. ఈలోపల గురించి చర్చ,

వడ్డీ గురించి చర్చ, ఆత్మహత్యల గురించి చర్చ, ఆత్మగౌరవం గురించి చర్చ... ఇక ఇవన్నీ ఏమీ ఉండవు. నీళ్లు ఇవ్వడం, కరెంటు ఇవ్వడం, కొంత పెట్టుబడి ఇవ్వడం, ధరలు కల్పించడం, వ్యవసాయ ఖర్చు తగ్గించడం, మంచి విత్తనాలు ఇవ్వడం.

అధ్యక్షా, రూ.16వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం కాదు, రైతులే కోట్లాది రూపాయలు బ్యాంకుల్లో నిల్వ చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. అందరమూ కలిసి ఆ వైపు ఆలోచన చేద్దాం. ఇది పెద్దల సభ. మనందరమూ కలిసి, అన్ని పార్టీల వాళ్లం ఈ రకంగా ఆలోచన చేసి, ఆవైపు తీసుకెళితే ఈ అప్పులుండవు, ఈ ఆత్మహత్యలుండవు. నాకు పూర్తి విశ్వాసం ఉంది. ఎందుకంటే, మా నియోజకవర్గంలో రెండు పంటలు పండే కొంత ప్రాంతం ఉంది. మొక్కలు కానీ, వరి పంట గానీ మంచి దిగుబడి వస్తాయి. ఈరోజు వాళ్లు అప్పు తీసుకోరు. ఏదైనా అప్పు అవసరం ఉందా అని అడిగితే, ఎందుకండీ, మా పైసలు మాకున్నాయి, మాకెందుకు అప్పులు అని అంటారు. ఆవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు అనే పరిస్థితి వస్తుంది. కాళేశ్వరం, పాలమూరు, భక్తరామదాసు,సీతారామ ప్రాజెక్టు మొదలైన సాగునీటి ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి చేసి, గోదావరి, కృష్ణా నదుల్లో మనకు అనుమతి ఉన్న మేరకు నీళ్లు తీసుకొని, ఒక కోటి ఎకరాలకు నీళ్లు అందించి రెండు పంటలు పండిస్తే దేశంలోనే తెలంగాణ రాష్ట్రరైతాంగం అగ్రస్థానంలో ఉంటుంది. ఆ పని చేద్దాం. ఆపని చేసి తెలంగాణ రైతుల కాళ్లు కడుగుదాం. వాళ్లు గెలిపిస్తేనే మనందరమూ ఇక్కడికి వచ్చాం. మనమెవ్వరమూ నామినేట్ చేయబడలేదు. తెలంగాణ రైతుల రుణం తీర్చుకోవాలంటే ఈ చర్యలు అవసరం. ఇంతకు ముందు హరీష్‌రావు గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ వాళ్లు కోర్టులకు పోతున్నారన్నారు. మంచి పని చేస్తుంటే కోర్టుకెందుకు? కోటి ఎకరాలకు రెండు పంటలకు నీళ్లు ఇవ్వడం తప్పా? కొరత లేని కరెంటు ఇవ్వడం తప్పా?

అధ్యక్షా, ఒకనాడు నన్ను సియం గారు పిలిచారు. శీనన్నా, మీకు ఎన్ని టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అడిగారు. సార్, ఖరీఫ్‌లో 17లక్షల టన్నులు, రబీలో 11లక్షల టన్నులు మొత్తం 28లక్షల టన్నులు, అంటే 5కోట్ల 60 లక్షల బస్తాలు అవసరం అవుతాయని చెప్పాను. కాస్ట్ ఎంత అవుతుందని అడిగితే, ఇంత అవుతుందని చెప్పాం. ధైర్యం కావాలి, గౌరవ ముఖ్యమంత్రి గారు దేశంలో ఎక్కడా లేని విధంగా, ఎవ్వరూ ఊహించని విధంగా ఒక ప్రకటన చేశారు. రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన జరుగుతోంది. ఎందుకంటే రేపు పైసలు ఇవ్వాలంటే ఎవరికి ఎంత భూమి ఉందో తెలియాలి. ప్రతి గ్రామంలో పది రోజుల పాటు రెవెన్యూ సిబ్బంది ఉంటుంది, బ్రహ్మాండంగా సర్వే చేస్తున్నారు. ఆ రికార్డు వచ్చిన వెంటనే, మనమే ఈ శాసన మండలిలోనే వచ్చే బడ్జెటు సెషన్‌లో వ్యవసాయానికి ప్రత్యేకంగా బడ్జెటు పెట్టుకొని ఎన్ని ఎకరాలకు అవసరమైతే అన్ని ఎకరాలకు, ఎకరానికి పంటకు రూ.4వేల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. దేశంలో ఈవిధంగా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఒక పంటకు కాదు, ప్రతి పంటకూ ప్రతి సంవత్సరమూ ఇస్తాం. ఒక సంవత్సరం ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు. ప్రతి సంవత్సరమూ ఇస్తాం. దేశంలో అటువంటి నిర్ణయం తీసుకున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ గారు.

**మిస్టర్ ఛైర్మన్:-** సభ్యులకు బిపి, షుగర్లున్నాయి. సమయం రెండు గంటలవుతోంది. దయచేసి మంత్రిగారు సమాధానం క్లుప్తంగా ఇవ్వవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను. సబ్జెక్టు పెద్దదే.

**శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:-** అలాగే అధ్యక్షా. ఇదొక శుభపరిణామం. దీని కోసం మనం పని చేస్తున్నాం. యల్‌ఓపి గారు loan waiver గురించి అడిగారు. దేవీలాల్‌గారు ఉప ప్రధాన మంత్రిగా ఉన్నపుడు పాత బకాయిలపై రూ.10వేలు మాఫీ చేశారు. దాని తర్వాత కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా మాఫీ చేస్తే, మన తెలంగాణాలో మాఫీ అయింది కేవలం రూ.3380 కోట్లు. రికార్డు తెప్పించి చూడండి. కర్ణాటకలో సొసైటీలలో ఉన్న రుణాలను మాత్రమే మాఫీ చేశారు, not commercial banks. రూ.25వేలు మాఫీ చేశారు. వాళ్లు మొత్తం మాఫీ చేసింది రూ.2338కోట్లు మాత్రమే. యుపి గవర్నమెంటు సొసైటీలలో ఉన్న రుణాలను మాఫీ చేసింది, కమర్షియల్ బ్యాంకుల్లో ఉన్న రుణాలను మాఫీ చేయలేదు. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా సొసైటీలలో ఉన్న రుణాలు మాఫీ చేశారు, కమర్షియల్ బ్యాంకుల్లో ఉన్నవి చేయలేదు. కాంగ్రెస్ పాలనలో ఓవర్ డ్యూస్‌ను మాఫీ చేశారు. వాయిదా మీరిన అప్పులను మాఫీ చేశారు. రెగ్యులర్‌గా కడుతున్న వాళ్లు – మేమేమి అన్యాయం చేశాం, బాకీలు కట్టని వాళ్లను మీరు ప్రోత్సహిస్తున్నారు, రెగ్యులర్‌గా కట్టిన వాళ్ల సంగతేమిటని గడ్‌బడ్ చేస్తే, అప్పుడు ప్రతి రైతుకూ రూ.5వేలు ఇచ్చారు. కానీ మనం ప్రభుత్వం – కొత్తవి లేదు, పాతవి లేదు, ఆ

బ్యాంకు లేదు, ఈ బ్యాంకు లేదు, కోఆపరేటివ్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులు, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, అన్ని బ్యాంకుల్లో కొత్తవి, పాతవి అన్ని కలుపుకొని రూ.16124.37 కోట్ల రుణాలను 3529944 మంది రైతులకు మాఫీ చేసింది. నిన్న నేను లేను కానీ, గౌరవ యల్‌ఓపి గారు, సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, వడ్డీ గురించి అడిగారు. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రగతి భవన్‌కి బ్యాంకర్స్‌ని పిలిపించారు. This is the certificate given by the lead bank i.e. SBI (తన చేతిలో ఉన్న సర్టిఫికేట్‌ను చూపిస్తూ). రుణ మాఫీ క్రింద మాకు రావలసిన బకాయి రూ.16124కోట్లు ముట్టాయని ఈ సర్టిఫికేట్ ఇచ్చారు. మీరు మాకు బాకీ లేరని సర్టిఫికేట్ ఇచ్చారు. రైతాంగానికి సంబంధించి – మీ ఖాతా నెంబర్ ఇది, మీరు తీసుకున్న అప్పు ఇది, మీ లోను మాఫీ చేయబడిందని అన్నెక్జర్ – ఎఫ్ ఇచ్చారు 35.30లక్షల మంది రైతులకి. ఇంకా ఏమైనా బకాయిలుంటే చెప్పండి, ఇస్తామని ముఖ్యమంత్రిగారు పర్సనల్‌గా అడిగితే – క్లియర్ అయిపోయింది సార్, మీరు ఇవ్వవలసింది లేదు, మేము తీసుకోవలసింది లేదని బ్యాంకర్స్ స్పష్టం చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న హౌస్‌లో చెప్పారు. వారు ప్రజల్లో తిరుగుతారు, మేము కూడా ప్రజల్లో తిరుగుతాం. సార్, మీరు మాఫీ చేసిన అప్పుల్లో మాకు ఇంత వడ్డీ కట్టవలసి ఉంది, మాకు వడ్డీ కట్టండని వ్యవసాయ శాఖామంత్రికి ఒక్క దరఖాస్తు రాలేదు. ఇదే మాట సియం గారు కూడా అన్నారు. మాకు కూడా దరఖాస్తులు రాలేదన్నారు. బ్యాంకర్స్‌ని అడిగితే, మీరు క్లియర్ చేశారు, కట్టవలసిన అవసరం లేదన్నారు.

పోయిన డిసెంబరులో కూడా ఇదే మాట ప్రతిపక్ష సభ్యులు అడిగారు. రికార్డు ఉంది. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే – మీదగ్గర ఏదైనా ఎవిడెన్స్ ఉంటే తీసుకరండి, రూ.200 కోట్లు, రూ.300 కోట్లయిన ఫర్వాలేదు, రూ.16వేల కోట్లు కట్టిన మాకు ఇదేమి పెద్ద భారం కాదు, చెల్లిద్దామని పోయిన డిసెంబరులోనే మాట ఇచ్చారు. అయితే నిన్న చర్చ జరిగే వరకు ఒక్క రైతు పేరు కూడా తీసుకొచ్చి ఇవ్వలేదు ప్రతిపక్షాల వాళ్లు, not even a single farmer's name. మొన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి గార్లు సభలో మళ్లీ ప్రస్తావిస్తే – అయ్యా, ఏదైనా ఎవిడెన్స్ ఉంటే ఇవ్వండి, ఆ రైతుల పేర్లు, ఊరు పేరు, బ్యాంకు, బ్రాంచ్ వివరాలు తీసుకరండి, అవసరమనుకుంటే పరిశీలించి చెల్లిద్దాం. రూ.16వేల కోట్లు ఇచ్చిన వాళ్లం, ఇంకొక రూ.200కోట్లు, రూ.300 కోట్లు ఇవ్వడం ఇబ్బంది కాదు, అది ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హౌస్‌లోనే గౌరవ ముఖ్యమంత్రిగారు మాట ఇచ్చారు. ఆ రైతుల వివరాలు ఇవ్వడానికి వాళ్లు పది రోజుల టైము అడిగితే, యస్, ఇప్పుడు హౌస్ నడుస్తోంది కదా, పది రోజుల టైము తీసుకోండి, ఈ హౌస్‌లోనే ప్రకటిద్దామని ముఖ్యమంత్రిగారు స్పష్టం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నాం, రైతులకు రూ.16వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం. వచ్చే సంవత్సరం ఎకరానికి రూ.4వేల చొప్పున ఇస్తున్నాం, మొత్తం రూ.8వేల కోట్లు అవుతుంది. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వానికి, రైతు పక్షపాత ప్రభుత్వానికి, రైతు పక్షపాత ముఖ్యమంత్రి గారికి లెక్క కాదు. మీరు ఎవిడెన్స్ తీసుకొస్తే ఇవ్వడానికి ఆ రూ.200కోట్లు, రూ.300కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఇంకేమి కావాలి అధ్యక్షా! దీనికి చర్చే అవసరం లేదు. ఎవిడెన్స్ చూపించిన తర్వాత ఇవ్వం అంటే అప్పుడు మాట్లాడాలి.

వీరు మొన్న అడిగారో లేదో నాకు తెలియదు కానీ నా బాధ్యతగా చెప్పాలి. రైతులు సహకార బ్యాంకుల్లో యల్.టి. లోన్లు తీసుకుంటుంటారు. ఆ లోన్లకు సంబంధించి 6శాతం రిబేటుంది. కాంగ్రెస్ పరిపాలనలో అది రూ.153 కోట్లు పెండింగులో ఉంది. జీ.ఓ. ఇచ్చారు. ఇప్పుడొక రూ.100 కోట్లు ఇవ్వాలి. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళితే, ఇన్ని వేల కోట్లు ఇచ్చిన తర్వాత ఈ రిబేటును ఎందుకు ఆపుతారు, ఇవ్వండని ఫైనాన్స్ సెక్రటరీ గారిని పిలిపించి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో పెండింగులో ఉన్న రూ.153కోట్లు ప్లస్ ఇప్పుడున్న రూ.100కోట్లు, మొత్తం రూ.253కోట్లు – 6శాతం రిబేటు క్రింద రైతాంగానికి కొద్ది రోజుల్లోనే ఇచ్చేస్తున్నాం. Hon'ble Chief Minister assured in the House and instructed the concerned officers also.

అధ్యక్షా, ముఖ్యంగా వ్యవసాయ శాఖ బలోపేతం కావాలి, మాటలు చెబితే కాదు. దానికి సంబంధించి మేము మీటింగు పెట్టుకొని, రైతులకు అందుబాటులో ఉండే అధికారులు తక్కువగా ఉన్నారు సార్, మండలానికి ఒక ఎఇఓ కూడా లేరు, ఫీల్డ్‌లో పని చేసే వాళ్లు లేరు, ఎఇఓలు కావాలని ముఖ్యమంత్రిగారిని అడిగాం. సుమారుగా ఎన్ని

ఎకరాలుందని ముఖ్యమంత్రిగారు అడిగితే కోటి ఎకరాలు ఉండవచ్చని చెప్పాం. ఎంత మంది ఎఇఓలు ఇప్పుడున్నారంటే, 1112 మంది ఉన్నారన్నాం. ఇంకా ఎంత మంది కావాలంటే 1000 మంది కావాలని చెప్పాం. వెంటనే వెయ్యి మందికి శాంక్షన్ తీసుకొని కేబినెట్‌లో పెట్టి, అప్రూవల్ తీసుకొని అపాయింట్ చేశాం. మరొక మీటింగులో కలిసినపుడు, అధికారులు సరిపోయారా శీనన్నా అని ముఖ్యమంత్రి గారు అడిగితే.. మా కమిషనర్ జగన్మోహన్‌గారిని అడిగి తెలుసుకొని, లేదు సార్ ఇంకా కావాలన్నాను. ఇంకా ఎంత మంది కావాలని అడిగితే, 526 మంది కావాలని చెప్పాను. Yes, agreed. రేపు ఫైలు పంపించు, పబ్లిక్ సర్వీసు కమిషన్‌కి పంపించండి, అపాయింట్‌మెంటు చేసుకోమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వ్యవసాయశాఖలో ఒక కొత్త పోస్టు కూడా శాంక్షన్ కాలేదు. ఈరోజు కొత్తగా 1536 పోస్టులను శాంక్షన్ చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ గారిది, టిఆర్‌యస్ ప్రభుత్వానిది. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒకరు చొప్పున ఎఇఓలను తీసుకుంటున్నాం. రెండు, మూడు గ్రామాలను కలిపి ఒక క్లస్టర్‌గా చేశాం. ఆ క్లస్టర్లో కూడా చెట్ల క్రింద, గుట్టల క్రింద కూర్చోకుండా, వీరు వెళ్లినా, మేము వెళ్లినా, రైతులు వెళ్లినా, అధికారులు వెళ్లినా మీటింగులు పెట్టుకోవడానికి వచ్చే బడ్జెటులో నిధులు కేటాయించి రైతు వేదికలు కడుతున్నాం. ఒక్కొక్క దానికి రూ.15లక్షలు ఖర్చు పెట్టి మొత్తం 2630 ఎఇఓ సెంటర్లు/రైతు వేదికలను నిర్మిస్తున్నాం. వెయ్యి మంది కూర్చోవడానికి ఒక హాలు, ఎఇఓ గారికి ఒక రూము, మనం లేదా అధికారులు వెళ్లినా కూర్చోవడానికి అనువుగా ఉండేలా వీటి నిర్మాణం చేపడుతున్నాం.

ఇంతకు ముందు రామచంద్ర రావు గారు మాట్లాడుతూ, ధర లేక టమాటాను రోడ్ల మీద పోస్తున్నారని చెప్పారు. వాస్తవమే. కొంత కాలం క్రితం అలా జరిగింది. ఇప్పుడు వాటి ధర చాలా ఎక్కువ ఉంది. అయితే ఏమి చేస్తున్నారంటే – ఉదాహరణకు చెబుతున్నాను, పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ఒక పది ఎకరాలలో టమాట వేశారు, ఆయనకి కిలోకి యాభై రూపాయలు దక్కింది. అది చూసి శ్రీనివాసరెడ్డి కూడా పది ఎకరాలలో వేస్తాడు, ఆయన దగ్గరకు వచ్చే సరికి కిలో రూ.20 అవుతుంది. ఆ తర్వాత నరసింహారెడ్డి వేస్తాడు, కిలో రూపాయికి వస్తుంది. దాని తర్వాత మా సుధాకర్ రెడ్డి వేస్తాడు, ధర జీరోకి వచ్చింది. అంటే పొంగులేటి సుధాకర్ రెడ్డికి శత్రువులెవ్వరు? మేమే. రైతుకు రైతే శత్రువు. దీన్ని నివారించడానికి పెద్దలు రామచంద్రరావు గారు చెప్పినట్లుగా క్రాప్ కాలనీలు తయారు చేస్తున్నాం. డొమెస్టిక్ డిమాండుకు అనుగుణంగా ఏ ప్రాంతంలో ఏ పంట పండించాలో, మిగిలింది ఏమి చేయాలో చర్యలు తీసుకుంటాం. హార్టికల్చర్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ ఫార్మ్ చేశాం. దానికి ఒక యండిని నియమించి, ఈ క్రాప్ కాలనీ కాన్సెప్ట్ పూర్తయిన తర్వాత, డొమెస్టిక్ అవసరాలకు పోను మిగిలింది ప్రాసెస్ చేయడానికి ఆగ్రో ప్రాసెస్ యూనిట్లను ఆ ఏరియాలో ఏర్పాటు చేస్తున్నాం.

2.20 ప. అప్పుడే రైతు పండించిన పంటకు రైతుకు భరోసా కలుగుతుంది. హార్టికల్చర్‌లో కూడా చాలా మార్పులు వచ్చాయి. ఇంతకుముందు రామచంద్ర రావు గారు మాట్లాడుతూ పాలీహౌస్ గురించి చెప్పారు. ఈ పాలీహౌస్ విషయంలో దేశంలోనే మనం ఆదర్శంగా ఉన్నాము. రాష్ట్రం రాకముందు కేంద్ర ప్రభుత్వ పథకం ఎం.ఐ.డి.ఎస్. స్కీమ్ ఉండేది. ఆ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం ఒక్క ఎకరం సీలింగుతో 50 శాతం సబ్సిడీ ఇచ్చేవారు. తెలంగాణ రాష్ట్రంలో, మన ప్రభుత్వం వచ్చే వరకు 129 ఎకరాలు మాత్రమే పాలీహౌస్‌లు ఉండేవి. ఇప్పుడు, ఈరోజుకు, ఈ మూడు సంవత్సరాల్లో 1336 ఎకరాలు ఇచ్చాము.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** (మైకు లేకుండా) ఆ పాలీహౌస్‌లు సక్సెస్ కాలేదు.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** పాలీహౌస్‌లు విజయవంతమయ్యాయి. సమాజంలో ఎక్కడైనా ఒకటి, రెండు శాతం విఫలమై ఉండొచ్చు. కానీ, 98, 99 శాతం పాలీహౌస్ రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. నిన్న మధ్యాహ్నం నన్ను ఒక రైతు కలిశాడు. అతను పాలీహౌస్‌లో చామంతులు వేశాడు. అతనికి ఒక ఎకరానికి రూ.4.00 లక్షల నుండి రూ.5.00లక్షల వరకు లాభం వచ్చిందని చెప్పాడు. పాలీహౌస్ స్కీము విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతంగా ఉంది. ఎందుకంటే, 75 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. ఒక ఎకరా సీలింగ్ ఉన్న దానిని 3 ఎకరాలకు పెంచాం. అధ్యక్షా, ఎక్కడెక్కడ పాలీహౌస్‌లు ఇచ్చామో, ఎక్కడైతే రైతులు పంట పండిస్తున్నారో, వాళ్ళ పేర్లు, ఊర్లు, సర్వే నంబర్ల వివరాలతో స్టేట్‌మెంట్ ఉంది. (చేతిలోని వివరాల

బుక్‌లెట్‌ను గౌరవ ఛైర్మన్‌కు చూపిస్తూ) మీ ద్వారా గౌరవ సభ్యులకు వివరాలు తెలుపుతున్నాను.

గుజరాత్ రాష్ట్రంలో 65 శాతం సబ్సిడీ ఇస్తుంటే, మన తెలంగాణ రాష్ట్రంలో 75 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీకి పాలీహౌస్ స్కీములో ప్రభుత్వం 95 శాతం సబ్సిడీ ఇస్తుండగా, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ 5 శాతం సబ్సిడీ ఇస్తోంది. రెండూ కలిపి పూర్తిగా 100 శాతం సబ్సిడీ ఎస్సీ, ఎస్టీలకు లభిస్తోంది. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో తప్పితే, దేశంలో ఎక్కడా లేదు. దళితులు, గిరిజనులు, బిసిలు, మైనారిటీలు, సాధారణ కులాలు, అందరి పేర్లు అందులో ఉన్నాయి. ఏ ఊరులో, ఏ సర్వే నంబరులో, ఏ పట్టాలో అనే వివరాలన్నీ ఆ స్టేట్‌మెంట్‌లో ఉన్నాయి. కావాలంటే, ఎవరైనా వెళ్ళి పరిశీలించవచ్చు.

మైక్రో ఇరిగేషన్‌లో ఇదివరకు ఒక హెక్టారుకు సీలింగ్ ఉండేది. అంటే, రెండున్నర ఎకరాలకు సీలింగ్ ఉండేది. ఒక లక్ష రూపాయల వరకే సబ్సిడీ ఇచ్చేవారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో 5 హెక్టార్ల వరకు ఇస్తున్నాం. రూ.6.00 లక్షల వరకు రైతుకు సబ్సిడీ ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు అయితే 100 శాతం. బిసిలకు ఇంతకుముందు రిజర్వేషన్ లేదు. ప్రస్తుతం బిసిలకు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. చిన్నకారు, సన్నకారు రైతులు, అన్ని కులాలు కలుపుకొని 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. 5 హెక్టార్ల వరకు. ఇతర కులాలకు 80 శాతం వరకు ఇస్తున్నాం. ఇంత సరళీకృతమైన రాయితీలు దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రమే ఇస్తోంది. The highest subsidy is being given in Telangana only.

ఈ విధంగా రైతాంగానికి మంచి పంటలు పండించి, లాభాలు తెచ్చి, చేయూతనిచ్చి వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పరిస్తే, ఈ అప్పులుండవు, ఈ బాధలుండవు, ఈ ఆత్మహత్యలుండవు. దీనికోసమే గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాల్లో గంటల తరబడి మాట్లాడి ఈ కార్యక్రమాలన్నీ కూడా తయారు చేస్తున్నారు.

ఇంతకుముందు మా సోదరీమణి శ్రీమతి ఆకుల లలిత గారు అప్పుల గురించి, ట్రాక్టర్ల గురించి మాట్లాడారు. ఒక ఏ.ఈ.ఓ. కంట్రోల్‌లో 5 వేల ఎకరాలుంటాయి. ఈ 5 వేల ఎకరాలకి ల్యాండ్ ప్రిపరేషన్‌కి ఎన్ని ట్రాక్టర్లు కావాలి? ఆ ల్యాండ్‌లో విత్తనం వేయడానికి ఏమి కావాలి? హార్వెస్టింగ్‌కు ఏమి కావాలి? ఇప్పుడున్నవి ఎన్ని? కావాల్సినవి ఎన్ని? అని వర్క్అవుట్ చేయమని చెప్పాం. ప్రతీ సంవత్సరం కొన్ని కొన్ని పెంచుకుంటూ, వచ్చే రోజుల్లో నువ్వా, నేనా, ఆ పార్టీనా, ఈ పార్టీనా అని కాకుండా 5 వేల ఎకరాలకు సరిపడినటువంటి యాంత్రీకరణను ప్రభుత్వమే సబ్సిడీ పైన అందజేస్తుంది. అందరు రైతులకు వస్తాయి. అదేవిధంగా జీడిమెట్లలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఉంది.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** (మైకు లేకుండా) సార్ గత సమావేశాల్లో కూడా దాని గురించి చెప్పారు.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఈసారి అక్కడికి వెళ్దాం. ఒకసారి ఎమ్మెల్యేలు, మరొకసారి ఎమ్మెల్సీలు వెళ్దాం. అక్కడే రెండు గంటలపాటు ఉండి, చూసి లంచ్ కూడా అక్కడే చేసి వద్దాం.

అధ్యక్షా, పెద్దలు మాట్లాడినటువంటి విషయాలన్నింటినీ నేను సలహాలుగా స్వీకరిస్తున్నాను. అనుభవజ్ఞులున్నారు కాబట్టి, విమర్శలుగా నేను భావించడం లేదు. తప్పుంటే సవరించుకుంటాం. ఎందుకంటే, మనిషన్న తరువాత నాకు అన్నీ తెలుసు అనేవాడు ఎవడూ లేడు. తెలవనివి చాలా ఉంటాయి. కాబట్టి, పెద్దలుగా వారిచ్చిన సలహాలను స్వీకరిస్తాం. అందరం కలిసి ముందుకెళ్తాం. కానీ, అల్టిమేట్ గోల్ ఏమిటంటే, రైతులు సుఖంగా బ్రతకాలి, అప్పులపాలు నుండి బయటకి రావాలి. ఆత్మగౌరవం పెంచుకోవాలి. అమెరికాలో అయితే, రైతు రావడం ఒక 5 నిమిషాలు లేటు అయితే, రైతు వస్తున్నాడని తెలిస్తే, ఫ్లైటుని కూడా 5 నిమిషాల పాటు ఆపుతారు. అంటే, అక్కడ రైతుకు అంత గౌరవం ఉంది.

మీ అందరికీ నా విజ్ఞప్తి ఏమంటే, ఇక్కడ కూడా, మనందరం కలిసి, ఇక్కడి రైతు కూడా తలెత్తుకొని తిరిగేవిధంగా అన్ని వసతులు కల్పించి, ధరలు ఇచ్చి రైతుని గౌరవంగా చూడాల్సిన అవసరముంది. ప్రకృతి వైపరీత్యాలను మనం ఆపలేము. కానీ, పంటలు వేసుకునే సమయాన్ని మనం మార్చుకోవచ్చు. వానాకాలం పంట ఎప్పుడు వేసుకోవాలి? ఎప్పుడు కోసేసుకోవాలి? యాసంగి పంట ఎప్పుడు వేసుకోవాలి? ఎప్పుడు కోసేసుకోవాలి? ఎందుకంటే నవంబరులో అప్పుడప్పుడు తుఫానులు వస్తాయి. నిండు పంట పండి, చేతికివచ్చే సమయంలో తుఫాను వస్తే మనమిచ్చే ఇన్‌పుట్ ఎలా సరిపోతుంది? తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఏప్రిల్ మాసంలో వడగండ్ల వాన పడుతుంది. పంట అంతా

పోతుంది. వడగండ్ల వాన బారి నుండి తప్పించుకోవడానికి మార్చి 15 లోపు పంటంతా కోసేసుకోవాలి. నవంబరు తుఫాను బారిన పడకుండా ఉండాలంటే, అక్టోబరులో పంటంతా కోసేసుకోవాలి. ఆ విధంగా త్వరలో వ్యవసాయాధికారులతో సమావేశమై నిర్ణయం తీసుకుంటాం. విత్తనాలను ఆవిధంగానే ఇవ్వడం గానీ, రైతును ప్రోత్సహించడం గానీ, ఈ సంవత్సరం రైతు సమన్వయ సమితిని కూడా ఈ కార్యక్రమంలో ఇన్‌వాల్వ్ చేసుకొని ఈ కార్యక్రమాన్ని చేపడతాం.

పెద్దలు రామచంద్ర రావు గారిని నేను రిక్వెస్ట్ చేస్తున్నా, ఇప్పుడున్న ఇన్స్యూరెన్స్ పాలసీలలో కొన్ని లోపాలున్నాయి. 'యునైటెడ్ క్రాప్ ఇన్స్యూరెన్స్' బాగుంది. 'లోకల్ డ్యామేజ్ ఇన్స్యూరెన్స్' బాగుంది. కానీ, 'ఫసల్ బీమా యోజన' మరియు 'వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్'లో లోపాలున్నాయి. ఇంతకుముందు ప్రభుత్వరంగ సంస్థలే ప్రీమియాన్ని వసూలు చేసేవి. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం వాటిని ప్రైవేటు బీమా కంపెనీలకు అప్పజెప్పింది. బజాజ్ కంపెనీ, రిలయన్స్, చోళ మండల్ వాళ్లు ఈరోజు ప్రీమియాన్ని కోట్ చేస్తున్నారు. ఉదాహరణకు రూ.30,000/- క్రాప్ లోన్ ఉంటే, 10 శాతం ప్రీమియం కట్టాలి. అందులో వానా కాలంలో రైతు 2 శాతం ప్రీమియం కడతాడు, యాసంగిలో ఒకటిన్నర శాతం ప్రీమియం కడతాడు.

మిగిలిన ప్రీమియాన్ని ప్రభుత్వాలు భరించాలి. భరించినప్పటికీ, 'ఫసల్ బీమా యోజన'లో నిబంధనలు ఎంత కఠినతరంగా ఉన్నాయంటే, గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకున్నప్పుడు ఎవరైనా రైతుకు పంట నష్టం కలిగితే, అతనికి నష్టపరిహారం రావడం కష్టమవుతోంది. కాబట్టి, రైతే ఒక యూనిట్‌గా ఉండాలి. ఎవరైతే ప్రీమియం కట్టాడో, అతని పంట నష్టపోతే అతనికి పరిహారం రావాలి. ఒక ఊరంతా నష్టపోతేనే ఇస్తామనడం సరికాదు. మిగతా పంటలన్నింటికీ మండలం ఒక యూనిట్‌గా తీసుకుంటారు. ఇటువంటి అనేకమైన నియమ, నిబంధనలతో ఈ 'ఫసల్ బీమా యోజన' పథకం ఉంది. దీన్ని సరళీకృతం చేయాలి. ఎవరిదైనా కారు నష్టపోతే, దానికి బీమా చెల్లిస్తున్నారు, అంతేగానీ, మీ ఊళ్ళో కారులన్నీ నష్టపోతేనే ఇస్తామని అనరు. అదేవిధంగా రైతుని ఒక యూనిట్‌గా తీసుకొని బీమా ఇవ్వాలనే సవరణను కోరుతూ కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేందుకు, శాసనసభ మరియు శాసనమండలిలో రెండవసారి తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నాం.

చివరిగా, విత్తనాలు కూడా అంటుబాటులో ఉన్నాయి. ఏ ఇబ్బంది లేదు. 7.63 లక్షల టన్నుల ఫెర్టిలైజర్స్ ఉన్నాయి. ఏ ఇబ్బందీ లేదు. అధికారులున్నారు. మనమందరం కలిసి, రైతు బిడ్డలుగా, ఎక్కడా కూడా రాజకీయాలకు తావీయకుండా, రైతు అంటే రైతే. రైతు ఆత్మగౌరవం పెంచాలంటే, ఒకరికొకరు అడ్డుపడకుండా, చేసే పని మంచిదైనప్పుడు అడ్డుపడకుండా సహకరించుకుంటూ పోతే, రైతే రాజు అనే నినాదాన్ని మనం అమలు చేయగలుగుతాం. వ్యవసాయాన్ని పండుగగా తీసుకురావచ్చు. వ్యవసాయం దండుగ కాదు. పండుగ. ఈ కార్యక్రమం చేయడానికి ప్రతీ సభ్యులూ, పెద్దలందరూ కూడా మనస్ఫూర్తిగా, పెద్దమనస్సుతో సహకరించి తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ఆదర్శ రాష్ట్రంగా తయారుచేయడానికి సహకరించవలసిందిగా కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, నేను ఒక మంచి మాట చెప్తున్నాను. గౌరవ మంత్రిగారు ఊహించినట్టు, ఆత్మహత్యలు లేకుండా, రైతులు బ్రహ్మాండంగా ఉండి, అసలు అప్పుకు పోకుండా, ఎక్కడా రూపాయి కూడా ప్రైవేటు అప్పు చేయకుండా.., ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు ఆ సభలో మాట్లాడుతూ, పోచారంగారిది గోల్డెన్ లెగ్, బ్రహ్మాండంగా ఉంటుందని చెప్పారు. నేను కూడా దీనిని పాజిటివ్‌గా అనుకొని, ఆ భగవంతుడిని కూడా మేము కోరుకుంటున్నాం. ఎందుకంటే, మా దగ్గర సంస్కారముంది. మంచి జరగాలి. రాజకీయాల్లో, మరో విషయాల్లో ఏదైనా తప్పు జరిగితే బరాబర్ చెప్తాం. ఎలాంటి ఛలో అసెంబ్లీ ర్యాలీలు లేకుండా, ఎలాంటి ధర్నాలు లేకుండా, ఏమీ లేకుండా వీరు ఆశించినట్లు ఉంటే, మేము ఏ పొజిషన్లో ఉన్నా.., ఎందుకంటే వారికి ఇంకా 18 నెలల సమయముంది. ఈ సమయంలో 50 శాతం అయినా కనీసం ప్రోగ్రెస్ చూపిస్తే, మా ఎల్.ఓ.పి.గారి ఆమోదంతో, మేము పబ్లిక్ మీటింగులో వారికి బ్రహ్మాండంగా సన్మానం చేస్తాం.

ఈరోజు తుమ్మల నాగేశ్వరావుగారు రిప్రజెంట్ చేస్తున్న నియోజకవర్గంలో, కూసుమంచి మండలంలో మల్లయ్య అనే ప్రత్తి రైతు, తేమ శాతం ఇబ్బంది ఉండడం వల్ల ఆత్మహత్య చేసుకున్నాడు. చాలా దురదృష్టకరం.

కనీస మద్ధతు ధర రూ.1500/– అయినా ఇచ్చేలా, 12 శాతం నుండి 15 శాతం వరకు తేమ ఉన్నప్పటికీ సి.సి.ఐ. ప్రత్తిని కొనేలా, చివరికి 'నా–ఫెడ్'ను కూడా రంగంలోకి దించి ప్రత్తిని కొనేలా చూడండి. ఇంకా మార్కెట్‌లోకి 5 శాతం సరుకు కూడా రాలేదు. గత సంవత్సరం 31 లక్షల ఎకరాల్లో ప్రత్తి పంటను వేస్తే, ఇప్పుడు 47 నుండి 48 లక్షల ఎకరాల్లో ప్రత్తి పంటను వేశారు. అంటే, గత సంవత్సరం కన్నా 16 లక్షల ఎకరాల ప్రత్తి పంటను ఎక్కువగా వేశారు.

నకిలీ విత్తనాలు. అధ్యక్షా, నా స్వంత మండలం కల్లూరులో నాగార్జునా సీడ్స్, ఇంకా ఇతర నకిలీ విత్తనాల వల్ల వేలాది ఎకరాలు నష్టపోయిన నేపథ్యం. దానికి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చింది. మిర్చి, ప్రత్తి ఎన్నున్నా, తప్పనిసరిగా ఎం.ఓ.యు.లు చేసుకోవాలి. కొంతమంది అధికారులు ఇష్టమొచ్చినట్లు చేసే కార్యక్రమం లేదు. మీరు పి.డి. చట్టాన్ని పెట్టినా, మరే చట్టాన్ని పెట్టినా ఈ నకిలీ విత్తనాల జోరు విపరీతంగా పెరిగిపోయింది. దయచేసి కొత్త విత్తన చట్టం తీసుకురండి.

'ఫసల్ బీమా యోజన' బ్రహ్మాండంగా ఉందని గౌరవ సభ్యులు రామచంద్ర రావు గారు మాట్లాడుతూ చెప్పారు. అగ్రికల్చర్ ఇన్సూ్యరెన్స్ కంపెనీ, నేషనల్ ఇన్సూ్యరెన్స్ కంపెనీలకు రైతులు చెప్పులు అరిగేటట్లు తిరిగారు. షాద్‌నగర్ రైతులు నన్ను న్యూఢిల్లీలో కలిస్తే, నేను ఇనీషియేట్ తీసుకొని ప్రయత్నం చేస్తే, మొన్ననే రూ.6.50 కోట్లు ఏఐసి నుంచి వచ్చింది. బీమా కంపెనీలతో చాలా ఇబ్బందులున్నాయి. వీరిచ్చిన 5 కంపెనీలకు కట్టే ప్రీమియం కూడా వేర్వేరుగా ఉంది. మామిడి పంట గానీ, వర్షాధారిత పంటలు గానీ, ఖమ్మంలో ఒకరేటు ప్రీమియం, మహబూబ్‌నగర్‌లో ఒకటి, ఆదిలాబాద్‌లో మరొక ప్రీమియం ఉంది. అక్కడి రైతూ రైతే. ఇక్కడి రైతూ రైతే. కానీ, ఈ ప్రీమియంలో వ్యత్యాసం ఎందుకుంది? కాబట్టి, ఈ 5 బీమా కంపెనీల వ్యవహారాన్ని గౌరవ మంత్రిగారు ఒకసారి గమనించాలి.

జీఎస్‌టి కొత్తగా వచ్చిన నేపథ్యంలో, 'డై అమ్మోనియం పాస్పేట్ బ్యాగుపై రూ.76/–లు జీఎస్‌టి క్రింద ఎక్కువగా కట్టాల్సి వస్తోంది. మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు. యూరియా మీద రూ.20/–లు ఎక్కువ కట్టాల్సి వస్తోంది. కాబట్టి, జీఎస్‌టిని 5 శాతానికే తగ్గించాల్సిన అవసరముంది. గతంలో పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్‌పై వ్యాట్ 5 శాతంగానే ఉండేది. దీనిమీద కూడా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. లేకపోతే రైతాంగం చాలా ఇబ్బందులు పడుతుంది.

ఇంతకుముందు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా, లక్ష రూపాయల లోపున్న రుణాలపై వడ్డీ మాఫీ చేసే కార్యక్రమాన్ని మీరు చేయండి. మా తరఫున సమాచారాన్ని సేకరించి ఇస్తాం. మీ తరఫున కూడా సమాచారాన్ని సేకరించండి. అదేవిధంగా ఖమ్మం మిర్చి రైతులను జైల్లో వేశారు. వాళ్ళు గిరిజన రైతులు అధ్యక్షా. మీరు అన్నదాతల మీద ఇంత బాగా చెప్తున్నారు, పెద్దమనసు చేసుకొని ఈ సభ ద్వారా వాళ్ళమీద కేసులను విత్‌డ్రా చేసుకోండి. వాళ్లలో గిరిజన రైతులు, బిసి రైతులు కూడా ఉన్నారు. పాపం, వాళ్ళు అప్పులపాలైన పరిస్థితి ఉంది. నా స్వంత మండలం కల్లూరులో ఒక నాయక్‌కి నేను నా జీతం నుంచి కొంత ఆర్థిక సహాయం చేశాను. వారు బెయిల్ మీద బయటకు వచ్చారు. కానీ, వాళ్ళమీద క్రిమినల్ కేసులు ఇంకా పెండింగులోనే ఉన్నాయి. ఖమ్మం మిర్చి రైతులమీద కేసులను తక్షణం విత్‌డ్రా చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:–** గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు చెప్పిన కొన్ని విషయాల గురించి. ప్రత్తి విషయమై, నిన్నటి సాయంత్రం వరకు 239 సెంటర్లలో, వాటిలో 38 సి.సి.ఐ. సెంటర్లు, 201 జిన్నింగ్ మిల్స్‌కు కొనుగోలు చేయడానికి ఆదేశాలిస్తే, నిన్న సాయంత్రం వరకు సి.సి.ఐ. ద్వారా 10,000 మెట్రిక్ టన్నుల ప్రత్తిని ఎం.ఎస్.పి.తో కొన్నారు. ప్రైవేటు వాళ్ళు నిన్నటి వరకు ఆ 10,000 కాకుండా 1,50,000 మెట్రిక్ టన్నుల ప్రత్తిని కొనుగోలు చేశారు. ఇందులో నిన్నటి రోజున ఆదిలాబాద్‌లో మినిమమ్ ప్రైస్ కంటే ఎక్కువగా రూ.4500/–, రూ.4600/–లకు కొనుగోలు చేశారు. ప్రత్తి కొంత తడిసిన పరిస్థితుల్లో కొన్ని ఇబ్బందులు వచ్చి, ఆవిధంగా ధరల్లో కొంత వ్యత్యాసమొచ్చింది. ఆదిలాబాద్‌లో 25,208 క్వింటాళ్ళు వస్తే, 87 శాతం అంటే 20,000 క్వింటాళ్ళు ఎం.ఎస్.పి. కంటే అధిక ధరకు కొన్నారు. అదిచూసి, ప్రక్కనే ఉన్న మహారాష్ట్రలో ధర లేనందున, మహారాష్ట్రనుండి కూడా రైతులు వచ్చి ఇక్కడ అమ్ముకున్నారు.

గౌరవ సభ్యులు తేమ శాతం గురించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్తికి మినిమమ్ సపోర్టు ప్రైస్‌ను తేమ శాతాన్ని బట్టి 5 రకాలుగా ఎం.ఎస్.పి. నిర్ణయించింది. 8

శాతం తేమ ఉంటే రూ.4320/-, 9 శాతం తేమ ఉంటే రూ.4277/-, 10 శాతం తేమ ఉంటే రూ.4234/-, 11 శాతం తేమ ఉంటే రూ.4190/- 12 శాతం తేమ ఉంటే రూ.4147/-. గౌరవ సభ్యులు 15 శాతం తేమ ఉన్నప్పటికీ కొనేవిధంగా చూడాలని కోరారు. దీనిగురించి కూడా కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖను రాస్తాము. కేంద్ర ప్రభుత్వ అనుమతి వస్తే తప్పనిసరిగా కొనేటటువంటి ప్రయత్నం చేస్తాము.

2.40 మ. అధ్యక్షా, సివిల్ సప్లైస్ నోడల్ ఏజెన్సీగా సొసైటీస్, ఐకెపి కలుపుకొని ప్యాడీని నిన్నటివరకు 1,46,418 మెట్రిక్ టన్నులు కొన్నాం. పోయిన సంవత్సరం యాసంగిలో 5,231 ప్యాడీ సెంటర్స్‌లలో 54లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేయడం జరిగింది, దాని విలువ రూ.8.63కోట్లు. ఇప్పుడు పండే పంటను కూడా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాము. ఇప్పటివరకు మేజ్ 188 సెంటర్లలో 30,520 టన్నులు కొనుగోలు చేయడం జరిగింది. సోయాబీన్ 26 సెంటర్ల ద్వారా 4,280 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగింది.

రైతులు 48లక్షల ఎకరాల్లో పత్తి పంట వేశారు. వాటిద్వారా 33లక్షల టన్నులు వస్తుందని అనుకుంటున్నాము. అందులో ఇప్పుడు ఐదు శాతం మాత్రమే వచ్చింది. ఇంకా సెకండ్, థర్డ్ పికింగ్ వచ్చేది ఉంది. సెకండ్, థర్డ్ పికింగ్‌కి మంచి ధర వచ్చే నమ్మకం నాకు ఉంది. ఒకవేళ మంచి పత్తి ఉంటే ఎక్కువ ధరకు కూడా కొనేటటువంటి అవకాశం ఉంటుంది. అటువంటి ఏర్పాట్లు కూడా జిన్నింగ్ మిల్స్ ద్వారా చేయిస్తామని తెలియజేస్తున్నాను.

నకిలీ విత్తనాల విషయంలో చర్యలు తీసుకునేందుకు 1966లో కేంద్రం చట్టం చేసింది. తదుపరి 2004లో కొంత సవరణ చేయడానికి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగింది. కానీ, దానిని సవరణ చేయడం జరగలేదు. ఆ విషయం అలానే పెండింగ్‌లోనే ఉంది. మన దగ్గర 2007లో కాటన్ చట్టం తీసుకురావడం జరిగింది. ఈ ప్రభుత్వం కూడా ఇప్పుడు కల్తీ విత్తనాలు అమ్మేటటువంటి వారిని ఉక్కుపాదంతో అణచి వేయడానికి పి.డి. యాక్ట్ తీసుకువస్తున్నాము. ప్రస్తుతం అది ఆర్డినెన్స్ రూపంలో ఉంది. కాబట్టి, ఇదే సెషన్‌లో చట్టం తీసుకువచ్చి నకిలీ విత్తనాల బెడద లేకుండా, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే అటువంటి వ్యక్తులపైన కఠినమైనటువంటి చర్యలు తీసుకుంటాం.

ఇన్స్యూరెన్స్ విషయంలో ఇక్కడో రేటు, అక్కడో రేటు ఉందని గౌరవ సభ్యులు అనడం జరిగింది. అది వాస్తవం అధ్యక్షా. ఇంతకుముందు నేషనల్ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ ఉంటుండేది, ఇంకొకటి నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉంటుండేది. అలాగే మోడల్ నేషనల్ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉండేది. ఈ మూడు ప్రభుత్వరంగ సంస్థలు. అవి తీసేసి బజాజ్, రిలయన్స్ మొదలైన కంపెనీలకు అప్పగించారు. టెండర్స్‌కి వెళితే ఈ ప్రైవేటు రంగ సంస్థలు పాల్గొంటున్నారు. వారికి అప్పగిస్తే, వారు దోచుకుంటున్నారు. కాబట్టి, ఈ ప్రైవేటు రంగ సంస్థలకు అప్పగించే విధానం పోవాలి. ప్రభుత్వ రంగ సంస్థలకే టెండర్‌లో పార్టిసిపేట్ చేసే విధానం తీసుకురావాలి.

అయినప్పటికీ, మా శాఖాధికారులంతా కష్టపడి ఈ సంవత్సరం 2014-15 నుండి 2016-17 వరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన షేర్‌లో కొంత కట్టాము. ఇంకా రూ.70కోట్లు కట్టాలి. అవి కూడా ఈ రెండు, మూడు రోజుల్లో కడతాము. కేంద్రం కూడా కొంత షేర్ కట్టాలి. కానీ, కొంత షేర్ మేమే కట్టాము, ఇంకొంత కట్టాలి. కడితే 11,60,961మంది రైతులకు వచ్చేది రూ.747కోట్లు వస్తున్నాయి. ఇప్పటికే రూ.64కోట్లు వచ్చాయి. అవన్నీ కూడా 2014-15 సంవత్సరంలోని రబీ రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. ఖరీఫ్ 2016కి సంబంధించి రూ.154కోట్లు వచ్చాయి, అవి రైతుల ఖాతాల్లోకి పోయాయి. 2015-16కి సంబంధించి కూడా రూ.300కోట్లకు పైగా వచ్చే అవకాశం ఉంది. అది కూడా త్వరలోనే వస్తుంది. రైతాంగానికి ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే, వారి వారి ఖాతాల్లో ఈ డబ్బులు జమ అవుతున్నాయి.

రైతులు వారి, వారి బ్యాంకు మేనేజర్ల వద్దకు వెళ్లి, పంట బీమా వచ్చిందంట కదా, అది ఎంత వచ్చిందని వారి, వారి ఖాతాల్లో జమైన మొత్తాన్ని తెలుసుకోవాల్సిందిగా రాష్ట్ర రైతాంగానికి ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఖమ్మంలో రైతులపైన కేసులు పెట్టారు, వాటిని ఎత్తివేయాలని కోరారు. గౌరవ హోంశాఖామాత్యులు కూడా ఇక్కడే ఉన్నారు. సహృదయంతో ఆ కేసులను పరిశీలించి రైతులకు తగు న్యాయం చేయాలని హోంశాఖామాత్యులను కోరుతున్నాను. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పిన ఇన్సూరెన్స్ అంశాన్ని పాజిటివ్‌గా తీసుకోవాలి. ఈ ప్రైవేటు రంగ సంస్థలను బయటకు పంపించాలి. ప్రభుత్వ రంగ

సంస్థలకు బాధ్యత అప్పగించాలి. నకిలీ విత్తనాలను రూపుమాపాలి. ఇవన్నీ చేసుకుంటూ రాష్ట్ర రైతాంగానికి అండగా ఉందాం, వారి బాధలు పంచుకుందాం. వారి ఆత్మ గౌరవాన్ని పెంచుదామని మరొక్కసారి మీద్వారా విజ్ఞప్తి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:–** నవంబరు 6వ తేదీ సోమవారం ఉ.10.00 గం.లకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమయింది.

(Then the House is adjourned at 2.48 P.M. to meet again at 10.00 A.M. on 6th November, 2017.)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**